అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :269 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ గురువారం- 09 - ఏప్రిల్ - 2026

## మా దేశం వెళ్లిపోతాం... విశాఖలో డీఆర్వోను ఆశ్రయించిన ఇరాన్ యువతులు



**తమను సురక్షితంగా స్వదేశానికి పంపేందుకు సహాయం చేయాలని కోరుతూ వారు విశాఖ జిల్లా అధికారులను ఆశ్రయించారు.**

**తమను వీలైనంత త్వరగా తిరిగి ఇరాన్‌కు పంపేందుకు ఏర్పాట్లు చేయాలని వారు అధికారులను వేడుకున్నారు.**

ఢిల్లి : పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం విశాఖపట్నంలో చదువుకుంటున్న ఇరాన్ విద్యార్థినులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. తమ దేశంలోని కుటుంబ సభ్యులతో సంబంధాలు పూర్తిగా తెగిపోవడంతో, వారి సమాచారం తెలియక తీవ్ర ఆవేదన చెందుతున్నారు. తమను సురక్షితంగా స్వదేశానికి పంపేందుకు సహాయం చేయాలని కోరుతూ వారు విశాఖ జిల్లా అధికారులను ఆశ్రయించారు. వివరాల్లోకి వెళితే, విశాఖ నగరంలో డీఫార్మసీ చదువుతున్న కొందరు ఇరాన్ యువతులు జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. మిగతా..2లో

## హరీశ్ రావు బహిరంగసభకు అనుమతుల రద్దు



**రైతులకు మద్దతుగా ఈ నెల 9న నిర్వహించాలనుకున్న హరీశ్‌రావు బహిరంగ సభకు ప్రభుత్వం అకస్మాత్తుగా అనుమతులు రద్దు చేయడం రాజకీయ దుమారానికి దారితీసింది.**

**బెదిరింపులకు భయపడి ఉంటే తెలంగాణ వచ్చేదే కాదని నిరంజన్ రెడ్డి వ్యాఖ్యానించారు.**

వనపర్తి జిల్లా రేవల్లి మండలంలో గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి వ్యతిరేకంగా గత 100 రోజులుగా సాగుతున్న రైతుల పోరాటం ఉద్రిక్తంగా మారింది. రైతులకు మద్దతుగా ఈ నెల 9న నిర్వహించాలనుకున్న హరీశ్‌రావు బహిరంగ సభకు ప్రభుత్వం అకస్మాత్తుగా అనుమతులు రద్దు చేయడం రాజకీయ దుమారానికి దారితీసింది. ప్రభుత్వం తొలుత అనుమతినిచ్చి, మిగతా..2లో

## బెంగాల్‌లో లక్షలాది ముస్లిం ఓట్లను న్యాయపరిశీలనలో ఉంచారు



★ రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాల్లో లక్షలాది మంది ముస్లింల ఓటు హక్కును ప్రశ్నార్థకంగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

★ మణిక్‌చక్‌లో 50 శాతం, బెర్హంపూర్‌లో 61.6 శాతం మంది ముస్లింల పేర్లు పరిశీలన జాబితాలో నిలిచిపోయాయని ఆరోపించారు.

పశ్చిమ బెంగాల్‌లో ఆయా నియోజకవర్గాల్లో పెద్ద మొత్తంలో ముస్లింల పేర్లను న్యాయ పరిశీలన జాబితాలో ఉంచడంపై మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంషేర్‌గంజ్ నియోజకవర్గంలో 55 శాతం మంది ముస్లింలు, మోతాబరిలో 54.2 శాతం, మణిక్‌చక్‌లో 50 శాతం, బెర్హంపూర్‌లో 61.6 శాతం మంది ముస్లింల పేర్లు పరిశీలన జాబితాలో నిలిచిపోయాయని ఆరోపించారు.

## నాదర్‌గూల్ భూముల వ్యవహారంపై హరీశ్ రావుకు
# పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్

▶▶ నాదర్‌గుల్ భూములను తమ ప్రభుత్వం హయాంలో కట్టబెట్టినట్లు ఆరోపణలు చేయడాన్ని ఆయన ఖండించారు.

▶▶ తమ ప్రభుత్వం వచ్చాక ఆ భూములు ప్రభుత్వానివేనని కౌంటర్ దాఖలు చేశామని వెల్లడించారు.

▶▶ నాడు వాటాల కోసం భూములు కట్టబెట్టిన వారు ఇప్పుడు తమపై నిందలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



నాదర్‌గుల్ భూముల వ్యవహారానికి సంబంధించిన కంపెనీల్లో తన కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే నిరూపించాలని సవాల్ చేశారు.

నాదర్‌గుల్‌లో భూములను 2014లోనే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మూడు సంస్థలకు అప్పగించిందని, వారి హయాంలోనే ఆ సంస్థల పేరిట రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ కూడా జరిగిందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. నాడు జరిగిన రిజిస్ట్రేషన్‌తో తమ ప్రభుత్వానికేం సంబంధమని మండిపడ్డారు. నాదర్‌గుల్ భూములను తమ ప్రభుత్వం హయాంలో కట్టబెట్టినట్లు ఆరోపణలు చేయడాన్ని ఆయన ఖండించారు. హరీశ్ రావు చెబుతోన్న భూముల్లో 2022లోనే మిగతా..2లో

## అబద్ధాలతో అధికార పార్టీ..
# నిద్రమత్తులో బీఆర్ఎస్ పార్టీ

● కొత్త నెత్తురు, కొత్త రాజకీయంతో తెలంగాణ భవిష్యత్తును మారుస్తామని..

● వెలుగుమట్ల తరహాలో ప్రజల్లోనే ఉండి సమస్యలపై పోరాడతామని

● కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో ప్రజలను వంచిస్తోంది. రాష్ట్ర పాలన మొత్తం దిల్లీ నుంచే జరుగుతోంది.



హైదరాబాద్: తెలంగాణ చరిత్రను మార్చే, భవిష్యత్తును తీర్చిదిద్దే పార్టీ ఈ నెల 25వ తేదీన వస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. ఆవిర్భావం రోజు అద్భుతమైన ఎజెండా ప్రకటిస్తామని చెప్పారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయంతో తెలంగాణ భవిష్యత్తును మారుస్తామని.. దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. గద్వాల నియోజకవర్గానికి చెందిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు తెలంగాణ జాగృతిలో చేరారు. కవిత వారికి కండువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జాగృతి తరపున ప్రశ్నిస్తాం... పోరాడతాం.. పరిష్కరిస్తామని తెలిపారు. వెలుగుమట్ల తరహాలో ప్రజల్లోనే ఉండి సమస్యలపై పోరాడతామని అన్నారు. "బీఆర్ఎస్ పార్టీ అచేతన స్థితిలో ఉంది.. నిద్రపోతోంది. మిగతా..2లో

## తెలుగు రాష్ట్రాలకు
# భారీ వర్ష సూచన..

★ తెలుగు రాష్ట్రాల్లోని వాతావరణ పరిస్థితులపై కీలక అప్‌డేట్ వచ్చింది.

★ రెండు రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములు, మెరుపులతోపాటు

★ ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.



హైదరాబాద్/అమరావతి, ఏప్రిల్ 08: తెలుగు రాష్ట్రాల్లోని వాతావరణ పరిస్థితులపై కీలక అప్‌డేట్ వచ్చింది. రెండు రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములు, మెరుపులతోపాటు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఛత్తీస్‌గఢ్‌లో ఉన్న ఉపరితల ఆవర్తనం నుంచి తెలంగాణ, రాయలసీమతోపాటు తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉత్తర, దక్షిణ ద్రోణి ఏర్పడిందని పేర్కొంది. దీని ప్రభావంతో ఏపీలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు చేసింది.

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం..**

మిగతా..2లో

## ఇరాన్ ఒప్పందం ఉల్లంఘిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి



● "వారు నిజాయతీగా చర్చలు జరిపితే, మేం కచ్చితంగా ఒక విస్తృత ఒప్పందాన్ని కుదుర్చుకోగలుగుతాం.

● "కీలక జలమార్గాలను తెరవండి, మేం కాల్పుల విరమణకు సిద్ధమవుతాం అని అధ్యక్షుడు స్పష్టంగా చెప్పారు"

అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతల తర్వాత కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం గంటల వ్యవధిలోనే ఒత్తిడికి గురవుతోందని అమెరికా వైస్ ప్రెసిడెంట్

## ఖరీఫ్ సీజన్‌లో న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,534 కోట్లు..
# కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం

● ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారంనాడు జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 5 కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

● ఖరీఫ్ సీజన్ కోసం న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,533.81 కోట్లు కేటాయించారు.

● ఖరీఫ్ సీజన్‌లో న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,534 కోట్లు.. కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం




న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారంనాడు జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 5 కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖరీఫ్ సీజన్ కోసం న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,533.81 కోట్లు కేటాయించారు. ఇది 2025 ఖరీఫ్ సీజన్‌లో బడ్జెటరీ కేటాయింపుల కంటే రూ.4,313 కోట్ల రూపాయలు అధికం. 2025 ఖరీఫ్ బడ్జెట్ రూ.37,216.15 కోట్లుగా ఉంది. కాగా, జైపూర్ మెట్రో ఫేజ్-2కు కేంద్ర క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. రూ.13,038 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపడతారు. ప్రహ్లాద్‌పుర నుంచి తోడి-మోడ్ వరకూ 36 స్టేషన్లను కలుపుతూ 41 కిలోమీటర్ల పొడవైన నార్త్-సౌత్ కారిడార్‌గా దీన్ని నిర్మించనున్నారు. కేంద్ర, రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌గా రాజస్థాన్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనిని చేపడుతుంది. రాజస్థాన్‌లో హెచ్‌పీసీఎల్ రిఫైనర్ కోసం రూ.79,459 కోట్లను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మిగతా..2లో

## కష్టపడిన వారిని గుర్తించడమే
# టీడీపీ సిద్ధాంతం



★ తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించడమే తమ సిద్ధాంతమని మంత్రి నారా లోకేశ్ అన్నారు.

★ పార్టీకి అండగా నిలిచిన వారిని ఎప్పటికీ విస్మరించేది లేదన్నారు.

అమరావతి: తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించడమే తమ సిద్ధాంతమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. పార్టీకి అండగా నిలిచిన వారిని ఎప్పటికీ విస్మరించేది లేదన్నారు.

## తెలంగాణ ప్రజలకు గుడ్ న్యూస్..
# కొత్తగా రెండు విమానాశ్రయాలు..

తెలంగాణ ప్రజలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గుడ్ న్యూస్ చెప్పారు.

రాష్ట్రంలో మరికొన్ని రోజుల్లో రెండు నూతన విమానాశ్రయాలు నిర్మించబోతున్నట్లు ప్రకటించారు.

వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎయిర్‌పోర్టులు నిర్మించనున్నట్లు తెలిపారు.





వరంగల్: తెలంగాణ ప్రజలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో మరికొన్ని రోజుల్లో రెండు నూతన విమానాశ్రయాలు నిర్మించబోతున్నట్లు ప్రకటించారు. వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎయిర్‌పోర్టులు నిర్మించనున్నట్లు తెలిపారు. వరంగల్ విమానాశ్రయానికి మూడు నెలల్లో శంకుస్థాపన జరగనుందని కేంద్ర మంత్రి శుభవార్త చెప్పారు. అలాగే ఆదిలాబాద్‌లోనూ

## వచ్చే ఏడాది నా పాదయాత్ర...
# చంద్రబాబుకు సినిమా చూపిస్తాం

● కూటమి ప్రభుత్వం "దోచుకో.. పంచుకో.. తినుకో.." అనే సిద్ధాంతంతో పాలిస్తోందని

● వచ్చే ఏడాది తాను పాదయాత్ర ప్రారంభిస్తానని, అప్పటి నుంచి చంద్రబాబుకు ప్రతిరోజూ సినిమా చూపిస్తామని జగన్ హెచ్చరించారు.

● గత ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రగతిని తిరోగమనంలోకి నెట్టారని జగన్ ఆవేదన వ్యక్తం



అమరావతి :కూటమి ప్రభుత్వం "దోచుకో.. పంచుకో.. తినుకో.." అనే సిద్ధాంతంతో పాలిస్తోందని వైసీపీ అధినేత జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ పార్టీ శ్రేణులతో జరిగిన సమావేశంలో ఆయన చంద్రబాబు పాలనా తీరును ఎండగట్టారు.

2లో

మొదటి పేజి తరువాయి

## తెలంగాణ ప్రజలకు గుడ్ న్యూస్..
## కొత్తగా రెండు విమానాశ్రయాలు..

మరో కొత్త ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని కేంద్ర రక్షణ శాఖ నిర్ణయం తీసుకుందని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.ఆదిలాబాద్‌లో రక్షణ శాఖకు చెందిన 360 ఎకరాల్లో నూతన ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ పేర్కొన్నారు. ఈ విమానాశ్రయాన్ని రక్షణ శాఖ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. రక్షణ శాఖకు సంబంధించి శిక్షణ కోసం ఈ విమానాశ్రయాన్ని వినియోగించుకోవాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించినట్లు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. అదే విమానాశ్రయంలో పౌర విమానయాన శాఖ టెర్మినల్ నిర్మాణం చేసుకునేందుకు రక్షణ మంత్రి అంగీకారం తెలిపారని ఆయన చెప్పారు. రక్షణ శాఖ అవసరాలతోపాటు సాధారణ విమాన సర్వీసులు కూడా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారు. ఈనెల 17వ తేదీన అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం రక్షణ శాఖ తుది నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణం ప్రారంభం కానుందంటూ తీపి కబురు చెప్పారు. సుమారు 430 ఎకరాలుంటే ఎయిర్ బస్ రాకపోకలకు వీలుగా విమానాశ్రయం ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు. ఇదే విషయంపై మరో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. వరంగల్ విమానాశ్రయానికి సంబంధించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్ స్ట్రిప్ ఉందని.. ఆ స్థలంలో నూతన విమానాశ్రయం కట్టాలని చాలాకాలంగా డిమాండ్ ఉందని చెప్పుకొచ్చారు. ఈ విషయంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి చర్చించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు.

## వచ్చే ఏడాది నా పాదయాత్ర... చంద్రబాబుకు సినిమా చూపిస్తాం

వచ్చే ఏడాది తాను పాదయాత్ర ప్రారంభిస్తానని, అప్పటి నుంచి చంద్రబాబుకు ప్రతిరోజూ సినిమా చూపిస్తామని జగన్ హెచ్చరించారు. గత ప్రభుత్వంలో తాము చేసిన అప్పుల్లో మెజారిటీ వాటా (రూ. 2.73 లక్షల కోట్లు) నేరుగా డీబీటీ ద్వారా ప్రజల ఖాతాల్లోకి చేరిందని తెలిపారు. చంద్రబాబు ఈ రెండేళ్లలోనే రూ. 3.52 లక్షల కోట్ల అప్పు చేశారని... ఈ నిధులన్నీ ఎవరి జేబుల్లోకి వెళుతున్నాయని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు చెత్తబుట్టలోకి వెళ్లాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వం నాశనం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రగతిని తిరోగమనంలోకి నెట్టారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని కేడర్‌కు దిశా నిర్దేశం చేశారు.

## కష్టపడిన వారిని గుర్తించడమే టీడీపీ సిద్ధాంతం

'మై టీడీపీ యాప్' టాప్-10 ఫెర్మార్మర్లతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వారితో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 'మై టీడీపీ యాప్' సమర్థ వినియోగం, పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడంపై మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. మీ పని తీరే ఇక్కడి వరకు రావడానికి కారణమంటూ కొనియాడారు. ఉత్తమ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం మరింతగా కష్టపడాలని, టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని మంత్రి లోకేశ్ భరోసా కల్పించారు.

## మా దేశం వెళ్లిపోతాం... విశాఖలో
## డీఆర్వోను ఆశ్రయించిన ఇరాన్ యువతులు

అక్కడ జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) విశ్వేశ్వరనాయుడిని కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. యుద్ధం కారణంగా ఇరాన్‌లోని తమ కుటుంబాలతో మాట్లాడలేకపోతున్నామని, వారి యోగక్షేమాల గురించి సమాచారం తెలియక తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నామని వివరించారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో తాము ఇక్కడ ఉండలేమని, తమను వీలైనంత త్వరగా తిరిగి ఇరాన్‌కు పంపేందుకు ఏర్పాట్లు చేయాలని వారు అధికారులను వేడుకున్నారు. విద్యార్థినుల విజ్ఞప్తిని స్వీకరించిన అధికారులు, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

## నాదర్‌గూల్ భూముల వ్యవహారంపై
## హరీశ్ రావుకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్

నిర్మాణాలు ప్రారంభమయ్యాయని అన్నారు. ఆ సమయంలో బీఆర్ఎస్ అధికారంలో ఉందని గుర్తు చేశారు. తమకు నాలా కన్వర్షన్ ఇవ్వలేదని భూములు పొందినవారు 2022లో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తే, నాటి కేసీఆర్ ప్రభుత్వం కనీసం కౌంటర్ దాఖలు చేయలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చాక ఆ భూములు ప్రభుత్వానివేనని కౌంటర్ దాఖలు చేశామని వెల్లడించారు. నాడు వాటాల కోసం భూములు కట్టబెట్టిన వారు ఇప్పుడు తమపై నిందలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్ రావు చెబుతున్న కంపెనీల్లో తన కుటుంబ సభ్యులు ఎవరూ లేరని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. నాదర్‌గుల్ భూముల వ్యవహారానికి సంబంధించిన కంపెనీల్లో తన కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే నిరూపించాలని సవాల్ చేశారు. కాగా, నాదర్‌గూల్ భూముల వ్యవహారంపై ఇటీవల రాజకీయ దుమారం చెలరేగుతోంది. రూ.7 వేల కోట్ల విలువైన 373 ఎకరాల ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టిందని హరీశ్ రావు ఆరోపిస్తున్నారు. అయితే ఈ భూమి యజమాని ఏక్యూ రియాల్టర్ అని చెబుతున్నారు. ఇది ప్రైవేటు భూమి అని హైకోర్టు, సుప్రీంకోర్టు గుర్తించాయని ఏక్యూ రియాల్టర్ అడ్వకేట్ ఇటీవల తెలిపారు.

## అబద్ధాలతో అధికార పార్టీ.. నిద్రమత్తులో బీఆర్ఎస్ పార్టీ

గద్వాలలో చేనేత, పత్తి రైతులకు అన్యాయం జరుగుతుంటే కూడా ప్రశ్నించడం లేదు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో ప్రజలను వంచిస్తోంది. రాష్ట్ర పాలన మొత్తం ఢిల్లీ నుంచే జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఏటీఎంగా మారింది. ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తే జోగులాంబ జిల్లాలో తెలంగాణ జాగృతికి మొదటి విజయం దక్కింది. ఎమ్మెల్యే సీట్లలో మొదట గద్వాలలోనే విజయం సాధిస్తామని విశ్వాసం ఉంది. చూస్తుంటే గద్వాల గడీ మీద ఉద్యమకారుల జెండా ఎగురుతుందని అనిపిస్తోంది" అని కవిత అన్నారు

## ఖరీఫ్ సీజన్‌లో న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా
## రూ.41,534 కోట్లు.. కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం

అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే, క్రా దాది-కురుంగ్ కుమే జిల్లాల్లో రూ.26,069.50 కోట్లతో 1720 మెగావాట్ల ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు 96 నెలల్లో పూర్తవుతుందని అంచనా వేశారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజావ్ జిల్లాలో 1200 మెగావాట్ల కళాయి-2 హైడ్రో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.14,105.83 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

## బెంగాల్‌లో లక్షలాది ముస్లిం
## ఓట్లను న్యాయపరిశీలనలో ఉంచారు

రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాల్లో లక్షలాది మంది ముస్లింల ఓటు హక్కును ప్రశ్నార్థకంగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరి ఓటు హక్కు విషయమై 'ఫారెనర్స్ ట్రైబ్యునల్' ఎప్పుడు నిర్ణయం తీసుకుంటుందో తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు. ఆ నిర్ణయం వెలువడే వరకు వారు ఓటు వేయలేరని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల లోపు 'ఫారెనర్స్ ట్రైబ్యునల్' సభ్యులను ఏర్పాటు చేసి త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవాలని కోరారు. తమ పేర్లు గల్లంతయ్యాయని లక్షలాది మంది ఓటర్లు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ఎన్నికలకు ముందే నిర్ణయం తీసుకోవడం ద్వారా అందరికీ ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు.

## హరీశ్ రావు బహిరంగసభకు అనుమతుల రద్దు

సభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాక వెనక్కి తగ్గడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకను నొక్కేయాలని చూడటం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు విధించినా, తాము వెనక్కి తగ్గేది లేదని, హైకోర్టును ఆశ్రయించి సభకు అనుమతులు తెచ్చుకుంటామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి ఉద్యమాలు, కేసులు కొత్త కాదని... బెదిరింపులకు భయపడి ఉంటే తెలంగాణ వచ్చేదే కాదని నిరంజన్ రెడ్డి వ్యాఖ్యానించారు. రైతాంగ ప్రయోజనాల కోసం తమ పోరాటం కొనసాగుతుందని, ఈ నెల 9న హరీశ్‌రావు సభను జరిపి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## శబరిమల కేసు- మతంలోని మూఢనమ్మకాలను
## గుర్తించే అధికారం మాకు ఉంది: సుప్రీంకోర్టు

మత ఆచారాల్లో న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవన్న కేంద్ర ప్రభుత్వం- మూఢనమ్మకాలను గుర్తించే అధికారం ఉందన్న సుప్రీంకోర్టు 'శబరిమలలో స్త్రీల ప్రవేశం' అంశంపై జరుగుతున్న విచారణ సందర్భంగా బుధవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.

# రోడ్ల నిర్మాణంతోనే జాతి నిర్మాణం, ఆర్థిక ప్రగతి

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన రాజమండ్రి, కాకినాడ, తిరుపతి, కర్నూలు, నెల్లూరు వంటి ప్రాంతాల్లో ఔటర్ కారిడార్ మోడల్స్‌ను అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. నగరాలకు రింగ్ రోడ్లు నిర్మించడం వల్ల ఆయా ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు విస్తృతం అవుతాయని, ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. పొరుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రధాన నగరాలను ఏపీతో అనుసంధానించేలా రహదారుల నిర్మాణం జరగాలని స్పష్టం చేశారు.

రహదారుల పటిష్ట నిర్వహణపై సీఎం దృష్టి

రాష్ట్రంలో రహదారుల నిర్వహణ అత్యంత పటిష్టంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 45,433 కిలోమీటర్ల రోడ్లలో, ఏటా 10,238 కిలోమీటర్ల మేర నిరంతర నిర్వహణ చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. రోడ్లపై గుంతలు పడిన వెంటనే మరమ్మతులు చేపడితే సమస్యలు ఉండవని, ఇది నిరంతర ప్రక్రియగా సాగాలని సూచించారు. రోడ్ల నిర్వహణలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవలంబిస్తున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఆర్ అండ్ బీ రహదారుల నిర్వహణకు నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉభయ గోదావరి జిల్లాలతో పాటు నల్లరేగడి నేలలున్న ప్రాంతాల్లో హైబ్రీడ్ మోడల్‌లో బీటీ లేదా వైట్ ట్యాప్ రోడ్లు నిర్మించాలని, కాలువ గట్ల వెంబడి తరచూ దెబ్బతింటున్న 570 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి కొత్త సాంకేతికతపై యూనివర్సిటీలతో అధ్యయనం చేయించాలని సూచించారు.

గోదావరి పుష్కరాలకు ప్రత్యేక కార్యాచరణ

రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖ్యంగా గోదావరి,



కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 471 గ్రామాల్లో రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు. గ్రేటర్ రాజమహేంద్రవరం పరిధిలో చేపట్టే రహదారుల అభివృద్ధి పనులు రాష్ట్రానికే రోల్ మోడల్‌గా నిలవాలని ఆకాంక్షించారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పుష్కరాల కోసం రూ.400 కోట్ల 'సాస్కీ' నిధులతో 531 కిలోమీటర్ల పొడవైన రహదారులను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. కుంభమేళా తరహాలో పుష్కరాలకు నిధులు కేటాయించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని అధికారులకు సూచించారు.

### పోర్టుల అనుసంధానమే లక్ష్యం

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పోర్టులు గుండెకాయ వంటివని, వాటిని కలుపుతూ జాతీయ రహదారుల నిర్మాణం జరగాలని చంద్రబాబు అన్నారు. పశ్చిమ భారతంలో గుజరాత్ మోడల్ తరహాలో, తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్‌ను పోర్టుల హబ్‌గా తీర్చిదిద్దాలని చెప్పారు. ఈస్ట్-వెస్ట్ కారిడార్ల నిర్మాణంతో లాజిస్టిక్స్ వ్యయాన్ని గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. మూలపేట, విశాఖ, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం పోర్టులను అనుసంధానిస్తూ, పొరుగు రాష్ట్రాల సరిహద్దుల వరకు ప్రత్యామ్నాయ మార్గాలను కూడా నిర్మించాలని చెప్పారు. దీనికి అవసరమైన ఆర్థిక వనరులను 'ఏపీ లింక్' ద్వారా సమకూర్చుకోవాలని సూచించారు.

ఆర్థిక ప్రగతికి జాతీయ రహదారుల కీలకం

"జాతీయ రహదారుల నిర్మాణంతోనే జాతి నిర్మాణం జరుగుతుంది" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రహదారుల నిర్మాణం ద్వారా సమీప ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరగాలన్నారు. పారిశ్రామిక, ఉద్యాన ఉత్పత్తులకు కేంద్రంగా మారుతున్న ఏపీ నుంచి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు సరుకు రవాణా సులభతరం కావాలని చెప్పారు. ఖరగ్ పూర్-అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే, హైదరాబాద్-శ్రీశైలం-దోర్నాల, కల్వకుర్తి-నంద్యాల వంటి జాతీయ రహదారులతో కనెక్టివిటీ మరింత పెరుగుతుందని తెలిపారు. రాబోయే రెండేళ్లలో 1335 కిలోమీటర్ల జాతీయ రహదారులు అందుబాటులోకి వస్తాయని, ఈ ఏడాదిలోనే రూ.24,502 కోట్ల విలువైన ప్రాజెక్టులు పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించారు.

### తక్కువ వ్యయంతో ఈవీ బస్సులు

ప్రజా రవాణాను అతి తక్కువ వ్యయంతో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, దీనికి ఎలక్ట్రిక్ బస్సుల వినియోగమే సరైన మార్గమని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం కిలోమీటరుకు రూ.72గా ఉన్న ఈవీ బస్సు నిర్వహణ వ్యయాన్ని తగ్గించేందుకు వివిధ మోడళ్లను అధ్యయనం చేయాలని సూచించారు. ఛార్జింగ్ స్టేషన్లు, బ్యాటరీ స్టాండర్డైజేషన్ వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. అన్ని కేటగిరీల్లోనూ ఏసీ ఈవీ బస్సులనే నడపాలని, ప్రజల్లో ఈ-సైకిళ్ల వినియోగాన్ని ప్రోత్సహించి దానిని ఒక మాస్ ట్రాన్స్‌పోర్ట్‌గా మార్చాలని సీఎం స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆర్టీసీ ఎండీ బాలసుబ్రహ్మణ్యం, జాతీయ రహదారుల సంస్థ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన..

మొదటి పేజి తరువాయి

బుధవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి రెండు ప్రాంతాల్లో కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు వేగంతో వీస్తాయని చెప్పింది. ఇక గురు, శుక్రవారాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి, రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈదురు గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని వివరించింది.

### దక్షిణ కోస్తా ఏపీలో..

బుధ, గురు వారాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందంది. ఉరుములతో కూడిన మెరుపులు సంభవించే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయంది. శుక్రవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందంది.

### రాయలసీమలో..

బుధవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని తెలిపింది. గురు, శుక్ర వారాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈదురు గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొంది.

### తెలంగాణలో రాగల మూడు రోజుల వాతావరణ పరిస్థితులు..

ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో ఉపరితల చక్రవాత ఆవర్తనం సముద్ర మట్టం నుంచి 0.9 కిలోమీటర్ల ఎత్తులో బుధవారం ఏర్పడిందని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని



ప్రభావంతో ఈ రోజు (బుధవారం) తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు ఒకటి రెండు జిల్లాల్లో కురిసే అవకాశం ఉంది. రానున్న మూడు రోజులు రెండు నుంచి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంది. ఈ రోజు రాష్ట్రంలోని ఒకటి.. రెండు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈదురుగాలులు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని తెలిపింది.

# ఇరాన్ ఒప్పందం ఉల్లంఘిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి

మొదటి పేజి తరువాయి

జేడీ వాన్స్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది చాలా 'బలహీనమైన ఒప్పందం' అని, టెహ్రాన్‌లోని అంతర్గత విభేదాల కారణంగా ఇది ఏ క్షణంలోనైనా విఫలం కావచ్చని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవేళ ఇరాన్ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. బుడాపెస్ట్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ వాన్స్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. అధ్యక్షుడు ట్రంప్ తమను నిజాయతీగా చర్చలు జరపమని ఆదేశించారని, అయితే తమ సహనానికి కూడా ఒక హద్దు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. "వారు నిజాయతీగా చర్చలు జరిపితే, మేం కచ్చితంగా ఒక విస్తృత ఒప్పందాన్ని కుదుర్చుకోగలుగుతాం. కానీ, వారు అబద్ధాలు చెప్పినా, మోసం చేసినా.. దాని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయి" అని వాన్స్ హెచ్చరించారు. అవసరమైతే తమ వద్ద స్పష్టమైన సైనిక, దౌత్య, అసాధారణ ఆర్థిక పరపతి ఉందని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతానికి ఈ సంధి ఒక స్వల్పమైన దౌత్యపరమైన అవకాశాన్ని మాత్రమే కల్పించిందని, చర్చల్లో ఇరాన్ ఎలా వ్యవహరిస్తుందనే దానిపైనే తదుపరి దశ ఆధారపడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కొన్ని గంటల క్రితమే కుదిరిన ఈ ఒప్పందం కేవలం ఘర్షణలకు తాత్కాలిక



విరామం మాత్రమేనని, దీని భవిష్యత్తుపై అనిశ్చితి కొనసాగుతోందని ఆయన అన్నారు. "ఈ ఒప్పందం కుదిరి కేవలం 8 నుంచి 12 గంటలు మాత్రమే అయింది. అందుకే ఇది బలహీనమైన సంధి అని నేను చెబుతున్నాను" అని వాన్స్ వివరించారు. ప్రపంచ వాణిజ్యానికి ఆటంకం కలిగిస్తున్న కీలకమైన నౌకా మార్గాలను తిరిగి తెరవాలని, ఘర్షణ పూరిత చర్యలను నిలిపివేయాలని అమెరికా ఇచ్చిన అల్టిమేటం తర్వాతే ఈ ఒప్పందం కుదిరింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాల మేరకు చర్చలు జరిపినట్లు వాన్స్ తెలిపారు. "కీలక జలమార్గాలను తెరవండి, మేం కాల్పుల విరమణకు సిద్ధమవుతాం అని అధ్యక్షుడు స్పష్టంగా చెప్పారు" అని ఆయన పేర్కొన్నారు. ఈ ఒప్పందం ప్రకారం, వ్యూహాత్మక జలమార్గాల గుండా నౌకల రాకపోకలను పునరుద్ధరించడానికి ఇరాన్ అంగీకరించింది. దీనికి బదులుగా, అమెరికా, దాని మిత్రదేశాలు సైనిక దాడులను నిలిపివేశాయి. అయితే, కాల్పుల విరమణకు ముందే అమెరికా తన సైనిక లక్ష్యాన్ని సాధించిందని వాన్స్ స్పష్టం చేశారు. "ఇరాన్ సైనిక శక్తిని నిర్వీర్యం చేయడమే మా అధ్యక్షుడి లక్ష్యం. ఆ లక్ష్యం ఇప్పటికే నెరవేరింది" అని అన్నారు. ఒప్పందం కుదిరినప్పటికీ, ఇరాన్ నాయకత్వంలోని భిన్నాభిప్రాయాలు పరిస్థితిని క్లిష్టతరం చేస్తున్నాయని వాన్స్ ఆందోళన వ్యక్తం చేశారు. "ఇరాన్‌లో కొందరు ఈ ఒప్పందాన్ని సానుకూలంగా స్వాగతిస్తుంటే, మరికొందరు మాత్రం మేం సాధించిన దాని గురించి, ఒప్పందం స్వభావం గురించి పూర్తిగా అబద్ధాలు చెబుతున్నారు. కాల్పుల విరమణపైనా తప్పుడు ప్రచారం చేస్తున్నారు" అని ఆరోపించారు. ఈ అంతర్గత వైరుధ్యాలే సంధి బలహీనంగా ఉండటానికి ప్రధాన కారణమని, జాగ్రత్తగా వ్యవహరించకపోతే అది విఫలమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

# పెట్టుబడిదారీ విధానమే.. యుద్ధాల మూలం!

పాలకులు చాలా సందర్భాల్లో ప్రజలకన్నా కార్పొరేట్ల ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారనే భావన ఉంది. దీనివల్ల సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమవుతోంది. సహజ వనరులు, ఉత్పత్తి వ్యవస్థలు పెద్ద కార్పొరేట్ల నియంత్రణలోకి వెళ్తున్నాయి. వివిధ దేశాల మధ్య యుద్ధాలు కూడా వనరులు, ఆర్థిక ఆధిపత్యం కోసం జరుగుతున్నాయని విమర్శ ఉంది. ప్రభుత్వాలు పన్ను రాయితీలు, విధానాల ద్వారా కార్పొరేట్లకు మద్దతు ఇస్తున్నాయని అంటారు. ఫలితంగా ప్రజలకు దక్కాల్సిన ప్రయోజనాలు తగ్గుతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. పెట్టుబడిదారుల ద్వారా దేశాలు అభివృద్ధి చెందిపోతాయనే మాట అటు ఉంచితే వారు పెట్టే పెట్టుబడితో సంపద పెరిగి మానవ శ్రేయస్సు పెరిగిపోతుందని నేటి పాలకుల మాట వింటుంటే ఆశ్చర్యం వేస్తుంది. ఎందుకంటే పెట్టు బడిదారులు లాభార్జన కోసం పోటీ పడుతుంటారు.. దీనికొసం అన్ని ఉత్పత్తులతో పాటు ఆయుధాల ఉత్పత్తి చేస్తుంటారు. అయితే ఈ ఉత్పత్తి ద్వారా ఒక దేశం మరొక దేశాన్ని అదుపు ఆజ్ఞలలో పెట్టుకుని అక్కడి వనరులను దోపిడీ చేసేందుకు చేస్తుంటాయి. ఈ విధానాలను ప్రభుత్వాలు కూడా అమలు చేయడం విచారకరం.

### యుద్ధాలను వారిస్తాను అంటూనే..

యుద్ధం పెట్టుబడిదారీ విధానం విభజించలేని కవల పిల్లలని మొదటి ప్రపంచ యుద్ధం నాడే లెనిన్ తెలియ జేశారు. పెట్టుబడిదారీ విధానం గుత్త పెట్టుబడిదారీ విధానం వైపు మళ్లేటప్పుడు సంపద కేంద్రీకరణ ఆదాయ అసమానతలు పెరిగి సామ్రాజ్యవాదంతో యుద్ధాలు తప్పని సరి. ప్రస్తుతం వివిధ దేశాలలో ఉన్న సహజ వనరులైన ఖనిజ సంపద, చమురు నిల్వలు, రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం, ఆయుధాలను మార్కెట్ చేసుకోవడం కోసం ప్రపంచంలో యుద్ధాలు జరుగుతున్నాయి. కానీ మానవ శ్రేయస్సుకు ఏ మాత్రం కాదు. పెట్టుబడిదారుల పెద్దన్న అమెరికా అధ్యక్షులు యుద్ధాలు చేయబోను, యుద్ధాలను వారిస్తాను అంటూ మాదక ద్రవ్యాల సాకుతో అబద్ధపు ఆరోపణలతో వెనిజులా అధ్యక్షుడిని అపహరించారు. ఇరాన్ అణ్వస్త్రాలు తయారు చేస్తుందని సాకు చూపుతూ ఆ దేశ అధినేతను కుటుంబ సభ్యులతో సహా హత్య చేశారు.. నిజానికి ఇరాన్‌ను సామంత రాజ్యంగా మార్చి చమురు నిల్వలు కాజేయడం ట్రంప్ లక్ష్యం.

### నాయకత్వం వహించేవారు ఇలా ఉంటారా?

రెండో ప్రపంచ యుద్ధం ద్వారా అనేక దేశాలను నియంత్రించగలిగే శక్తి అమెరికాకు యూరోప్ దేశాలకు లభించడం



వలన తద్వారా దేశాల అభివృద్ధి పథంలో ఉన్నాయి.. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత గత 80 సంవత్సరాల్లో, అనేక దేశాలలో ప్రభుత్వాల మార్పునకు అమెరికా ప్రయత్నించింది. ఈ క్రమంలో సంభవించిన ఏ ఒక్క యుద్ధంలో కూడా అమెరికా గెలవలేదు.. ఊహకందనంత మారణహోమం తర్వాత కూడా అమెరికా తోక ముడుచుకుని పారిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వియత్నాం, అఫ్ఘానిస్తాన్‌లో అమెరికాకు ఎదురైన పరాజయాలే అందుకు ఉదాహరణలు.. తమ ఆధిపత్యాన్ని సవాల్ చేసిన ప్రతి ఒక్కరినీ నిర్దాక్షిణ్యంగా అంతమొందిస్తామని అనేక చర్యల ద్వారా ప్రపంచ దేశాలను అమెరికా హెచ్చరించింది. విచిత్రంగా స్వేచ్ఛా ప్రపంచంగా భావించే మిగతా దేశాలు ఈ అంశంలో మౌనంగా ఉన్నాయి. ప్రపంచ జీడీపీలో అమెరికాది 25 శాతం. చైనా, ఇండియాది కలిపి ప్రపంచ జీడీపీలో 25 శాతం. అందుకే గ్లోబల్ సౌత్‌కు నాయకత్వం వహించాలని మన ప్రధాని కోరుకుంటున్నారు. అయితే ముధురో దంపతుల అపహరణం గాని, వెనిజులాపై దాడిని కానీ, ఇరాన్‌పై దాడిని కానీ, కమీనే హత్యను గాని కనీసం పరోక్షంగా నైనా ఖండించే సాహసం చేయలేదు. చైనా మాత్రం ఇరాన్ అమెరికా యుద్ధంలో మధ్యవర్తిత్వానికి సిద్ధంగా ఉన్నావని చెబుతున్నది కానీ యుద్ధం ఆపే ప్రయత్నాలు చేయడం లేదు.

### ప్రత్యామ్నాయ మార్గాలు రూపొందించుకోవాలి!

పాలకులు పెట్టుబడిదారుల కనుసన్నల్లో ఉన్నప్పుడు, లేదా ట్రంప్ లాగా పాలకులే పెట్టుబడిదారులైనప్పుడు ప్రపంచ ప్రజలకు యుద్ధాల బెడద తప్పదు.. పెట్టుబడిదారీ వ్యవస్థ ఎప్పుడు లాభాల కోసం దోపిడీతో వివిధ కాలాలలో వివిధ దేశాలపై యుద్ధాలు చేస్తూనే ఉన్నది. ఇప్పుడు ప్రపంచ పెట్టుబడిదారులు పెద్దన్న అమెరికా పరిస్థితి అదే. సామ్రాజ్యవాదం పెట్టుబడిదారి వ్యవస్థ పతాక స్థాయి అని అందుకే లెనిన్ అన్నారు. ఇది పడిపోయే పతాకస్థాయి. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ఛాయలు ఉన్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అనిశ్చితి పరిస్థితులను ఎదుర్కొంటోంది. గతకొన్ని సంవత్సరాలుగా ప్రపంచ వ్యాప్తంగా చోటుచేసుకుంటున్న యుద్ధాలు, ఇంధన ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్ల పెంపు వంటి పరిణామాలు ప్రపంచ ఆర్థిక స్థిరత్వాన్ని కుదిపేస్తున్నాయి.. ఈ పరిణామాల కారణంగా ప్రపంచ ఆర్థిక మాంద్యం వచ్చే ప్రమాదం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలపై ఈ పరిస్థితుల ప్రభావం మరింత తీవ్రంగా పడే అవకాశముంది. క్యాపి టలిజం ప్రజా శ్రేయస్సును పెంపొందించలేదు. అందుకే పాలకులు ప్రజా శ్రేయస్సు కోసం ప్రత్యామ్నాయ మార్గాలను రూపొందించుకోవాలి. లేకపోతే మానవ మనుగడకే ముప్పు.

విజేత

గురువారం-09-ఏప్రిల్-2026

# బిజెపి బిఆర్ఎస్ పార్టీలపై మండిపడ్డ కోమటిరెడ్డి నరేం దర్ రెడ్డి

పాడి కౌశిక్ రెడ్డి,బండి సంజయ్ కుమార్ డబుల్ డ్రామాలు

బిజెపి టిఆర్ఎస్ పార్టీలు

చెత్తతో చెత్త రాజకీయాలు

చేస్తున్నాయిమానేరు రివర్ ఫ్రంట్ కోసం

మానేర్ చుట్టూ తిరిగిన

గంగులకు డంపు యార్డు కనబడలేదా

కరీంనగర్లో చెత్త పేరుకు పోవడానికి

కారణం బిఆర్ఎస్,బిజెపి ప్రభుత్వాలు కాదా

ఏడేళ్లు ఎంపీగా, రెండేళ్లు కేంద్రమంత్రిగా

బండి సంజయ్ కుమార్ చేసింది ఏంటి

సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తీవ్ర విమర్శలు



**విజేత,కరీంనగర్ టౌన్ :** కరీంనగర్ లో డంపు యార్డు విషయంలో బిజెపి, బీఆర్ఎస్ రెండు పార్టీలు చెత్తతో చెత్త రాజకీయాలు చేస్తున్నాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో స్మార్ట్ సిటీ నిధులలో కోట్ల రూపాయలు కొల్లగొట్టి అవినీతి పాలన చేశారని మండిపడ్డారు.కరీంనగర్ లో గుట్టలు గుట్టలుగా చెత్త పేరుకు పోవడానికి ప్రధాన కారణం గత బిఆర్ఎస్ పార్టీ అసమర్థ పాలన కాదా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. గత ఏడాదిజనవరి 24 న కేంద్ర పురపాలక శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో తెగ హడావిడి చేసి డంపు యార్డ్ సమస్యకు పరిష్కారం చూపుతామన్న బండి సంజయ్ కుమార్ ఇప్పుడు డంపు యార్డు విషయంలో రెండు నాలుకల ధోరణి అవలంబిస్తున్నారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. చెత్తను తరలిస్తామని అడ్డగోలు హామీలు ఇచ్చి మున్సిపల్ ఎన్నికల్లోనూ ఓట్లు దండుకున్నారని ఆరోపించారు. కరీంనగర్లో ఒకటి హుజురాబాద్ లో మరొకటి మాట్లాడుతూ డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ లోని డంప్ యార్డ్ లో చెత్తను తొలగించే విషయంలో బండి సంజయ్ కేంద్రం నుంచి ఒక్క రూపాయి అయినా తెచ్చారా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వాటాను దాచి కరీంనగర్ ను కేంద్రమే అభివృద్ధి చేస్తుందని అబద్ధాలు చెప్పారని, ఇప్పటికైనా ప్రజలకు భ్రమలు కల్పించడం మానుకోవాలని అన్నారు. హుజురాబాద్ లో బీఆర్ఎస్ బిజెపి నేతలు దీక్షల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని, ఉరేసుకొని చస్తామంటూ పల్టీలు కొడుతున్నారని విమర్శించారు. బిఆర్ఎస్,బిజేపీ పార్టీల వారిని ప్రజలు ఉరికించి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని నరేందర్ రెడ్డి హెచ్చరించారు.బీఆర్ఎస్ నేతలు ఉరేసుకోవాల్సిన అవసరం లేదని, ప్రజలే ఉరివేస్తారని అన్నారు. కరీంనగర్ లోని డంప్ యార్డు లో చెత్తను పూర్తిగా తొలగించి వెస్ట్ ఎనర్జీ ప్లాంట్ ద్వారా ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి ఎటువంటి నిల్వ లేకుండా చేయాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి నెరవేరుస్తారని అన్నారు. చెత్త నిల్వ లేనప్పుడు అది సిర్సపల్లి లో ఏర్పాటు చేసిన ఎక్కడ ఏర్పాటు చేసినా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగవని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఇప్పటికైనా డంప్ యార్డ్ విషయంలో బిజెపి బీఆర్ఎస్ చేస్తున్న కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి,వరాల నర్సింగం, పర్వతం మల్లేశం,కాంతాల జగన్ తాజుద్దీన్, ,పిట్టల రవీందర్ , రెడ్డి, నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి,సరిల్ల ప్రసాద్,ఇక్రమ్ సిఖిందర్,కొట్టె ప్రభాకర్,ఖలీల్,దేవేందర్ పటేల్,హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు




ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సురక్షిత మాతృ దినోత్సవం, అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్. హిళల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 6 నుంచి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవాల సందర్భంగా బుధవారం సురక్షిత మాతృత్వ దినోత్సవం కార్యక్రమం, జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. జిల్లాలోని 552 మంది అంగన్వాడీ కేంద్రాల బాధ్యులకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. జిల్లా సంక్షేమశాఖ, వైద్య ఆరోగ్య శాఖ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నపిల్లలకు మెరుగైన సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రసవానంతర తల్లులకు కూడా ఆరు నెలలపాటు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యాచరణ వివిధ శాఖలకు అప్పగించారని దీనిలో భాగంగా ఇప్పటివరకు అమలవుతున్న ప్రభుత్వ పథకాల వివరాలు ప్రజలకు తెలియజేయడం, అలాగే భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై ఒక నివేదిక సిద్ధం చేయడం జరుగుతుందని వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాలు రెండు మున్సిపాలిటీల పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు పగడ్బందీగా అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు. స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని ఎవరైనా అటువంటి చర్యలు పాల్పడితే కఠిన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని హెచ్చరించారు. గర్భిణులు బాలింతలు తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని, పోషకాహారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యం అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని వెల్లడించారు ఇందులో భాగంగా త్వరలో అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. అన్ని హాస్టళ్లలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, డైట్ చార్జీలు 40 శాతం పెంచామని, కాస్మొటిక్ ఛార్జీలు 200 శాతం పెంచామని తెలిపారు. అంగన్వాడీలకు ప్రతి ఇంటితో అనుబంధం ఉంటుందని స్పష్టం చేశారు. అంగన్వాడి కేంద్రాలకు నూతన భవనాలు వివోఏ భవనాలు జిల్లాలో నిర్మిస్తున్నామని తెలిపార భుత్వం ఇందిరా మహిళా శక్తి కింద వివిధ పథకాలు అమలు చేస్తుందని వివరించారు. మహిళలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పదివేల కోట్ల రూపాయల విలువైన ఉచిత బస్సు ప్రయాణాలు చేశారని గుర్తు చేశారు. 60 ఏళ్ల వయసు దాటిన మహిళలందరికీ మహిళా సంఘాల్లో సభ్యత్వం కల్పిస్తుందని వివరించారు. అలాగే మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని గుర్తు చేశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు రుణమాఫీ, నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని, నూతన కుటుంబ సభ్యుల వివరాలు రేషన్ కార్డులో నమోదు చేస్తున్నామని తెలిపారు. సన్న బియ్యం పథకానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రతి ఏడాది 14,650 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని వెల్లడించారు. ఇందిరమ్మ ఇల్లు పేద సొంతింటి కల నిజం చేయడమే కాకుండా వివిధ వృత్తుల వారికి ఎందరికో ఉపాధిని కల్పిస్తుందని పేర్కొన్నారు. త్వరలో నూతన పెన్షన్ లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనుందని చెప్పారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. 99 రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ శాఖలకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ నిర్ణయించిందని తెలిపారు. ఇందులో భాగంగా వైద్యారోగ్య శాఖ ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తుందని వివరించారు. గర్భిణుల వివరాలు ఆసుపత్రుల్లో నమోదు కావాలని వారికి ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించాలని సూచించారు. అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు సమన్వయంతో మహిళలకు సేవలు అందించాలని, పోషకాహారం పక్కాగా పంపిణీ చేయాలని సూచించారు. పోషకాహారం పై మహిళలకు, గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పిస్తూనే అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న మందులను మహిళలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదేశించారు. పిల్లలకు బాలింతలు తల్లిపాలు ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ ఫోన్లో అంగన్వాడి కేంద్రాల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. లింగ నిర్ధారణ చేసే ఆసుపత్రిలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలలతో సమానంగా బాలికల జననాలు నమోదు అయ్యేలా సహకరించాలని పిలుపు నిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతమైన అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపా రెడ్డి, వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, డిప్యూటీ డీఎం హెచ్ ఓ నాగేంద్రబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కర్రెగుట్టలు మావోయిస్టుల రహిత ప్రాంతం అభివృద్ధి భద్రతే లక్ష్యం: డిజిపి శివధర్ రెడ్డి



**విజేత, హైదరాబాద్ ప్రతినిధి :** ప్రకృతి సౌందర్యానికి నిలయమైన ములుగు జిల్లాలోని కర్రెగుట్టల ప్రాంతం ఇప్పుడు మావోయిస్టుల ప్రభావం లేని ప్రశాంత ప్రాంతంగా అవతరించిందని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి వెల్లడించారు. జిల్లాలో పర్యటించిన ఆయన పామునూరు వద్ద పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి గిరిజన ప్రాంతాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.కర్రెగుట్టలపై మావోయిస్టుల ప్రభావం పూర్తిగా శూన్యమైందని, ప్రభుత్వం మరియు పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా గుత్తికోయ ప్రజలకు అండగా ఉంటూ వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. ప్రజల ఉపాధి అవకాశాలను పెంచే దిశగా పామునూరుకు చెందిన ఏడు కుటుంబాల ఉమ్మడి జీవనోపాధి కోసం ఒక ఆటో, ఒక ద్విచక్ర వాహనాన్ని అందజేయడంతో పాటు వారికి అవసరమైన నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అటవీ సంపద, ప్రకృతి అందాలతో అలరారుతున్న కర్రెగుట్టలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని ఆయన తెలిపారు. పర్యాటకులకు పూర్తి భద్రత కల్పించే లక్ష్యంతో పోలీస్ ఔట్‌పోస్ట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. పాలనలో పారదర్శకత మరియు వేగవంతమైన అభివృద్ధి కోసం అటవీ, రెవెన్యూ, సీఆర్పీఎఫ్ మరియు పోలీస్ శాఖల మధ్య సమన్వయాన్ని పెంచేందుకు ప్రత్యేక సమన్వయ కేంద్రాన్ని కూడా ప్రారంభించారు. అనంతరం వెంకటాపురం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమానికి డిజిపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుమారు 3,000 మంది పాల్గొన్న ఈ సభలో ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను తప్పకుండా పాటించాలని, ప్రాణాల కంటే విలువైనది మరేదీ లేదని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 200 మంది వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేసి, పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి వారి ఆరోగ్య భద్రతపై ఆరా తీశారు. డిజిపి బి. శివధర్ రెడ్డి పామునూరులోని సీఆర్పీఎఫ్ 39వ బెటాలియన్ ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్‌ను సందర్శించి అక్కడ విధుల్లో ఉన్న జవాన్లతో ముఖాముఖి మాట్లాడారు. మారుమూల ప్రాంతాల్లో వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని ప్రశంసించారు. కర్రెగుట్టలు వంటి కొండ ప్రాంతాల్లో వ్యూహాత్మక పట్టు సాధించడానికి మరియు ప్రాంతాన్ని మావోయిస్టు రహితంగా కొనసాగించడానికి రాష్ట్ర పోలీస్ మరియు సీఆర్పీఎఫ్ బలగాల మధ్య నిరంతర సమన్వయం అవసరమని ఆయన స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్ సమన్వయంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో పీసీసీఎఫ్ సువర్ణ, గ్రేహౌండ్స్ అదనపు డిజిపి అనిల్ కుమార్, ఎస్ఐబి ఐజిపి సుమతి, సీఆర్పీఎఫ్ ఐజీ విక్రమ్, ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ భట్ తదితరులు పాల్గొన్నారు.

# పోడు రైతులకు శుభవర్త

# మొక్కజొన్నకు మద్దతు ధర భరోసా




**విజేత నల్లబెల్లి :** పోడు భూముల్లో పండించిన మొక్కజొన్నకు ప్రభుత్వం కనీస మద్దతు ధర అందించనున్న నేపథ్యంలో రైతుల్లో నమ్మకం పెరిగింది. పోడు భూమి అయినా పోడు హక్కు పత్రం లేదా ఆర్ఓఎఫ్ఆర్ఎ పట్టా ఉంటే మార్క్‌ఫెడ్ ద్వారా సరైన ధరకు అమ్ముకునే వీలుందని అధికారులు వెల్లడించారు.ఎకరానికి ఇరవై ఐదు క్వింటాళ్ల వరకు కొనుగోలు చేస్తామని, నమోదు చేసిన రైతులకు టోకెన్ ద్వారా తేదీ కేటాయించి కొనుగోలు కేంద్రంలో స్వీకరిస్తామని తెలిపారు. తేమ పద్దెనిమిది శాతం లోపు ఉండేలా ధాన్యం సిద్ధం చేసుకుని తీసుకురావాలని సూచిస్తున్నారు.పోడు రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులు, మండల వ్యవసాయ కార్యాలయం ద్వారా పేరు నమోదు చేసుకోవాల్సి ఉంది. అవసరమైన పత్రాలు సమర్పించిన వెంటనే వివరాలు పోర్టల్‌లో చేరుతాయి. కొనుగోలు అనంతరం చెల్లింపులు నేరుగా రైతు బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయని అధికారులు స్పష్టం చేశారు.ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరతో పోలిస్తే ప్రైవేట్ వ్యాపారులు తక్కువ రేట్లు చెప్పడం వల్ల రైతులు ప్రభుత్వ కొనుగోలుపైనే విశ్వాసం పెంచుకుంటున్నారు. పట్టా లేని వారు వెంటనే ఎంఆర్ఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుని పత్రాలు పొందాలని సూచనలు జారీ చేశారు.

# కోహెడ అంగన్వాడి 2

# కేంద్రం లో ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశం

ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ బందెల సుజాత



**విజేత, కోహెడ :** సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని అంగన్వాడి 2 కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా చైర్ పర్సన్ గా సర్పంచ్ బందెల సుజాత-బాలకిషన్ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సర్పంచ్ బందెల సుజాత మాట్లాడుతూ. గర్భిణీ స్త్రీలు బాలింతలు ఎలాంటి పోషక ఆహార లోపాలు లేకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్నటువంటి ఆరోగ్యలక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలని సమయానికి వచ్చి ఆరోగ్య లక్ష్మి పథకాన్ని గర్భణీలు బాలింతలు వినియోగించుకోవాలని కోరారు. తర్వాత పిల్లలకు అన్న ప్రసన్న నిర్వహించడం జరిగింది. తర్వాత అంగన్వాడి కేంద్రం నుండి ప్రైమరీ స్కూల్ కి వెళ్తున్నటువంటి ముగ్గురు విద్యార్థినులకు ప్రోగ్రాస్ కార్డులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోహెడ గ్రామ సర్పంచ్ బందెల సుజాత, అంగన్వాడి కేంద్రం 2 టీచర్ జి. విజయ, ఆయా బందెల లక్ష్మి, ఆరోగ్యలక్ష్మి కమిటీ సభ్యుడు సామాజిక కార్యకర్త డా.వేల్పుల శంకర్, టీచర్ దర్శనాల నారాయణ, సిపి హేమలత, ఆశా వర్కర్ కొంకటి అశ్విని, విద్యార్థిని విద్యార్థులు గర్భిణీ స్త్రీలు బాలింత లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వార్షికపరీక్షలు (ఎస్.ఏ)-2 పరీక్షలు ప్రారంభం





**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** బుధవారం రోజున సదాశివపేట మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో 1 నుంచి 9వ తరగతి విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్మెంట్ (ఎస్.ఏ-2) పరీక్షలు ప్రారంభమయ్యాయని, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు తొలి పరీక్ష నిర్వహించారని,ఈ నెల 18వ తేదీ వరకు ఈ పరీక్షలు కొనసాగుతాయని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలియజేయడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. బుధవారం రోజున మండలంలోని నందికంది ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన ఎస్.ఏ-2 పరీక్షల పరిశీలించడం జరిగిందని, నందికంది ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వండి, వడ్డించిన మధ్యాహ్న భోజనం పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వినయకుమార్, ప్రధానోపాధ్యాయులు బసవయ్య, టీచర్స్ సిఆర్పిలు రాజేశ్వర్, ఝాన్సీరాణి మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# అనుమతులు తప్పనిసరి

తహసిల్దార్ మోసిన్ ముస్తాబా



**విజేత,తరిగొప్పుల :** ఇసుక, మొరం తరలింపునకు అనుమతులు తప్పనిసరని తహసిల్దార్ మోసిన్ ముస్తాబా అన్నారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పేరుతో కొందరు దళారులు మండలంలో ఇసుక, మొరం అక్రమ తరలింపు చేస్తున్నారని అన్నారు. అదే విధంగా ఎలాంటి అనుమతులు లేకుండా మండల వ్యాప్తంగా ఇటుక బట్టీల నిర్వహణ కొనసాగుతుందని అట్టి నిర్వాహకులు సంబంధిత శాఖ నుండి అనుమతులు తీసుకోవాలని సూచించారు.అనవసరంగా కేసుల పరంగా, ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. ఇసుక, మొరం కావాల్సిన అనుమతుల కొరకు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ఆర్టీసీ సిబ్బందికి ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం







**విజేత, సత్తుపల్లి :** ఆర్టీసీ సిబ్బంది ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని తార్నాక ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ సూచించారు. ప్రజా ప్రభుత్వం ప్రగతి నివేదన కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో ఉద్యోగులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన డ్రైవర్లు, కండక్టర్లతో మాట్లాడుతూ వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ప్రతి ఒక్కరు తమ జీవనశైలిలో మార్పులు చేసుకుని, నిత్య వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. మానసిక ఆరోగ్యం, రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై పాటించాల్సిన సూచనలు కూడా వివరించారు.మద్యపానం, ధూమపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ (CPR) చేసే విధానాన్ని కూడా ఉద్యోగులకు తెలియజేశారు. విధుల్లో ఉన్నప్పుడు మాస్క్ ధరించడం ద్వారా ప్రమాదాల నుంచి రక్షణ పొందవచ్చని సూచించారు.ప్రతి ఉద్యోగి తన ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉంటే కుటుంబానికి, సంస్థకు ఆదర్శంగా నిలవగలడని ఆయన అన్నారు. కార్యక్రమం సందర్భంగా డ్రైవర్లు, కండక్టర్లు మరియు హైర్ బస్ డ్రైవర్లకు బీపీ పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి, హెల్త్ వాలంటీర్ నాగభూషణం, వెల్ఫేర్ కమిటీ సభ్యులు సైదిరెడ్డి, ఏడీసీలు, సూపర్వైజర్లు మరియు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# వేంసూరు 108 అంబులెన్స్‌పై సమగ్ర తనిఖీ



**విజేత, సత్తుపల్లి :** 108 అంబులెన్స్ సేవల పనితీరును సమీక్షించేందుకు జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ కేంద్ర కార్యాలయం, హైదరాబాద్ నుంచి వచ్చిన ఆడిటర్లు ఫకీరు దాస్, వెంకటేశ్వర్లు సమగ్ర తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబులెన్స్‌లో ఉన్న వైద్య పరికరాల పనితీరు, మందుల నిల్వలు, గడువు తేదీలు, నిర్వహణ రికార్డులను సవివరంగా పరిశీలించారు. అలాగే సిబ్బంది విధి నిర్వహణపై కూడా సమీక్ష చేపట్టారు. ఈ తనిఖీలో వేంసూరు 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఇఎంటి) తేనేటి మురళీకృష్ణ, వాహన చోదకుడు (పైలెట్) కొంద్రు రవి పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా 108 మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్, మూడు జిల్లాలను పర్యవేక్షిస్తున్న ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ నజీరుద్దీన్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సేవల నాణ్యతను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ తనిఖీ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

# తమిళనాడు ఎన్నికల్లో

# కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్‌గా రేవంత్



**విజేత, హైదరాబాద్ ప్రతినిధి :** తమిళనాడు ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ తరఫున సీఎం రేవంత్‌రెడ్డి స్టార్ క్యాంపెయినర్‌గా పాల్గొననున్నారు. కాంగ్రెస్ తరఫున ఆయన్ను స్టార్ క్యాంపెయినర్‌గా ఏఐసీసీ ప్రకటించింది.విడుదల చేసిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో తెలంగాణ నుంచి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి లనూ చేర్చింది. కాగా..తమిళనాడులో తెలుగువారి సంఖ్య ఎక్కువగానే ఉన్న నేపథ్యంలో అక్కడ సీఎం రేవంత్‌రెడ్డి ప్రచారం ప్రాధాన్యం సంతరించుకుంది.ఇదిలా ఉంటే తమిళనాడులో డీఎంకేతో కలిసి కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తోంది. పొత్తులో భాగంగా మొత్తం 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆ పార్టీ పోటీ చేస్తుండగా..అందులో 12 అసెంబ్లీ నియోజకవర్గాలకు సీనియర్ పరిశీలకుడిగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఏఐసీసీ నియమించింది.

## గుండ్లపహాడ్‌లో అద్భుత దృశ్యం
## శతాబ్దాల నిశ్శబ్దాన్ని చెరిపేసిన కాలభైరవ దర్శనం!



**విజేత నల్లబెల్లి :** గుండ్లపహాడ్ అభయాంజనేయ స్వామి ఆశీసులతో అరుదైన ఆధ్యాత్మిక ఘట్టం చోటుచేసుకుంది. ఎన్నో ఏళ్లుగా భూమిలో లోతుగా దాగి ఉన్న శ్రీ కాలభైరవ స్వామి విగ్రహం వెలుగులోకి వచ్చింది. గ్రామంలో హనుమాన్ మాలధారణ స్వాములు తీసుకున్న సంకల్పమే ఈ మహాత్కార్యం సాధ్యమైంది. విగ్రహాన్ని వెలికితీసిన క్షణం గుండ్లపహాడ్ అంతా ఆధ్యాత్మిక తరంగాలతో మార్మోగింది. భక్తులు హర్షాతిరేకంతో "జై కాలభైరవ" నినాదాలతో జైకొట్టారు.విగ్రహం వెలికి తీయడం స్థానిక ప్రజల్లో ఉత్సాహాన్ని నింపింది.పూజలు, హారతులతో వాతావరణం పవిత్రమై ప్రాంగణం భక్తిరసపూరితమైంది.దీనికి ముందుండి త్యాగభారతంతో సేవలందించిన స్వాములు స్ఫూర్తిగా నిలిచారు.గుండెబోయిన సునీల్ స్వామి చేసిన సమన్వయం కార్యక్రమానికి బలం ఇచ్చింది.ఊరటి శ్రీకాంత్ స్వామి క్రమశిక్షణతో ముందడుగు వేశారు.మనుబోతుల సంతోష్ స్వామి శ్రద్ధ, నియమం అందరినీ ఆకట్టుకుంది.అనంతగిరి రవికుమార్ స్వామి సేవాతత్పరత ప్రత్యేకంగా నిలిచింది.బొల్లెబోయిన కోటి స్వామి భక్తితో చేసిన కృషి గ్రామంలో చర్చనీయాంశమైంది.ఈ ఆధ్యాత్మిక ఘట్టం గుండ్లపహాడ్‌కు కొత్త ఆధ్యాత్మిక చరిత్రను రాసింది.

## సెన్సస్ 2027 సిద్ధతకు
## నల్లబెల్లిలో సమన్వయ సమావేశం



**విజేత నల్లబెల్లి :** మండల పరిషత్ కార్యాలయంలో సెన్సస్ 2027 పనులకు సంబంధించిన సమన్వయ సమావేశం జరిగింది.కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఓ కల్పన పంచాయతీ సెక్రటరీలు, జెపీఓలకు హెల్పీల సృష్టిపై సూచనలు అందించారు.తదుపరి సెన్సస్ పనులు ఖచ్చితంగా, పారదర్శకంగా జరగాలని అధికారులు వివరించారు.సెన్సస్ చార్జ్ అధికారి మరియు తహసిల్దార్ కృష్ణ ఫీల్డ్ స్థాయి డేటా సేకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. మండల పంచాయతీ అధికారి రవి గ్రామాల వారీగా బాధ్యతలను స్పష్టంగా సూచించారు. ఎఎస్ఓ అనిల్ సాంకేతిక అంశాలు, నమోదు విధానంపై వివరాలు ఇచ్చారు.రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంపత్ సమన్వయంపై సూచనలు అందించారు. చామంతి, జిపిఓలు, పంచాయతీ సెక్రటరీలు, బిఎల్వోలు సమావేశంలో పాల్గొన్నారు. సెన్సస్ 2027ను నల్లబెల్లిలో ఆదర్శంగా అమలు చేయాలని అధికారులు సంకల్పం వ్యక్తం చేశారు.

## మూడుచెక్కలపల్లిలో నీటి సమస్యకు ఇట్టే
## పరిష్కారం కొత్త మోటారుతో సరఫరా పునరుద్ధరణ



**విజేత నల్లబెల్లి :** మూడుచెక్కలపల్లి గ్రామంలో తాగునీటి కొరతకు పంచాయతీ చర్యలు ఫలితాన్నిచ్చాయి. అంగోతు కోటియా ఇంటి సమీపంలోని బోరు బావికి కొత్త మోటారు సెట్ ఏర్పాటు చేయడంతో గత కొంతకాలంగా నిలిచిపోయిన నీటి సరఫరా మళ్లీ ప్రారంభమైంది. గ్రామస్తుల విజ్ఞప్తిని స్వీకరించిన సర్పంచ్ సపావట్ కవితా దేవు నాయక్ వెంటనే స్పందించి వేసవి దృష్ట్యా ముందస్తు చర్యలు తీసుకున్నారు. నీటి వనరులు అమూల్యమైనవని ప్రజలందరూ జాగ్రత్తగా వాడాలని ఆమె సూచించింది. గ్రామాభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పనకు పంచాయతీ నిరంతరం కృషి చేస్తోంది. కొత్త మోటారు అమలుతో గ్రామంలో నీటి కష్టాలు తగ్గుతాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బానోతు మంగణ, సపావట్ యాకన్న, గ్రామ కరోబార్ శ్యాంసుందర్, పంచాయతీ సిబ్బంది యాకయ్య, కుమార్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## దేశంలోనే మొదటి స్థానంలో కోనేరుపల్లె గ్రామం



**విజేత చొప్పదండి :** చొప్పదండి మండలంలోని కోనేరుపల్లె గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల్ రాజు జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. భారత గ్రామీణాభివృద్ధిని వేగవంతం చేయడానికి, దేశంలోని 1.5 లక్షలకు పైగా ఉన్న గ్రామ సర్పంచులను అనుసంధానిస్తూ ఒకే వేదికపైకి తెచ్చే క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రూపొందించిన సర్పంచ్ సంవాద్ యాప్ ద్వారా మార్చి నెలలో భారత ప్రభుత్వం ఇచ్చిన "క్రీడా మిత్ర పంచాయతీ " ప్రణాళికలో భాగంగా చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం సహకారంతో గ్రామంలోని యువతని క్రీడలవైపు మళ్ళించే విధంగా కృషిచేసి వారితో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్ పోటీలలో పాల్గొనే విధంగా ప్రోత్సహించి రూపొందించిన వీడియోకు గాను కోనేరుపల్లె సర్పంచ్ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచి 35 వేల రూపాయల బహుమతి గెలుచుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన ఎంఈఓ కు ఘన సన్మానం



**విజేత చొప్పదండి :** చొప్పదండి మండల కేంద్రంలోని మానవ వనరుల కేంద్రం నందు ఇటీవల మండల విద్యాధికారిణిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన జి జ్యోతిని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ చొప్పదండి మండల శాఖ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి, పలు విద్యా విషయాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సముద్రాల అంజయ్య, డిటిఎఫ్ చొప్పదండి మండల అధ్యక్షులు గుర్రాల శ్రీనివాస్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ ఉత్కం వేణుగోపాల్,ఉపాధ్యక్షులు ఒప్పుల కరుణాకర్, గట్టు జయలక్ష్మి, జిల్లా కౌన్సిలర్లు ఎండి షరీఫ్,గౌడ వెంకటస్వామి, ఆడిట్ కమిటీ సభ్యులు కొండ రవి, సెక్రటరీలు సంఘనపట్ల. సురేందర్ ఏ.హరిలీల,జి. వీరేశం, సదాశివ్ పుష్పలతలు పాల్గొన్నారు

## ఇక్కడ ఉత్త 'చేతులు'అక్కడ గట్టి మాటలు!

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు



**విజేత, హైదరాబాద్ ప్రతినిధి :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ అబద్ధాలపై నిలబడ్డ హామీలు, ఆ హామీలపై నడుస్తున్న రాజకీయాలు, దానివెనుక దాగున్న వాస్తవాలు-ఇవన్నీ కలిసినప్పుడు ప్రజాస్వామ్యం ఏ దిశగా సాగుతోందో అనేది ప్రశ్నార్థకంగా మారుతుంది. తెలంగాణ రాజకీయాల్లో ఇటీవల కనిపిస్తున్న పరిణామాలు కూడా ఇదే సందేహాన్ని కలిగిస్తున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాల్లో చేసే వ్యాఖ్యలు, ఇచ్చిన హామీలు, వాటి అమలు మధ్య ఉన్న వ్యత్యాసం రాజకీయ నైతికతపై తీవ్రమైన చర్చకు దారితీస్తోంది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రజల ముందుంచిన "గ్యారంటీలు" పెద్దఎత్తున ఆకర్షణీయంగా వినిపించాయి. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, మహిళలకు, యువతకు, రైతులకు ఆశలు కల్పించాయి. కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీల అమలు విషయంలో స్పష్టత లేకపోవడం, ఆలస్యం జరగడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతున్నాయి..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు. హామీలు ప్రకటించిన వేగంతో అమలు జరగకపోతే, అవి ప్రజలకు నమ్మకద్రోహంగా మారే ప్రమాదం ఉంది. ప్రజలు మాటలు కాదు, కార్యాచరణనే విశ్వసిస్తారు. మాటల్లో గొప్పదనం చూపించడంకంటే, నేలమీద ఫలితాలు చూపించడం ముఖ్యం.. ప్రజాస్వామ్యంలో హామీలు సాధ్యాసాధ్యాలను పరిగణలోకి తీసుకోకుండా ఇస్తే, అవి కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలకే పరిమితమవుతాయి. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు రాజకీయ నాయకులపై నమ్మకం కోల్పోతారు. ఒకసారి నమ్మకం దెబ్బతింటే, అది తిరిగి పొందడం చాలా కష్టం. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు రావాల్సిన అవసరం ఉంది. ఏ హామీ ఎప్పుడు అమలు చేస్తారు? దానికి అవసరమైన నిధులు ఎక్కడి నుంచి వస్తాయి? అమలులో ఎదురవుతున్న అడ్డంకులేమిటి? వంటి ప్రశ్నలకు పారదర్శకంగా సమాధానాలివ్వాలి. లేకపోతే, "హామీలు" అన్నవి కేవలం రాజకీయ నినాదాలుగానే మిగిలిపోతాయి. ఎన్నికల సమయంలో ప్రజల ముందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ " ఆరు గ్యారంటీలు" అనే నినాదంతో భారీ ఆశలను రేకెత్తించింది. ఈ హామీలు కేవలం ఎన్నికల మేనిఫెస్టోలోని మాటలు మాత్రమే కాదు, ప్రజల జీవితాలను మార్చే భరోసాలుగా ప్రచారం చేయబడ్డాయి. మహిళలకు నెలకు రూ.2500, నిరుద్యోగ భృతి, రెండు లక్షల ఉద్యోగాలు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, రైతు కూలీలకు ఆర్థిక భరోసా, దళిత కుటుం బాలకు 12 లక్షల రూపాయలు క్తటాయిస్తామని చెప్పి,ఇలా ప్రతి వర్గాన్ని ఆకట్టుకునే విధంగా హామీలిచ్చారు. వీటి ఆధారంగానే ప్రజలు తమ ఓటును వినియోగించారు. కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు విషయంలో ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించడం విచారకరం. ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండున్నరేళ్లు గడిచినా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు దిశగా స్పష్టమైన చర్యలు కనిపించడం లేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలిస్తామని చెప్పినా, జాబ్ క్యాలెండర్ ఇంకా అమల్లోకి రాలేదు. యువతలో పెరుగుతున్న నిరాశనే దీనికి నిదర్శనం. మహిళలకు నగదు హామీ నేటికీ అమలు కాలేదు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన, అది కేవలం మాటలకే పరిమితమైంది. బీసీ సబ్‌ప్లాన్ పేరుతో భారీ నిధులు కేటాయిస్తామని చెప్పినా, ఆ నిధులు ఎక్కడికి వెళ్లాయో ప్రజలకు స్పష్టత లేదు. ఇది కేవలం పరిపాలనా లోపమా లేక ప్రజలను మభ్యపెట్టే రాజకీయ వ్యూహమా? ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.. ముఖ్యమంత్రి స్వయంగా "రాష్ట్ర ఖజానాలో డబ్బులు లేవు" అని చెప్పిన సందర్భాలు అనేకం. అదే సమయంలో ఎన్నికల సమయంలో భారీ హామీలివ్వడం ఎంతవరకు బాధ్యతాయుతమైన చర్య? ప్రజల నమ్మకాన్ని పొందడానికి ఇచ్చిన ఈ హామీలు ఆర్థిక వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నాయా అనే సందేహం కలుగుతోంది..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణాపై కరీంనగర్ పోలీసుల ఉక్కుపాదం







### మార్చి నెలలో విస్తృత తనిఖీలు
### 120 ఎఫ్ఐఆర్‌లు, 139 వాహనాల స్వాధీనం,
### 161 మంది నిందితులపై కేసులు
### కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

**విజేత,కరీంనగర్ :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా, నిల్వ మరియు విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయని పోలీస్ అధికారులు తెలిపారు. మార్చి నెలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 120 కేసులు నమోదు చేసి, 139 వాహనాలను స్వాధీనం చేసుకుని, 161 మంది నిందితులపై చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.అక్రమ ఇసుక రవాణా కారణంగా ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడమే కాకుండా, రోడ్డు భద్రత, పర్యావరణ సమతుల్యత, ప్రజా శాంతి భద్రతలపై ప్రతికూల ప్రభావం పడుతున్న నేపథ్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కఠినంగా వ్యవహరిస్తోందన్నారు.డివిజన్ వారీగా టౌన్ డివిజన్ పరిధిలో 15 కేసులు, 12 వాహనాల స్వాధీనం, 15 మంది నిందితులపై చర్యలు తీసుకున్నారు. రూరల్ డివిజన్ పరిధిలో అత్యధికంగా 73 కేసులు, 79 వాహనాల స్వాధీనం, 98 మంది నిందితులపై కేసులు నమోదయ్యాయి.హుజూరాబాద్ డివిజన్ పరిధిలో 32 కేసులు, 48 వాహనాల స్వాధీనం, 48 మంది నిందితులపై చర్యలు తీసుకున్నారు.

**పోలీస్ స్టేషన్ల వారీగా ముఖ్య గణాంకాలు**

మార్చి నెలలో కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యధికంగా 28 ఎఫ్ఐఆర్‌లు, 36 వాహనాల స్వాధీనం, 40 మంది నిందితులపై చర్యలు తీసుకున్నారు.జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో 15 కేసులు, 24 వాహనాల స్వాధీనం, 24 మంది నిందితులు నమోదు అయ్యారు. ఎల్ఎండీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో 15 కేసులు నమోదయ్యాయి.మానకొండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 10 కేసులు, 10 వాహనాలు, 15 మంది నిందితులు గుర్తించబడ్డారు.

కరీంనగర్-II టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 9 కేసులు, 6 వాహనాలు, 9 మంది నిందితులపై చర్యలు తీసుకున్నారు.

**ఈ ఏడాది (మార్చి వరకు) సమగ్ర గణాంకాలు**

2026 సంవత్సరంలో మార్చి నెల వరకు కమిషనరేట్ పరిధిలో మొత్తం 245 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయగా, 357 వాహనాలను స్వాధీనం చేసుకుని, 422 మంది నిందితులపై కేసులు నమోదు చేసినట్లు సీపీ తెలిపారు.టౌన్ డివిజన్: 24 కేసులు, 27 వాహనాలు, 32 నిందితులు రూరల్ డివిజన్: 139 కేసులు, 203 వాహనాలు, 241 నిందితులు హుజూరాబాద్ డివిజన్: 82 కేసులు, 127 వాహనాలు, 149 నిందితులు అక్రమంగా ఇసుక తవ్వకం, రవాణా, నిల్వ, విక్రయాల్లో పాల్గొనే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించాలని, సమాచారదాతల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.అక్రమ ఇసుక రవాణా వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడమే కాకుండా పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం జరుగుతుంది. ఇలాంటి కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించము. సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలో తనిఖీలు, నిఘా మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం" అని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## శ్రీ పరిదేశమ్మ రైతు
## సంక్షేమ సేవా సంఘం సమావేశం



**విజేత గోపాలపట్నం::** శ్రీ శ్రీ శ్రీ పరిదేశమ్మ రైతు సంక్షేమ సేవా సంఘం సమావేశం దారాలమ్మ గుడి వద్ద రైల్వే పనులు జరుగుతున్న ప్రాంతం లో బుధవారం ఉదయం జరిగింది, సమావేశంలో ప్రధానంగా రైల్వే ట్రాక్ విస్తరణ లో భూములను కోల్పోతున్న రైతులకు సరైన న్యాయం జరగాలని ఆదిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒక కార్యాచరణ రూపొందించాలని ఈ సమావేశంలో బాధిత రైతులు తీర్మానించారు, సమావేశంలో 89 వ వార్డు పరిసర ప్రాంతాల బాధిత రైతులు తదుపరి కార్యాచరణ కొరకు కూడా చర్చించారు.

## ఎన్‌సీసీతో 'శశి' టెక్నాలజీ ఒప్పందం



**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** స్థానిక శశి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఓ ఇంజినీరింగ్ సంస్థ, ఎన్‌సీసీ కాకినాడ గ్రూప్ హెడ్‌క్వార్టర్స్ పరిధిలోని బెటాలియన్లకు టెక్నాలజీ మరియు డ్రోన్ ట్రైనింగ్ భాగస్వామిగా వ్యవహరించ నుంది. ఈ మేరకు కుదిరిన ఒప్పందం ద్వారా ఎన్‌సీసీ కేడెట్లకు డ్రోన్ ఆపరేషన్స్, సర్వేలు, సెక్యూరిటీ అప్లికేషన్స్ వంటి ఆధునిక సాంకేతిక అంశాల్లో ప్రాక్టికల్ శిక్షణ అందించనున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎన్‌సీసీ అధికారులు కల్నల్ రితిన్ మోహమ్ అగర్వాల్, కల్నల్ అమిత్ పాండే, సి.కె. నాయక్ మాట్లాడుతూ కేడెట్ల నైపుణ్యాభివృద్ధికి ఈ భాగస్వా మ్యం ఎంతో దోహదపడుతుం దని పేర్కొన్నారు. శశి విద్యాసంస్థల వైస్ చైర్మన్ మేక నరేంద్ర కృష్ణ మాట్లాడుతూ యువతను దేశసేవకు సిద్ధం చేయడంలో ఈ శిక్షణ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మహ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ ఇండస్ట్రీ-ఒరియెంటెడ్ ట్రైనింగ్ ద్వారా కేడెట్లకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని సంయుక్త వర్క్‌షాపులు నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు.

## యువ మేధావులు రాజకీయాల్లోకి రావాలి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్






**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** స్వచ్ఛమైన రాజకీయాలు, నాణ్యమైన పరిపాలన రావాలంటే విద్యావంతులు, మేధావులైన యువత రాజకీయాల్లోకి రావాలని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో కిమ్స్ ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓటుకి నోటు ఇచ్చే దుస్థితి నుంచి రాజకీయాలు మారాలని ఈ మార్పు విద్యావంతులైన యువతతోనే సాధ్యమని అన్నారు. ఇప్పటికే రాజకీయాలలో అనేకమంది సీనియర్లు ఉన్నారని, సీనియారిటీ కంటే మారుతున్న కాలానికి అనుగుణంగా సరికొత్త ఆలోచనలు నేటి తరానికి అవసరమని చెప్పారు. సామాన్యుడికి రాజకీయాలలో ప్రవేశించే అవకాశం ఉండాలని న్నారు. ధనం లేనిదే రాజకీయాల్లో మనుగడ సాగించే అవకాశం లేదని ఈ పరిస్థితి మారాలంటే విద్యావంతులయిన జర్నలిస్టులు, డాక్టర్లు, ఇంజనీర్లు, తదితర మేధావి వర్గాల నుంచి రాజకీయాల్లోకి రావాలని అప్పుడే మార్పు సాధ్యపడుతుందన్నారు. అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. ప్రజలు ఇచ్చిన మద్దతుతో తాను గెలిచానని, అది తనపై పెద్ద బాధ్యతగా భావిస్తున్నాన న్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం తన కర్తవ్యమ ని, ఎవరూ చెప్పకపోయినా బాధ్యతగా తీసుకుని పనిచేస్తానని స్పష్టం చేశారు. నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంగణానికి మౌలిక వసతు లను అభివృద్ధి చేస్తామన్నారు. గత రెండు సంవత్సరాల కృషి ఫలితంగా చాలా అభివృద్ధి పనులు చేశామన్నారు. వచ్చే ఐదేళ్లలో ఇంకా వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. విద్యార్థులు రాజకీయాలపై అవగాహన కలిగి ఉండాలని, రాజకీయాలు డబ్బుతో కాకుండా విశ్వాసంతో నడవాలన్నారు. ఎల్ ఈ డిలైట్లు, పార్కులు, జిమ్, క్రికెట్, ఇండోర్ స్టేడియాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి అవసర మైన అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. హైస్కూల్‌ను మోడల్ స్కూల్‌గా అభివృద్ధి చేశామని, ఈతకొలను కూడా సిద్ధంగా ఉందని వెల్లడించారు. ప్రజల సహకారంతో అభివృద్ధి కొనసాగుతుందని అన్నారు. వైద్య శిబిరంలో గుండె, ఊపిరితిత్తులు, ఎముకలు, నేత్ర,దంత వైద్యం విభాగాలకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి మెరుగైన వైద్యం కోసం సిఫార్సు చేశారు. నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చిత్తశుద్ధి తో కృషి చేస్తున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ను విశ్వవిద్యాలయ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నన్నయ విశ్వవిద్యాలయం హెడ్ డాక్టర్ హీరా, కిమ్స్ ఆసుపత్రి వైద్య సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## బాధ్యతలు స్వీకరించిన నూతన
## ఎస్సై హృషికేశవరెడ్డి ప్రజల భద్రతే ప్రథమ ప్రాధాన్యత

**విజేత రామసముద్రం :** రామసముద్రం మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా హృషికేశవరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. స్టేషన్ సిబ్బంది ఆయనకు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎస్సై హృషికేశవరెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తన పరిధిలో శాంతిభద్రతలను కాపాడటమే తన ప్రధాన లక్ష్యమని, అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడి పట్ల గౌరవంగా వ్యవహరిస్తామని, ప్రజలు ఎటువంటి భయం లేకుండా తమ సమస్యలను తమ దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు.ముఖ్యంగా మహిళలు, పిల్లల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, నేరాలు జరగకుండా నివారణ చర్యలను పటిష్టం చేస్తామని పేర్కొన్నారు. స్టేషన్ పరిధిలోని సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సైకి అభినందనలు తెలియజేశారు.

## 50కిలోల బియ్యం అందించిన అప్పయ్యపల్లి గ్రామఉపసర్పంచ్ కనపర్తి వినయ్ కుమార్



**విజేత, గణపురం :** గణపురం మండలం అప్పయ్య పల్లి గ్రామంలో ఇటీవలే మరణించిన దొంతుల ఉప్పలయ్య కుటుంబ సభ్యులైన కొడుకు కోడలు దొంతుల రవి సమ్మక్క లకు అప్పయ్యపల్లి గ్రామ ఉపసర్పంచ్ కనపర్తి వినయ్ కుమార్ 50 కిలోల బియ్యం అందించి వారి కుటుంబాన్ని పరామర్శించి మరణించిన ఉప్పలయ్యఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోలెడ్ల ప్రభాకర్ రెడ్డి ,యాదవ సంఘం మండల అధ్యక్షులు దోమల రాజయ్య, కందికొండ అనిల్ ,నేతగాని రాజేష్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## మృతి చెందిన బాలుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాతూరు గ్రామంలో కడుపు నొప్పితో బాధపడుతూ బుర్చికింది బలరాం కుమారుడు బింటు(3) మృతి చెందాడు.విషయం తెలుసుకున్న మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు తుమ్మల కనకయ్య,మాజీ ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి,మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భారతి శ్రీనివాస్,మర్కూక్ సర్పంచ్ రాణి మల్లేష్,మాజీ సర్పంచ్ గాయత్రి బాలనర్సయ్య,మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,బిఆర్ఎస్ నాయకులు కర్ణాకర్ రెడ్డి,నాగిరెడ్డి సంతోష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## చండి గ్రామంలో పలు కుటుంబాలకు ఆర్థిక సహాయములు అందజేయించిన ఆపద్బాంధవుడు!

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!





**విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని చండి గ్రామంలోని రెండు కుటుంబాలకు మండల ప్రముఖ సంఘ సేవకులు,తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,చండి గ్రామానికి చెందిన ఉష గారి ఆంజనేయులు కుమార్తె వివాహానికి 5,000 వేల రూపాయలు,అలాగే కమ్మరి నర్సింలు అనారోగ్యంతో బాధపడుతున్నందున 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చండి గ్రామ గైనిబైటి ప్రవీణ్ చేతుల మీదుగా శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులుతాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అందజేయించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సౌజన్య నరేష్,గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు నర్సింగ్ ఆంజనేయులు,కర్రె వీరేష్,అబ్దుల్ లతీఫ్,బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పుల్లగుర్ల ముత్యంరెడ్డి,నాయకులు అంతిరెడ్డి అంజిరెడ్డి,వెంకట్ రెడ్డి,బాల్ రెడ్డి,కుమ్మరి గిరి,భానూరి ఆంజనేయులు గౌడ్,ఉప్పరి ప్రభు,శివన్న గారి అశోక్, గంటన్నగారి నవీన్ మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా గోడ పత్రిక ఆవిష్కరణ




**విజేత,దేవరకొండ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాబ్ మేళాకు సంబంధించిన గోడ పత్రికను బుధవారం దేవరకొండలోని ఎం.కె.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రమావత్ రవి, కోఆర్డినేటర్ డాక్టర్ వి. మకట్లాల్‌తో కలిసి ఈ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రమావత్ రవి మాట్లాడుతూ.. సార్వత్రిక విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఇదొక మంచి అవకాశమని పేర్కొన్నారు. చదువుతో పాటు అప్రెంటిస్ కింద వివిధ రంగాల్లో పని అనుభవం, ఉపాధి అవకాశాలు పొందవచ్చని ఆయన తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులందరూ ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సర్కారు భూమిలో 'రియల్ ఎస్టేట్' దందా..!!



**విజేత కరీంనగర్ టౌన్ :** చింతకుంటలోని సర్వే నంబర్ 439లో ఉన్న 2 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని ఒక బీజేపీ నాయకుడు తన సొంత ఆస్తిలా భావించి, అక్రమంగా లేఅవుట్లు గీసి, ప్లాట్లు చేసి మార్కెట్‌లో అమ్ముకుంటున్నారని రవీందర్ సింగ్ బట్టబయలు చేశారు. అధికారుల అండలేకుండా ఈ అక్రమ లేఅవుట్లు సాధ్యం కాదని, ఒక్కో రూమ్ పర్మిషన్ పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ అధికారులు ఈ దందాలో భాగస్వాములయ్యారని ధ్వజమెత్తారు....

## ధర్పల్లి ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలి





కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం

క్షేత్రస్థాయిలో పనుల పురోగతి పరిశీలన

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ధర్పల్లి మండల కేంద్రంలో నూతనంగా నెలకొల్పుతున్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ధర్పల్లిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 30 పడకల స్థాయి నుండి 100 పడకలకు పెంచుతూ ఏరియా ఆసుపత్రిగా ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసింది. అన్ని వసతులతో నూతన భవన నిర్మాణం కోసం రూ. 33.15 కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ధర్పల్లి ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన పనుల నాణ్యతను పరిశీలించి, ఇంకనూ చేపట్టాల్సి ఉన్న పెండింగ్ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. పనులు మందకొడిగా కొనసాగుతుండడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఎంతమంది కార్మికులు రోజువారీగా పనుల్లో పాల్గొంటున్నారని ఆరా తీశారు. పనులను వేగంగా జరిపించాలని, వచ్చే సెప్టెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయించాలని గడువు విధించారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం అయితే పనులకు ఆటంకం కలిగే అవకాశాలు ఉన్నందున యుద్ధప్రతపదికన పనులు జరిగేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని అన్నారు. భవన నిర్మాణం పూర్తి చేయడంతో పాటు ఆసుపత్రికి అవసరమైన అన్ని వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్మాణ పనులలో నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని, పనితీరులో మార్పు కనిపించకపోతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజారోగ్యంతో కూడుకుని ఉన్నందున ఏరియా ఆసుపత్రి నిర్మాణం పనులను వేగవంతంగా జరిపించాలని, అదే సమయంలో నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఇసుక కొరత వంటి సాకులు చెప్పవద్దని, టీజీఎండీసీ ద్వారా అనుమతులు తీసుకుని నిర్మాణాలకు సరిపడా ఇసుక నిల్వలను సమకూర్చుకోవాలని సూచించారు. ఉదయం వేళలోనే ఇసుక రవాణా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రాత్రి సమయాలలో ఇసుక వాహనాలు తిరుగకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రధాన రహదారి నుండి ఏరియా ఆసుపత్రి వరకు అప్రోచ్ రోడ్డును సైతం నిర్మించాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ శాంత, టీజీఎంఐడీసీ ఏ.ఈ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం







ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్, ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్ నిజామాబాదు వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరం ( మహిళలకు క్యాన్సర్ సంబంధించిన) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది 24/7 విధినిర్వహణలు నిర్వహిస్తూ తమ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు ఎల్లప్పుడూ తీసుకోవాలని అందుకోసం డాక్టర్ ల సూచనలు, సలహాలు పాటించాలని తెలియజేశారు. మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం గురించి వివరించారు. క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించడం ద్వారా చికిత్స సులభం అవుతుందని ప్రతి ఒక్కరూ నిరంతరం ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్యం బాగున్నప్పుడే విధి నిర్వహణకు తమ శరీరం సహకరిస్తుందని కావున ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. సిబ్బంది ఎల్లప్పుడూ మందులు వాడే బదులు ముందస్తు జాగ్రత్తలు పాటించినట్లయితే ఆరోగ్యానికి ఎలాంటి హాని కలవకుండా ఉంటుందని తెలిపారు. ప్రస్తుత మార్కెట్లో లభ్యమవుతున్నటువంటి ఫ్రూట్స్ వివిధ రకాల ఫ్రూట్స్ నుండి అన్ని రకాల జాగ్రతలు తీసుకొని వాటిని వాడాలని తెలిపారు. మన శరీరమునకు ఏ ఆహారం తింటే జీర్ణం అవుతుందో అదే ఆహారాన్ని తీసుకోవాలని అంతేకానీ జీర్ణం కానీ ఆహారము తీసుకొని బాధపడకూడదు అని అన్నారు. ఆరోగ్యంపై అవగాహన పెంపొందించు కోవడం ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని , ప్రతి ఆరు నెలలకు ఒకసారి సిబ్బంది తమ ఆరోగ్యాన్ని సంబంధిత డాక్టర్లకు చూయించుకోవాలని , డాక్టర్ల సూచనలు సలహాలు తప్పనిసరి పాటించాలని కోరారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఇలాంటి క్యాంపు నిర్వహించడం ఎంతో శోభదాయకమని భవిష్యత్తులో ఇలాంటి క్యాంపులు ఇంకా అనేక నిర్వహించాలని పోలీస్ కమిషనర్ ఆకాంక్షించారు. క్యాంప్ నకు వచ్చిన మహిళా పోలీస్ సిబ్బందికి ఉచితంగా వైద్యం, అన్ని రకాల పరీక్షలు నిర్వహించి వారికి ఉచిత మందుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ సిబ్బందికి ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. క్యాన్సర్ వైద్య విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి వైద్య సలహాలు అందించారు. క్యాన్సర్ లక్షణాలు నివారణ చర్యలు, తగిన జాగ్రత్తలపై సమగ్ర సమాచారం సంబంధిత డాక్టర్ల ద్వారా అందించబడింది. ముఖ్యంగా బ్రెస్ట్ క్యాన్సర్ , సర్వికల్ క్యాన్సర్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. 30 సంవత్సరాల పై బడిన మహిళలు 03 సంవత్సరాలకు ఒక సారి పంప్స్మీర్ పరీక్ష 40 సంవత్సరాలు పై బడిన మహిళలు 02 సంవత్సరాలకు ఒక సారి మామోగ్రఫీ పరీక్ష చేయించుకోవాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి (అడ్మిన్) జి. బస్వారెడ్డి , అదనపు డి.సి.పి (సి.ఏ.ఆర్) కె. రాంచందర్ రావ్ , పోలీస్ యూనిట్ డాక్టర్ సరళ , వైద్యులు జి.అమర్ దీపిక (మెడికల్ డైరెక్టర్ ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్) , పి.అరవింద్ (రేడియేషన్ ఒంకలోజిస్ట్) , శైలజ (గైనకాలజిస్ట్) , రితిక (డి.ఎమ్.ఓ ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్), డాక్టర్ రవీంద్రనాథ్ సూరి (సీనియర్ డాక్టర్ ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్ ) , మధు (స్క్రీనింగ్ క్యాంపు కోఆర్డినేటర్) , నిజామాబాద్, ఆర్మూర్ , బోధన్ పోలీస్ స్టేషన్ మహిళా సిబ్బంది , పోలీస్ కార్యాలయం, రేంజ్ కార్యాలయం మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి సమాజంలో సంపద కన్నా ఆరోగ్యమే ముఖ్యం

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.

ఆరోగ్య అవగాహన వారోత్సవాలలో సురక్షిత మాతృత్వ దినోత్సవం.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సరైన వైద్య సేవలు పొందాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మార్చి 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవాలలో భాగంగా బుధవారం ఆరోగ్య శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖల అధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో ఏర్పాటు చేసిన సురక్షిత మాతృత్వ దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పూర్వకాలంలో శారీరక వ్యాయామం ఉండేదని, కానీ మారుతున్న అలవాట్లకు అనుగుణంగా శారీరక వ్యాయామం తగ్గిందని, దీనికి తోడు మానసిక ఒత్తిడి ప్రతి ఒక్కరిలో పెరగడంతో చిన్న వయస్సులోనే వాధ్యులబారిన పడటం జరుగుచున్నదని అన్నారు. నేటి సమాజంలో సంపద కన్నా ఆరోగ్యమే ముఖ్యమని, ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు, సరైన పోషకాహారం తీసుకుంటూ ఆశ వర్కర్ల సహాయంతో మెరుగైన వైద్య సేవలు పొందాలని, ప్రభుత్వ ఆసుపత్రిలలో జరుగుతున్న ప్రసవాలు రంగారెడ్డి జిల్లాలో 57 శాతం ఉందని తెలిపారు. ఎక్కువ మొత్తంలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, శిశు మరణాల రేటును పూర్తిగా తగ్గించాలని వైద్య అధికారులకు సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఒక మహిళకు గర్భ నిర్ధారణ అయిన నాటి నుండి ప్రసవం అయ్యే వరకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్ర, జిల్లాలోనే కాకుండా గ్రామీణ ప్రాంతాలతో కూడా ప్రబలుతున్న డ్రగ్స్ సంస్కృతిని గురించి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలకు, ఏఎన్ఎంలకు సూచించారు. అనంతరం ఎలిమినేడు ప్రాథమిక కేంద్రంలో హెచ్.పి.వి వ్యాక్సిన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి వాక్సిన్ వేసుకున్న వారికి సర్టిఫికేట్ అందచేశారు. ఈ వ్యాక్సిన్ వల్ల మహిళల్లో సాధారణంగా వచ్చే గర్భాశయ ముఖ క్యాన్సర్ నుండి నివారించడానికి వాడతారని తెలిపారు హెచ్.పి.వి అనే వైరస్ వల్ల వచ్చే ఇతర క్యాన్సర్లను తగ్గిస్తుందని, ముఖ్యంగా మహిళలు ఆరోగ్యాన్ని రక్షిస్తుందని, 9 నుండి 14 సంవత్సరాల బాలికలకు అత్యంత మంచిదని తెలిపారు. ఈ టీకా పూర్తిగా సురక్షితమైనదని, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదించినదని, జిల్లా వైద్యం, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉందని తల్లిదండ్రులు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో జరుగుతున్న ప్రసూతి సేవలు ప్రసవానంతర సేవలు సంపూర్ణంగా అందిస్తున్నామని, జిల్లాలో మాతృ మరణాలు సంఖ్య గణనీయంగా తగ్గిందని, హెచ్.పి.వి హ్యూమన్ పాపిలోమా వైరస్ అనే వ్యాక్సిన్ రంగారెడ్డి జిల్లాలో 22 సెంటర్లలో ప్రారంభించినట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి రంగారెడ్డి జిల్లా డాక్టర్ లలితా దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదమ్మ, పిడి డి ఆర్ డి ఓ, సీడీపీఓ శ్రీలత, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాధిక, డాక్టర్ పూనం, డిప్యూటీ డి ఎం హె చ్ ఓ డాక్టర్ లక్ష్మీప్రసన్న, వైద్యాధికారులు డాక్టర్ మోహన్, డాక్టర్ రాజలక్ష్మి, డాక్టర్ సంతోషి డెమో శ్రీనివాసులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగురాలైన దళిత మహిళ పండ్ల కొట్టును దౌర్జన్యంగా ఖాళీ చేయించిన యజమాని





4 లక్షల రూపాయలు నష్టం చేసారంటూ బాధితురాలి ఆవేదన

ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయని బెదిరింపులు.

న్యాయం చేయాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు

తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన జాతీయ దళిత సంఘం ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు, ఏజెన్సీ ఏరియా గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంటే కేశవ్ గౌడ్..

**విజేత, సత్తుపల్లి :** వేంసూరు మండలం మర్లపాడుకు చెందిన దివ్యంగురాలైన దళిత మహిళ తుంగా విజయలక్ష్మి భర్త లక్ష్మయ్య అనే దివ్యాంగ మహిళ కుటుంబపోషణ నిమిత్తం మర్లపాడు గ్రామ సెంటర్ లో గత 7సంవత్సరాలనుండి మహంకాళి జగన్నాథంకి చెందిన ఖాళీ స్థలాన్నినెలకురూ.7000లకు అద్దెకు తీసుకొని ఫ్రూట్స్, జ్యూస్ మరియు కిరాణా షాప్ పెట్టుకొని కుటుంబాన్ని పోషించుకుంటూ ఇద్దరుసంతానంతోజీవిస్తున్నారు.అడ్వాన్స్ గా రూ.60.000 లు ఇచ్చి రెంటల్ అగ్రిమెంట్ రాసుకుని అప్పటి నుంచి ఆమెఆస్థలంలో వ్యాపారం చేసుకుంటూజీవిస్తున్నారు.ఈ క్రమంలో స్థల యజమాని అయిన మహంకాళీ జగన్నాథం ఒక రోజు షాప్ దగ్గరికి వచ్చి ఈ నెల నుంచి రూ18000 లు పెంచుతున్నాను అద్దె ఇవ్వాలి అని అన్నారు అని దీంతో ఆమె అదేంటండి ఒకే సారి ఇంత అద్దె పెంచితే మేమెలా భరించాలి? ఎలా బ్రతకాలి?అని అడగటం జరిగింది. ఈ క్రమంలో మీరు తొందరగా ఖాళీచేస్తే ఇతరులు షాప్ పెట్టుకుంటారంట రూ.20000లు అద్దె ఇస్తాను అంటున్నారు. మీరు ఖాళీ చేయండి అని అన్నారు.ఆమె ఇదే విషయమై కుటుంబ సభ్యులతో తర్జన భర్జన పడుతున్న క్రమంలో జగన్నాథం అల్లుడైన ఆంధ్రా ప్రాంతానికి చెందిన కొరిపల్లి నాగ సుబ్బారావు ముందస్తు సమాచారం మాకు ఇవ్వకుండా దౌర్జన్యంగా మా షాప్ లోకి వచ్చి షాప్ లోని ఫ్రూట్స్, మిక్సీజార్లు, రోడ్ మీదకి పారవేయటం జరిగింది. ఫ్రిడ్జ్, కాటాలు,విద్యుత్ మీటర్ ధ్వంసం చేశారు. కౌంటర్ లో ఉన్నా రూ.25000 లు కూడా తీసుకున్నారు. కౌంటర్ తాళాలుకూడాదౌర్జన్యంగాలాక్కుపోయారు.ఇదే విషయం పై వేంసూరు పోలీస్ వారికి సదరు జగన్నాథం పై కంప్లైయింట్ చేయగాపట్టించుకోలేదు.పెద్దమనుషుల్లో మాట్లాడుకోమన్నారు. వెళ్లి స్థానిక నాయకుడు చెన్నకేశవ రెడ్డి దగ్గరికి వెళ్లి విషయం చెప్పగా నేను మాట్లాడుతాను అయితే నేను మాట్లాడి సెట్ చేస్తా లక్ష రూపాయలు ఖర్చు అవుతుంది అని అన్నారు. మేము అది నమ్మి సిఎన్ఆర్ హోటల్ యజమాని అయిన భీమిరెడ్డి చెన్నకేశవరెడ్డి కి ఒక లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది. 30 వేల రూపాయలు ఫోన్ పే చేసాము మిగతావి బై హ్యాండ్ 70000 రుపాయలు ఇచ్చాము అయినా పని చేయలేదు మరల ఎప్పటిలాగే మహంకాళి జగన్నాథం మమ్మల్ని ఇబ్బంది పెడుతుండటంతో భీమిరెడ్డి చెన్న కేశవరెడ్డి ని నిలదీసి అడుగగా మీకు చేతనైనది చేసుకోండి మా వెనుక ఎమ్మెల్యే ఉన్నారుఅనిఅన్నారు. ఆదివారంఅనగాది. 05/04/2026 అర్ధరాత్రి వివాదాస్పద స్థలంలో ఉన్న బడ్డీ కొట్టు 50000 రూపాయల విలువ చేసే ఫ్రూట్స్ ,ట్రేలు మరియు ఫ్రిడ్జ్ లు అన్నిటినీ ధ్వంసం చేసి బడ్డీ ని దూరంగా నెట్టి వేశారు.అక్కడే చిప్స్ అడ్డంగాపోసారు.ఉదయాన్నే చూసి పోలీస్ స్టేషన్ లో కంప్లెయింట్ ఇవ్వగా ఇది సివిల్ మ్యాటర్ మాకు సంబంధం లేదు అని ఫిర్యాదు తీసుకోలేదు అని సత్తుపల్లి పట్టణంలో జాతీయ దళిత సంఘం ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు, ఏజెన్సీ ఏరియా గౌడ హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు కంటే కేశవ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధితురాలు వాపోయారు.వారు చేసిన ఈ విధ్వంసకర సంఘటనలో దివ్యాంగురాలినైన నాకు సుమారు 4 లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగింది దీనిపై ఉన్నతాధికారులు కలెక్టర్ ఖమ్మం, కమీషనర్ ఆఫ్ పోలీస్ ఖమ్మంవారు చర్యలుతీసుకోవాల్సిందిగా, మాకున్యాయం చేయాలని కోరుతున్నాము అని అన్నారు.

# భారత్ గ్యాస్ ఏజెన్సీలో గ్యాస్ డెలివరీ వర్కర్లకు జీతాలు ఇవ్వాలి

**తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్.**




**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నంలోని భవాని భారత్ గ్యాస్ ఏజెన్సీలో పనిచేస్తున్న ఎల్పిజి గ్యాస్ డెలివరీ వర్కర్లకు జీతాలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్ వసతి కల్పించాలని తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఎల్పిజి డెలివరీ కార్మికులకు జీతాలు చెల్లించాలని కోరుతూ ఇబ్రహీంపట్నంలోని భవాని భారత్ గ్యాస్ ఏజెన్సీ ముందు నిరసన చేశారు. ముందుగా ఆయన భారత్ భవాని గ్యాస్ యాజమాన్యానికి జీతాలు ఇవ్వాలని , ఇతర వసతులు కల్పించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. అనంతరం జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... గత 15 సంవత్సరాలుగా గ్యాస్ డెలివరీ కార్మికులుగా పనిచేస్తున్న 9 మంది కార్మికులకు జీతాలు పూర్తిగా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా వినియోగదారుల వద్ద కార్మికులను అడుక్కోవాలని యాజమాన్యం బెదిరిస్తున్నట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం ప్రతి కార్మికునికి జీతాలు ఇవ్వాలని ఈఎస్ఐ, పిఎఫ్ వసతి కల్పించాలని గోదాముల వద్ద రెస్టు రూమ్ కల్పించాలని ఇవేవీ నియమనిబంధనలు పాటించుకోవాడం లేదని యాజమాన్యంపై ఆయన ఆరోపించారు. కార్మికులకు కనీసం అపాయింట్మెంట్ లెటర్స్, ఐడి కార్డులు కూడా ఇవ్వడం లేదని వారికి భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ సరఫరాపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో కార్మికులకు పూర్తిగా భద్రత కరువైందని రోజురోజుకు రౌడీషీటర్లు రాజకీయ నాయకులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవాని భారత్ గ్యాస్ యాజమాన్యం కార్మికులకు జీతాలు చెల్లించని పక్షంలో తాము రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. సలహాదారు చామకూర రాజు మాట్లాడుతూ.. కార్మిక చట్టం నిబంధనల ప్రకారం ప్రతి గ్యాస్ ఏజెన్సీ అటెండెన్స్ రిజిస్టర్, తదితర రికార్డులు నిర్వహించాలని భవాని గ్యాస్ యాజమాన్యం రికార్డుల నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేసిందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గడ్డం సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పైసా నర్సింగరావు, రంగారెడ్డి జిల్లా నాయకులు రాజు, భాస్కర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

**మహబూబాబాద్ జిల్లా రీజినల్ కో ఆర్డినేటర్ పి.రత్నకుమారి**

**తెలంగాణ గిరిజన గురుకుల డిగ్రీ బాలురు కళాశాలలో ఘనంగా ఫేర్ వెల్ డే వేడుకలు**



**విజేత మరిపెడ :** ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలంటే సాధించాలనే తపన, సరైన లక్ష్యం, పట్టుదలతో ముందుకు సాగాలని జిల్లా రీజినల్ కో ఆర్డినేటర్ పి.రత్నకుమారి అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ శివారులోని తెలంగాణ గిరిజన గురుకుల డిగ్రీ బాలురు కళాశాలలో ఫేర్ వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు రీజినల్ కో ఆర్డినేటర్ పి.రత్నకుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థులకు మొదటి,ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఫేర్ వెల్ పార్టీ ఇచ్చిన సందర్భంగా విద్యార్థులు తమ అనుభవాలు పంచుకున్నారు. అనంతరం ఆర్ సిఓ రత్న కుమారి మాట్లాడుతూ ఉన్నతమైన లక్ష్యాలు ఏర్పరచుకుని,లక్ష్యాల సాధన కోసం ఇష్టపూర్వకంగా పనిచేస్తూ ముందుకు సాగినప్పుడు జీవితాంతం సంతోషకరంగా జీవన ప్రయాణం కొనసాగుతుందని సూచించారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎప్పటికప్పుడు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని అన్నారు.విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో బాగా చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు.కళాశాలలో ఉండే అన్ని వసతులు సద్వినియోగం చేసుకోవాలని జూనియర్లకు సూచించారు.విద్యార్థులు పాటలు,డాన్స్ ప్రదర్శనలతో అలరించారు.పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులను అభినందించి మెడల్స్,సర్టిఫికెట్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉమా రాణి,వైస్ ప్రిన్సిపాల్ విజయశాంతి,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శిశు గృహం ద్వారా రెండవ ఆడ శిశువు దత్తత చట్టబద్ధ దత్తతను ప్రోత్సహించాలి

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**



**విజేత,భీమవరం :** పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం కేంద్రంగా శిశు గృహం ఏర్పాటు చేసిన అనంతరం ప్రత్యేక దత్తత విభాగం ద్వారా రెండవ ఆడ శిశువును జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా దత్తత ఇవ్వడం జరిగింది.స్థానిక కలెక్టర్ బంగ్లాలో నిర్వహించిన కార్యక్రమంలో శిశు గృహంలో ఆశ్రయం పొందుతున్న 9 నెలల ఆడ శిశువును విజయవాడకు చెందిన దంపతులు బుధవారం చట్టబద్ధంగా దత్తత తీసుకున్నారు. ఈ దంపతులు 2022 సంవత్సరంలో సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ పోర్టల్లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోగా, 2026 మార్చి 6న దత్తత ప్రక్రియకు రిజర్వేషన్ పొందారు. ఇద్దరూ ఉద్యోగులు అయిన ఈ దంపతులు శిశువును దత్తత తీసుకోవడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ దత్తత తీసుకున్న పిల్లలను కన్నబిడ్డలుగా భావించి ప్రేమతో పెంచాలని, వారికి మంచి విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు అందేలా చూసుకోవాలని దంపతులకు సూచించారు. శిశు గృహం ద్వారా సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ పోర్టల్లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని పిల్లలు లేని దంపతులు చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని సూచించారు. దేశవ్యాప్తంగా దత్తత ప్రక్రియ సమర్థవంతంగా అమలవుతోందని, ఈ విధానం ద్వారా అనాథ పిల్లలకు సురక్షితమైన కుటుంబ వాతావరణం లభిస్తుందని, వారికి ఉజ్వల భవిష్యత్తు కల్పించవచ్చని తెలిపారు. ఇటీవల చట్టవ్యతిరేకంగా పిల్లలను కొనుగోలు చేయడం, అమ్మడం వంటి సంఘటనలు చోటుచేసు కుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, ఇటువంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ చట్టబద్ధమైన దత్తత విధానాన్ని మాత్రమే అనుసరించాలని కోరారు. దత్తత అనంతరం పిల్లల యోగక్షేమాలను తెలుసుకునేందుకు పోస్ట్ అడాప్షన్ ఫాలో-అప్ ప్రక్రియను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, ఫాలో-అప్ నివేదికలను సంబంధిత కేరింగ్స్ పోర్టల్లో అప్లోడ్ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.శ్రీలక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆర్.రాజేష్, శిశు గృహ మేనేజర్ స్వాతి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఏలేశ్వరం పట్టణ పరిసర ప్రజలకు ఫ్రీజర్ ను బహుకరించిన వైసిపి నేత బదిరెడ్డి గోవింద్



**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి:** నగర పంచాయతీలో స్మశాన వాటికకు స్వర్గీయ బదిరెడ్డి వెంకన్న దొర జ్ఞాపకార్థం వైసీపీ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి గోవింద్ ఆయన కుటుంబ సభ్యులు తమ సొంత నిధులతో బుధవారం ఫ్రీజర్ను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు చేతుల మీదుగా ఫ్రీజర్ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ సమాజ సేవలో బదిరెడ్డి గోవింద్ బాబు ముందుండి పనిచేయడం అభినందనీయమని కొనియాడారు.ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.ఈ సందర్భంగా బదిరెడ్డి గోవింద్ బాబు మాట్లాడుతూ ఏలేశ్వరం మండలంలో పేద ప్రజలకు ఫ్రీజర్ సదుపాయం లేకపోవడం వల్ల అంత్యక్రియల సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని గుర్తించి,వారి కష్టాలను దృష్టిలో పెట్టుకుని తమ సొంత నిధులతో ఫ్రీజర్ తయారు చేయించడం జరిగిందని తెలిపారు.అలాగే ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీ భవనం నిర్మాణానికి దాతలు సహకరించాలని కోరారు.కైలాస ధామ నిర్వాహకుడు మాట్లాడుతూ ఫ్రీజర్ అందుబాటులో లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు సుదూర ప్రాంతాల నుండి ఫ్రీజర్ తీసుకుని రావడానికి చాలా ఇబ్బంది పడే వారిని,వారు కష్టాలను గుర్తించి ఫ్రీజర్ బహూరించిన గోవింద్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బదిరెడ్డి వెంకన్నబాబు,సామంతుల సూర్యకుమార్,కోరాడ ప్రసాద్, దళే కిషోర్ ,శేఖర్, ప్రగల్లపాటి కామేష్,వేధిక సురేష్, పిరాట్ల సాయి విసు,దేగల చంద్రమౌళి,దేగల రమణ,భీశెట్టి రాజా,దత్తి రాజా,సఖిరెడ్డి బుజ్జి,ఆకుల గంగరాజు,గొల్లపల్లి కాశి,జువ్విన వీర్రాజు ,మధు,సిరిపురపు రాజేష్,రాచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ కలుపు మొక్కల నిర్మూలన విజేత తాండూరు






విదేశీ కలుపు మొక్కలపై అవగాహన మరియు గుర్తింపు కార్యక్రమం రాష్ట్ర అటవీ శాఖ సహకారంతో ఈకో ఫాన్ సొసైటీ మైల్వార్, బహదుపూర్, బహదుర్పూర్ తండా, కుప్పంకోటే మరియు కాసింపూర్ గ్రామాలలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీమతి స్నేహ, బీట్ ఆఫీసర్ మల్లప్ప, ఈకో ఫాన్ సొసైటీ బృందం, రాష్ట్ర ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ తలారి విక్రమ్ మరియు గ్రామ సర్పంచులు --- ఖలేద్, కుర్వ తిమ్మన్న, ప్రకాశ్ రాథోడ్, నవనీత చంద్రశేఖర్, రాఘవేందర్ గారు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు, రైతులు, యువత మరియు మహిళలు కలిసి ఆక్రమణ కలుపు మొక్కలను గుర్తించి, వాటిని తొలగించే కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. తొలగించిన కలుపు మొక్కలను చేతుల్లో పట్టుకుని సామూహిక చైతన్యాన్ని ప్రదర్శించారు. వర్ష కాలంలో శ్రమదానం ద్వారా ఈ కలుపు మొక్కలను సురక్షితంగా నిర్మూలించేందుకు ప్రతిజ్ఞ చేశారు. మెట్టు సాయి సంపత్ మాట్లాడుతూ ఈ ఆక్రమణ కలుపు మొక్కలు వ్యవసాయం, నేల ఆరోగ్యం, నీటి వనరులు మరియు జీవ వైవిధ్యంపై కలిగించే దుష్ప్రభావాలను వివరించారు మరియు సమాజం భాగస్వామ్యంతో చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు మరియు స్థిరమైన జీవన విధానాలకు ఒక ముఖ్యమైన ముందడుగు.

# అల్లు అర్జున్ అభిమానుల రక్తాదానం



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జన్మదినం సందర్భంగా అయన అభిమానులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అంజి యాదవ్ పిలుపుమేరకు అల్లు అర్జున్ ఫ్యాన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండల సురేష్ ఆధ్వర్యంలో ఉదయం 7:00 గంటలకు గణపతి ఆలయంలో అల్లుఅర్జున్, వారి కుటుంబ సభ్యుల మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిజామాబాద్ బ్లడ్ సెంటర్లో బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి, 20 కార్పొరేటర్ న్యాలం రాజు ముఖ్య అతిథులుగా అభిమానులు రక్తదానం చేశారు. సాయంత్రం 7గంటలకు గంగస్థాన్ లోని స్నేహ సొసైటీలో సుమారు 100 మంది మానసిక వికలాంగుల పిల్లలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఎజూజ వ్యాక్సిన్ సుమారు 9 నుండి 14 సంవత్సరాల ఆడపిల్లలకు వేసుకోవాలని వ్యాక్సిన్ పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండల సురేష్, నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, సెక్రటరీ గోపి, సూర్య, జాయింట్ సెక్రెటరీ కార్తీక్ బబ్లు, బన్నీ సాయి, నితీష్ అభిమానులు విగ్నేష్, బబ్లు అభిమానులు పాల్గొన్నారు.

# కంగ్టి మండలంలో కరెంట్, తాగునీటి సమస్యలపై సమీక్షా సమావేశం



**విజేత ,కంగ్టి :** కంగ్టి మండల ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు నారాయణఖేడ్ శాసన సభ్యులు డా. పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశం గురువారం (09-04-2026) ఉదయం 11 గంటలకు కంగ్టి లోని బస్వాప్రదీప్ ఫంక్షన్ హాల్లో జరగనుంది. మండలంలో నెలకొన్న కరెంట్ మరియు తాగునీటి సమస్యలపై సంబంధిత అధికారులతో కలిసి ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవడం, సమస్యలకు తక్షణ పరిష్కార మార్గాలు కనుగొనడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యం. గ్రామాల నుంచి వచ్చే ఫిర్యాదులు, సూచనలు కూడా ఈ సందర్భంగా పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజలు, సర్పంచ్లు, అధికారులు, పార్టీ కార్యకర్తలు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, అలాగే పాత్రికేయ మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు కోరారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఈ సమావేశం ఒక వేదికగా ఉపయోగపడుతుందని, అందరూ తప్పనిసరిగా పాల్గొని తమ సమస్యలను తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఉద్యోగులారా పోరాటాలకు సిద్ధం కండి

**ప్రజా ప్రభుత్వం లో ఉద్యోగులు లేరా**

**సిపిఎస్ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్**



**విజేత ములుగు:** తెలంగాణా ప్రభుత్వ ఉద్యోగులు పోరాటాలకు సిద్ధం కావాలి అని సిపిఎస్ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్ పిలుపునిచ్చారు ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ ఆవరణలో భోజన విరామ సమయంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాది ప్రజా ప్రభుత్వం అని ప్రభుత్వం చెప్పుకుంటుందని మరి ఆ ప్రజలలో ప్రభుత్వ ఉద్యోగులు లేరా అని ఆయన అన్నారు. సిపిఎస్ రద్దు అంశం పరిశీలించడం లేదని, ఇప్పటికీ 5 డి ఎ లు పెండింగ్ లో ఉంచడం, 2023 జులై నుండి అమలు కావలసిన పిఆర్సి నివేదికను కూడా ప్రభుత్వం తెప్పించుకోక పోవడం, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించకపోవడం, 317 జీవో బాధితులను సొంత ప్రాంతాలకు పంపకపోవడం, వేలాది మంది ఉద్యోగుల బిల్లులను పెండింగ్ లో పెట్టడం వంటి విషయాల వల్ల ప్రభుత్వ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని అయన ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయపరమైన డిమాండ్ల సాధనకై పోరాటానికి ఉద్యోగులు సిద్ధం అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగుల సంఘం సెక్రటరీ నరేష్, అసోసియేట్ ప్రెసిడెంట్లు వినాయక్, మహి పవన్, సిపిఎస్ ఉద్యోగులు ఇందిరా ప్రియదర్శిని, జయ, పత్తిరి శ్రీధర్, సూరయ్య, నరహరి,ఎం.రాము, బోడ కుమారస్వామి, గుణ తేజస్విని, బాలాజీ, పి వెంకటేష్, విద్యాధర్, అరుణ, తదితరులు పాల్గొన్నారు

# పాల డైరీలో బూజు మిఠాయిలు






**విజేత కరీంనగర్ టౌన్ :** కరీంనగర్ మంకమ్మ తోటలోని డైరీ బ్రాంచ్ ఏర్పాటుచేసిన పాల కేంద్రంలో డైరీ వారు తయారుచేసిన బూజు పట్టిన పాల పదార్థాలు అమ్ముతున్నారు ఇలా ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని అక్కడి ప్రజలు వాపోతున్నారు పాల డైరీ తయారు చేసిన వస్తువులు ఏమి తినకూడదని డైరీ పాలు పెరుగు కూడా వాడితే ప్రమాదం ఉందని ప్రజలు వాపోతున్నారు ప్రభుత్వం చర్య తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు లేదా ప్రజల జీవితాలు అయోమయం అవుతాయని ఇట్టి పాల డైరీ పై ప్రభుత్వం ఎంక్వైరీ వేయాలని డిమాండ్ చేస్తున్నారు

# యస్టీటి ఉపాధ్యాయుల మండల ఫోరం ఎన్నిక



**విజేత మరిపెడ :** యస్టీటి ఉపాధ్యాయుల మరిపెడ మండల ఫోరం ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షులు పెనుగొండ ప్రవీణ్ కుమార్ తెలిపారు.యస్టీటి ఫోరం మరిపెడ మండల అధ్యక్షుడిగా గండి కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా మాలోత్ భరత్, కోశాధికారిగా తల్లాడ శ్యామ్,గౌరవ అధ్యక్షులు గా జి.వెంకన్న,జి.మంగిలాల్ ఉపాధ్యక్షులుగా యం.లింగయ్య,యం.చంద్రశేఖర్,కె.యాకయ్య,మహిళా కార్యదర్శులుగా యస్,రజిత, జి.శోభారాణి, సంయుక్త కార్యదర్శులుగా బి.విజయ్ కిరణ్,జె.వినోద్ కుమార్,జిల్లా కౌన్సిలర్ లుగా పి.యాదగిరి,డి.లింగయ్య,వి.సాంబశివరావు,పి.వీరన్న,సోషల్ మీడియా కన్వీనర్ గా వి.రాజశేఖర్ ఎన్నికైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యస్టీటి ఉపాధ్యాయుల హక్కుల కోసం అవిశ్రాంతంగా పని చేయాలని అన్నారు.యస్టీటి లో పై వివక్ష రూపు మాపే వరకు కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు.రాబోయే ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలలో యస్టీటి లకు ఓటు హక్కు కల్పించాలని అన్నారు.

# పూలే, అంబేద్కర్ జయంతి వేడుకల కోసం సింగరేణి జిఎం సన్నాహక సమావేశం



**విజేత, సత్తుపల్లి :** సింగరేణి సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ అధ్యక్షతన జిఎం కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే మరియు డా. బి.ఆర్. అంబేద్కర్ ల జయంతి వేడుకల నిర్వహణపై సన్నాహక సమావేశం జరిగింది. ఈ మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు జీఎం చింతల శ్రీనివాస్ .వేడుకల పర్యవేక్షణ కోసం సంబంధిత లైజన్ ఆఫీసర్లు మరియు యూనియన్ ప్రతినిధులతో కూడిన ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఎస్ఓ టు జీఎం బొల్లం శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ కె. సోమశేఖర రావు, ఎస్ఈ (సివిల్) ఏ. రవి కుమార్, బీసీ లైజన్ ఆఫీసర్ బుడగం రామకృష్ణ, సంక్షేమ అధికారులు, ఎస్సీ/ఎస్టీ లైజన్ ఆఫీసర్లు, ఇతర అధికారులు మరియు యూనియన్ ప్రతినిధులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్ణయించారు.

# ఈత కోసం వెళ్లి శవమై తేలాడు



**విజేత కరీంనగర్ టౌన్ :** మార్కండేయ నగర్ కరీంనగర్ కు చెందిన గాలి మధు 26 సంవత్సరాలు ఎండ తీవ్రతకు తట్టుకోలేక మానేరు డ్యామ్ లో ఈత కోసమని వెళ్లిన 26 సంవత్సరాల అబ్బాయి మధ్యాహ్నం రెండు నుంచి రెండు గంటల 30 నిమిషాల మధ్య వ్యవధిలో ఈత కోసమే వెళ్లి దుర్మరణం పాలయ్యాడు తల్లిదండ్రులు కుమారస్వామి కవిత వారికి సంతానం ఒక్కడే చిన్నప్పుడే ఒక కుమారుని పోగొట్టుకున్న తల్లిదండ్రులు ఇప్పుడు 26 సంవత్సరాల కొడుకును కూడా మరోసారి పోగొట్టుకొని తీవ్ర దుఃఖం లో మునిగిపోయారు చిన్నప్పుడు ఒక కొడుకును మరియు 26 సంవత్సరాల మరో కొడుకును పోగొట్టుకున్న తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని సాయం కోరుతున్నారు డెడ్ బాడీని హుటాహుటిన పోస్టుమార్టం కోసం కరీంనగర్ లోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

# ఆపద్బాంధవుడికి కేరాఫ్ ఆదిల్

జెఎస్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా ఎం డి ఆదిల్..!

ప్రధాన కార్యదర్శి పోశాల బిక్షపతి గౌడ్

జాతీయ అధ్యక్షులు మనసాని కృష్ణారెడ్డి





**విజేత హన్మకొండ జిల్లా బ్యూరో ఛీఫ్ :** ఉమ్మడి వరంగల్ జిల్లా జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం హనుమకొండ యందు జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మనసాని కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రోజునా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లా జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం సభ్యులు విలేకరి మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని.. ఉమ్మడి వరంగల్ జిల్లా జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎండి ఆదిల్ ను జాతీయ అధ్యక్షులు మనసాని కృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, అనంతరం ,ప్రధాన కార్యదర్శి గా పోశాల బిక్షపతి గౌడను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఎం డి ఆదిల్ మాట్లాడుతూ నా పై నమ్మకం తో నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న జె ఎస్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా విలేకరి సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి జర్నలిస్ట్ మిత్రులకు ఏ ఆపద వచ్చిన ముందు ఉంటానని, అందరికీ ఆపద్బాంధవుడుగా నిలుస్తానని, అదేవిదంగా పాత్రికేయ మిత్రుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని. ప్రతి సమస్య ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

# వివాహ వేడుక పాల్గొన్న సర్పంచ్ కుంజా వినోద్



**విజేత, ములకలపల్లి :** ములకలపల్లి మండలం జగన్నాధపురం పంచాయతీ పరిధిలోని రెగులకుంట గ్రామంలో బుధవారం వివాహ జరిగింది. కొండ్రు రామజోగి - వెంకటమ్మ దంపతుల కుమార్తె రమాదేవి వివాహ వేడుకకు జగన్నాధపురం సర్పంచ్ కుంజా వినోద్ శ్రావణి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహ వేడుకలో సర్పంచ్‌తో పాటు ముత్యాలంపాడు సర్పంచ్ కల్లూరి కిషోర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మడకం చిరుమప్పకుంజ నాగేష్,కోర్స పోట్టి,పొడియం సురేష్, తదితరులు పాల్గొన్నారు

# నిజాంసాగర్ మండలంలో నూతన గ్రామపంచాయతీ

రిబ్బన్ కట్ చేసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు





**విజేత నిజాంసాగర్ ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని బంజపల్లి, సుల్తాన్ నగర్, బ్రాహ్మణపల్లి గ్రామాలకు చెందిన నూతన గ్రామపంచాయతీ భవనాలను ఈరోజు జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు , కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ప్రారంభానికి ముందు పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధికి గ్రామపంచాయతీలు పునాది స్తంభాలవని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఈ భవనాలు కీలకం, ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అన్ని వసతులతో అభివృద్ధి చేయడంలో కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక మెంగారం శ్రీనివాస్ ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కమలాపూర్ మండల బిజెవైయం అధ్యక్షుడిగా రావుల ఆకాష్ ఏకగ్రీవ ఎన్నిక



**విజేత,కమలాపూర్ :** కమలాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన బిజెవైయం మండల కమిటీ లో మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన రావుల ఆకాష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆకాష్ మాట్లాడుతూ నా మీద ఉన్న నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చిన జిల్లా నాయకులకు మరియు మండల నాయకులకు నాకు సహకరించిన నా తోటి కార్యకర్తలకు నా గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటు నేను నమ్ముకున్న నా పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తానని నేను పొందిన నా పదవికి తగిన న్యాయం చేస్తానని రావుల ఆకాష్ ఈ ప్రకటనలో తెలపడం జరిగింది..

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం సత్తుపల్లి/వేంసూరు రైతులకు ఊరట



కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు.





**విజేత, సత్తుపల్లి :** రైతులకు మేలు చేకూర్చే దిశగా సత్తుపల్లి మరియు వేంసూరు మండలాల్లో పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమాలు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐకేపీ మరియు సొసైటీ సిబ్బంది సమక్షంలో జరిగాయి. సత్తుపల్లి మండలం రామనగరం, రేజర్ల గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను దోమ ఆనంద్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామనగరం సర్పంచ్ వెంకటమ్మ, సాయిలు, రాము, రేజర్ల మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్, సీనియర్ నాయకులు వెల్ది జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు. వేంసూర్ మండలం భరణిపాడు గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్పరెడ్డి, సర్పంచ్ పర్సా ప్రసాద్, మోరంపూడి రాంబాబు, మట్టా ప్రసాద్, కూరపాటి నాని, పుచ్చకాయల సోమిరెడ్డి, వెల్ది జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే వెంకటాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్పరెడ్డి, జంగా శ్రీనివాస్ రెడ్డి, పుచ్చకాయల సోమిరెడ్డి, వెల్ది జగన్మోహనరావు, గ్రామ సర్పంచ్ గొర్ల సుబ్బారెడ్డి తదితరులు హాజరయ్యారు. మర్లపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్పరెడ్డి, సర్పంచ్ ఆంద్రాయ, భీమిరెడ్డి పావని శ్రీనివాసరెడ్డి, రాఘవరెడ్డి, ఎఎంసీ డైరెక్టర్ రామకృష్ణ రెడ్డి, పుచ్చకాయల సోమిరెడ్డి, వెల్ది జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు. వేంసూర్ మండల కేంద్రంలో కూడా సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్పరెడ్డి, సర్పంచ్ ఫక్రుద్దీన్, ఎఎంసీ డైరెక్టర్ అక్బర్, లింగపాలెం సర్పంచ్ ఎర్ర రమేష్, మోరంపూడి భాస్కర్ రావు, పుల్లయ్య, చల్లగుళ్ల శ్రీను, చంటి, విశ్వేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.

# వామ్మో.. వెండి ధర రూ.6 లక్షలు దాటనుందా..? షాకింగ్ న్యూస్!


అమెరికా మార్కెట్లో మొదలైన ఈ పతనం క్రమంగా యూరప్, ఆసియా మార్కెట్లకు వ్యాపించనుందని ఆయన పేర్కొన్నారు. పెట్టుబడులను రక్షించుకునేందుకు ఇన్వెస్టర్లు తమ పోర్ట్‌ఫోలియోను సర్దుబాటు చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అ కష్టకాలంలో బంగారం, వెండితోపాటు బిట్‌కాయిన్, ఎథిరియం వంటి క్రిప్టోకరెన్సీలే.. ప్రస్తుతం మార్కెట్లో వెండికి భారీగా డిమాండ్ ఉంది. దీని ధర రోజురోజుకు భారీగా పెరుగుతోంది. ఎందుకంటే సిల్వర్‌ను ఎలక్ట్రిక్ వాహనాలు, ఇతర పరికరాల్లో వాడకం ఎక్కువగా ఉండటంతో దీని ధర మరింతగా పెరుగుతోంది. ప్రపంచ స్టాక్ మార్కెట్ చరిత్రలో కనీవిని ఎరుగని మహా పతనం ఇప్పటికే ప్రారంభమైందని ప్రపంచంలో అత్యధికంగా అమ్ముడైన పుస్తకాల్లో ఒకటైన 'రిచ్ డాడ్ పూర్ డాడ్' రచయిత, అమెరికన్ బిజినెస్‌మెన్ రాబర్ట్ కియోసాకి ఇన్వెస్టర్లను హెచ్చరించారు. ఆర్థిక సంక్షోభ సమయాల్లో సురక్షితమైన పెట్టుబడికి పేరున్న బంగారం, వెండి ధరలు ముమ్ముందు భారీగా పెరగనున్నాయని కియోసాకి అంటున్నారు. ప్రస్తుతం 50 డాలర్ల స్థాయిలో ఉన్న ఔన్స్ సిల్వర్.. త్వరలోనే 70 డాలర్లకు దూసుకుపోవచ్చని, వచ్చే సంవత్సరం చివరినాటికి 200 డాలర్లకు చేరుకోవచ్చని అంచనా వేశారు. ప్రస్తుతం ఢిల్లీ మార్కెట్లో కిలో వెండి రూ.1.69 లక్షలు పలుకుతోంది. కియోసాకి అంచనాల ప్రకారం.. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ వెండి 200 డాలర్లకు పెరిగితే.. దేశీయంగా కిలో వెండి రూ.6.2 లక్షలకు చేరుకునే అవకాశం ఉంది. అమెరికా మార్కెట్లో మొదలైన ఈ పతనం క్రమంగా యూరప్, ఆసియా మార్కెట్లకు వ్యాపించనుందని ఆయన పేర్కొన్నారు. పెట్టుబడులను రక్షించుకునేందుకు ఇన్వెస్టర్లు తమ పోర్ట్‌ఫోలియోను




సర్దుబాటు చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అ కష్టకాలంలో బంగారం, వెండితోపాటు బిట్‌కాయిన్, ఎథిరియం వంటి క్రిప్టోకరెన్సీలే పెట్టుబడుల విలువను పెంచగలవని ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. కృత్రిమ మేధ (ఏఐ) కంపెనీల షేర్లలో ఏర్పడిన భారీ బుడగ ఎప్పుడైనా పేలవచ్చన్న ఆందోళనలతో ప్రపంచ ఈక్విటీ మార్కెట్లు ఇప్పటికే ఒత్తిడికి లోనవుతున్నాయని కియోసాకి పేర్కొన్నారు. ఇందుకు తోడు ఏఐ టెక్నాలజీ దెబ్బకు ఉద్యోగాల ఊచకోత కూడా ఇప్పటికే మొదలైందని, రాబోయే సంవత్సరాల్లో ఇది తారాస్థాయికి చేరుకునే అవకాశం ఉందని పలువురు విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. లక్షల్లో ఉద్యోగాలు హరించుకుపోతే.. రియల్ ఎస్టేట్ మార్కెట్ కూడా కుప్పకూలుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

# సేంద్రీయ వ్యవసాయం నుండి సౌరశక్తి వరకు..

# పతంజలి పర్యావరణాన్ని ఎలా కాపాడుతోంది?




పతంజలి ఆయుర్వేద్ సంస్థ సేంద్రీయ వ్యవసాయం, సౌరశక్తి, వ్యర్థాల నిర్వహణ ద్వారా పర్యావరణ పరిరక్షణకు చురుకుగా పనిచేస్తోందని పతంజలి ఆయుర్వేద్ పేర్కొంది. సేంద్రీయ ఎరువులను అభివృద్ధి చేయడం, సౌరశక్తిని ప్రోత్సహించడం, వ్యర్థాలను కంపోస్ట్ చేయడంలో కంపెనీ చురుకుగా పాల్గొంటుంది. పతంజలి ఆయుర్వేద్ తన పర్యావరణ కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణకు గణనీయమైన కృషి చేస్తోందని పేర్కొంది. స్వామి రామ్‌దేవ్ నాయకత్వంలో కంపెనీ ఆయుర్వేద ఉత్పత్తులను ప్రోత్సహించడమే కాకుండా స్థిరమైన వ్యవసాయం, పునరుత్పాదక శక్తి, వ్యర్థాల నిర్వహణ వంటి రంగాలలో అనేక కొత్త చర్యలు తీసుకుందని పతంజలి పేర్కొంది. ఈ కార్యక్రమాలు పర్యావరణంపై సానుకూల ప్రభావాన్ని చూపడం, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

**సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం:**

సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి పతంజలి కంపెనీ అనేక చర్యలు తీసుకుందని చెప్పారు. పతంజలి ఆర్గానిక్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ద్వారా కంపెనీ రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించే సేంద్రీయ ఎరువులు, సేంద్రీయ పురుగుమందులను అభివృద్ధి చేసింది. ఈ ఉత్పత్తులు నేల సారాన్ని మెరుగుపరుస్తాయి. పంట నాణ్యతను పెంచుతాయి. ఎనిమిది రాష్ట్రాలలో 8,413 మంది రైతులకు శిక్షణ ఇచ్చింది. వారికి సేంద్రీయ వ్యవసాయాన్ని స్వీకరించడంలో సహాయపడింది. ఇది నేల, నీరు, వాయు కాలుష్యాన్ని తగ్గించింది. అలాగే జీవవైవిధ్యాన్ని కూడా ప్రోత్సహించింది.

**సౌరశక్తిలో కూడా పని చేయండి:**

పతంజలి సౌరశక్తి రంగంలో కూడా చురుగ్గా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛమైన శక్తిని ప్రోత్సహించడం ద్వారా సౌరశక్తి, ఇన్వర్టర్లు, బ్యాటరీలు వంటి ఉత్పత్తులను తమ కంపెనీ మరింత సరసమైనదిగా చేసిందని పతంజలి పేర్కొంది. ప్రతి గ్రామం, పట్టణంలో 'పతంజలి ఎనర్జీ సెంటర్లను' స్థాపించడం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఇది కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ చొరవ పర్యావరణానికి ప్రయోజనం చేకూర్చడమే కాకుండా గ్రామీణ వర్గాలకు సరసమైన విద్యుత్తును కూడా అందిస్తుంది.

**వ్యర్థాల నిర్వహణలో ఆవిష్కరణలు:**

పతంజలి విశ్వవిద్యాలయం పొడి వ్యర్థాలను కంపోస్ట్‌గా మార్చడం మరియు ఆవు పేడ నుండి యాగ పదార్థాలను తయారు చేయడం అనే ప్రత్యేకమైన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాన్ని ప్రారంభించిందని పతంజలి పేర్కొంది. ఇది పురాతన జ్ఞానం మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం యొక్క ప్రత్యేకమైన మిశ్రమం, ఇది వ్యర్థాలను తగ్గించడానికి మరియు స్థిరమైన పదార్థాలను సృష్టించడంలో సహాయపడుతుంది. ఈ చొరవ పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచడమే కాకుండా సాంస్కృతిక విలువలను కూడా ప్రోత్సహిస్తుంది. నీటి సంరక్షణ, చెట్ల పెంపకం వంటి కార్యక్రమాలకు కూడా తమ కంపెనీ ప్రాధాన్యత ఇచ్చిందని పతంజలి తెలిపింది. నీటిని ఆదా చేసే సాంకేతికతలను కంపెనీ స్వీకరించి, పెద్ద ఎత్తున చెట్ల పెంపకం ప్రచారాలను ప్రారంభించింది. పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి, వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి ఈ చర్యలు చాలా కీలకమైనవి.

# ప్రపంచంలోనే అత్యంత చౌకైన మద్యం ఇదే! ధరెంతో తెలిస్తే.. తాగకుండానే కిక్కు ఎక్కేస్తుంది!



మద్యం ధరలు పెరిగితే వినియోగదారులు ఆందోళన చెందుతారు, కానీ రూ.35కే మద్యం లభించే చోటుందని తెలిస్తే ఆశ్చర్యపోతారు. ప్రపంచంలోనే అత్యంత చౌకైన మద్యం వియత్నాంలో దొరుకుతుంది. అక్కడ కేవలం 35 రూపాయలకే మద్యం పొందవచ్చు. ఉక్రెయిన్, జాంబియా వంటి దేశాల్లో కూడా తక్కువ ధరలకే మద్యం అందుబాటులో ఉంది. నిత్యం వినియోగించే వస్తువుల ధరలు పెరిగితే అవి వాడేవారు ఆందోళన చెందుతారు, ఎందుకిలా పెంచుతున్నారంటూ ప్రభుత్వాలను ప్రశ్నిస్తారు. కానీ, ఒక్క మద్యం వినియోగదారులు మాత్రం పాపం ఎంత ధర పెరిగినా ఎలాంటి కంప్లైయింట్ చేయరు. అయితే ప్రస్తుతం మద్యం ధరలు మరీ ఎక్కువగా ఉన్నాయి. గతంలో ఫుల్లు తాగే వారు.. అధిక ధరలతో ఇప్పుడు హాఫ్‌తోనే సరిపెట్టుకుంటున్నారు. లేదా గతంలో కాస్ట్లీ మద్యం తాగిన వారు ఇప్పుడు కాస్త తక్కువ రేటు మందు తాగుతున్నారు. అలాంటి వారందరికీ ఒక సూపర్ న్యూస్ ఏంటంటే.. ఒక చోట మద్యం కేవలం రూ.35లకే లభిస్తుంది. ప్రపంచంలో అత్యంత చౌకైన మద్యం ఇదే. వియత్నాం దేశంలో ఈ చౌకైన మద్యం లభిస్తుంది. వియత్నాంలో ప్రపంచంలోనే అత్యంత చౌకైన మద్యం ఉంది, దీని ధర కేవలం 35 రూపాయలు. వియత్నాం తర్వాత అత్యంత చౌకైన ఆల్కహాల్ ఉక్రెయిన్‌లో లభిస్తుంది. ఉక్రెయిన్‌లో కేవలం 45 రూపాయలకే మద్యం దొరుకుతుంది. అదేవిధంగా ఆఫ్రికన్ దేశమైన జాంబియాలో కూడా చౌకైన ఆల్కహాల్ అందుబాటులో ఉంది, ఇక్కడ ఒక బాటిల్ ధర దాదాపు 75 రూపాయలు.

## ఈ పండు ఎక్కడ కనిపించినా వదలకండి..! ఎన్నో ఆరోగ్య సమస్యలకు ఛూమంత్రం



శీతాకాలంలో మార్కెట్‌కు అనేక రకాల పండ్లు దర్శనమిస్తాయి. అలాంటి పండ్లలో స్టార్ ఫ్రూట్ ఒకటి. దీనిని ధరేహులి (స్టార్ ఫ్రూట్), కరంబల పండు, కరాంబోలా, కర్బల, కరిమదల, కామరాద్రాక్షి, నక్షత్ర హులి వంటి పలు పేర్లతో పిలుస్తారు. ఈ పండు ఆక్సిడేసి కుటుంబానికి చెందినది. దీని శాస్త్రీయ నామం అవెర్రోవా కారాంబోలా.. సాధారణంగా శీతాకాలంలో మార్కెట్‌కు అనేక రకాల పండ్లు దర్శనమిస్తాయి. అలాంటి పండ్లలో స్టార్ ఫ్రూట్ ఒకటి. దీనిని ధరేహులి (స్టార్ ఫ్రూట్), కరంబల పండు, కరాంబోలా, కర్బల, కరిమదల, కామరాద్రాక్షి, నక్షత్ర హులి వంటి పలు పేర్లతో పిలుస్తారు. ఈ పండు ఆక్సిడేసి కుటుంబానికి చెందినది. దీని శాస్త్రీయ నామం అవెర్రోవా కారాంబోలా. మీరు స్టార్ ఫ్రూట్ చాలా సార్లు చూసి ఉంటారు. దీని రుచి కూడా అద్భుతంగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి కూడా అంతే ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ స్టార్ ఫ్రూట్ కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుందని పోషకాహార నిపుణులు అంటున్నారు. కాబట్టి ఈ పండ్లు ఆరోగ్యానికి ఎంత ప్రయోజనకరంగా ఉంటాయో, ఏ సమస్యలకు నివారిణిగా పనిచేస్తాయో ఇక్కడ తెలుసుకుందాం..

### స్టార్ ఫ్రూట్ ఆరోగ్య ప్రయోజనాలు

స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ బి6 ఉంటుంది. ఇది శరీర జీవక్రియను పెంచడంలో సహాయపడుతుంది. ఫలితంగా కేలరీలు త్వరగా కరిగిపోతాయి. కొవ్వు తగ్గుతుంది. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ సి కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. అంతే కాదు ఇది కాలానుగుణ వ్యాధుల నుంచి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి త్వరగా ఉపశమనం కలిగిస్తుంది. అదనంగా ఈ పండ్లలో ఉండే విటమిన్ సి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మం పొడిబారకుండా నిరోధిస్తుంది. సుమారు 100 గ్రాముల స్టార్ ఫ్రూట్‌లో దాదాపు 2.8 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్, ఆమ్లత్వం వల్ల కలిగే సమస్యల నుంచి ఉపశమనం అందించడం ద్వారా మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. నాడీ వ్యవస్థ కూడా మెరుగుపడుతుంది. నరాల బలహీనత తగ్గుతుంది. మెడ, భుజం నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. స్టార్‌ఫ్రూట్‌లో విటమిన్ ఎ కూడా పుష్కలంగా ఉంటుంది. రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా, ఇది కళ్ళను కూడా రక్షిస్తుంది. అంతే కాదు ఇది దృష్టిని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. ఈ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కళ్ళలో కంటిశుక్లం రాకుండా చేస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇందులో ఉండే విటమిన్ బి6 మెదడు పనితీరును పెంచి ఆరోగ్యంగా ఉంచుతుంది.

## స్టైల్?గా కనిపించేందుకు స్మార్ట్? వాచీ పెట్టుకుంటున్నారా.. ఈ విషయం తెలుసుకోండి!



ఈ రోజుల్లో స్మార్ట్‌వాచ్‌లు కేవలం సమయం చూడటానికి మాత్రమే కాదు, హార్ట్? బీట్?, నడిచే దూరం, ఒంట్లో ఖర్చయ్యే కాలరీలు, నిద్ర ట్రాకింగ్ వంటి ఆరోగ్య సమాచారాన్ని అందించి మనుషుల జీవితాల్లో ముఖ్యమైన భాగంగా మారాయి. అయితే, ఈ సాంకేతికత ఆకర్షణలో దాగి ఉన్న .. ఈ రోజుల్లో స్మార్ట్‌వాచ్‌లు కేవలం సమయం చూడటానికి మాత్రమే కాదు, హార్ట్? బీట్?, నడిచే దూరం, ఒంట్లో ఖర్చయ్యే కాలరీలు, నిద్ర ట్రాకింగ్ వంటి ఆరోగ్య సమాచారాన్ని అందించి మనుషుల జీవితాల్లో ముఖ్యమైన భాగంగా మారాయి. అయితే, ఈ సాంకేతికత ఆకర్షణలో దాగి ఉన్న కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ మన ఆరోగ్యానికి ఆటంకం కలిగించవచ్చు. ముఖ్యంగా కళ్ల ఒత్తిడి, చర్మ ఇరిటేషన్, ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు సాధారణం. స్మార్ట్? వాచీల వల్ల వచ్చే సైడ్? ఎఫెక్ట్స్? ఏంటో వాటికి తీసుకోవల్సిన జాగ్రత్తలేంటో తెలుసుకుందాం.. స్మార్ట్‌వాచ్‌ల స్క్రీన్‌లు చిన్నవి, %బాజుణ% లైట్‌లతో పని చేస్తాయి. దీర్ఘకాలం ఫిట్‌నెస్ ట్రాకింగ్, నోటిఫికేషన్లు చూస్తూ ఉండటం వల్ల కళ్లపై ఒత్తిడి పెరిగి డ్రై అయ్యి, తలనొప్పి వచ్చే అవకాశం ఉంది. ఇది డిజిటల్ ఐ స్ట్రెయిన్‌లో భాగం. ప్రతి 20 నిమిషాలకు 20 సెకన్ల పాటు 20 అడుగుల దూరాన్ని చూడటానికి 20-20-20 రూల్ పాటించాలి. బ్లూ లైట్ ఫిల్టర్ ఆప్షన్ ఆన్ చేయాలి. రాత్రి సమయంలో బ్రైట్‌నెస్ తగ్గించాలి. స్మార్ట్‌వాచ్‌ను గంటల తరబడి పెట్టుకోవడం వల్ల చర్మానికి గాలి ఆడకపోవటం, ఇరిటేషన్, ర్యాష్‌లు వచ్చే అవకాశం ఉంది. మెటల్ బ్యాండ్‌లు లేదా రబ్బర్ మెటీరియల్స్‌లోని నికెల్ వంటి మెటల్స్ అలర్జీలకు కారణమవుతాయి. దీన్ని "స్మార్ట్‌వాచ్ డెర్మటైటిస్"గా పిలుస్తారు. రాత్రిపూట వాచీ తీసి, చర్మం శ్వాస తీసుకునేలా చేయాలి. హైపోఅలర్జెనిక్ బ్యాండ్‌లు ఎంచుకోవాలి. ధరించిన చోట మెత్తని క్లాత్‌తో రోజూ క్లీన్ చేయాలి. స్మార్ట్‌వాచ్ నోటిఫికేషన్లు కాల్స్, మెసేజెస్, అలర్ట్స్ క్రమం తప్పకుండా వచ్చి, మన దృష్టిని భంగపరుస్తాయి. ఇది పని సమయంలో ప్రొడక్టివిటీ తగ్గించి, స్ట్రెస్ పెంచుతుంది. రీసెర్చ్ ప్రకారం, ఇలాంటి డిజిటల్ డిస్ట్రాక్షన్ మెదడు ఫంక్షన్‌ను ప్రభావితం చేస్తుంది. నోటిఫికేషన్లు కస్టమైజ్ చేసి, అవసరమైనవి మాత్రమే ఆన్ చేయాలి. 'డూ నాట్ డిస్టర్బ్' మోడ్ ఉపయోగించాలి. పని సమయంలో వాచ్‌ను సైలెంట్‌లో పెట్టాలి. స్మార్ట్‌వాచ్‌లు నిద్ర ట్రాకింగ్ చేస్తాయి కానీ, పెట్టుకుని నిద్రపోతే వైబ్రేషన్ అలర్ట్స్, బ్లూ లైట్ నిద్ర రిథమ్‌ను భంగపరుస్తాయి. ఇది ఇన్సామ్నియా, డే టైర్డ్‌నెస్‌కు దారితీస్తుంది. నిద్రపోయే ముందు వాచ్‌ను తీసేయాలి. స్క్రీన్ టైమ్ తగ్గించి, బెడ్‌రూమ్‌లో ఎలక్ట్రానిక్స్ వాడటం మానేయండి. స్మార్ట్‌వాచ్‌లు స్క్రీనింగ్ టూల్స్ మాత్రమే, రోగ నిర్ధారణ సాధనాలు కావు. హార్ట్ రేట్, బ్లడ్ ఆక్సిజన్ వంటి రీడింగ్స్ తప్పవచ్చు, ఇది తప్పుడు అలర్ట్స్ ఇచ్చి పానిక్ కలిగిస్తుంది. రేడియేషన్ (బ్లూటూత్, వైఫై) వల్ల తలనొప్పి, వికారం వచ్చే అవకాశం ఉంది. అలర్ట్ వచ్చినప్పుడు డాక్టర్ సలహా తీసుకోవాలి.- మెడికల్ గ్రేడ్ డివైస్‌లు మాత్రమే వాడాలి. రేడియేషన్ తగ్గడానికి బ్లూటూత్ ఆఫ్ చేయాలి. స్మార్ట్‌వాచ్‌లు మన జీవితాన్ని సులభతరం చేస్తాయి కానీ, అతి వాడకం వల్ల అనారోగ్య సమస్యలు పెరిగే అవకాశం ఉంది. ఈ సైడ్ ఎఫెక్ట్స్‌ను గుర్తించి, సరైన జాగ్రత్తలు పాటించడం వల్ల వాటి ప్రయోజనాలను పూర్తిగా పొందవచ్చు. మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంది %-% స్మార్ట్‌గా ఎంచుకోండి!

## వామ్మో.. వాటిని పచ్చిగానే తినేస్తున్నారా..? అవి పాము విషంకన్నా డేంజర్..!



కూరగాయలు, పండ్లు 'పచ్చిగా తింటేనే ఆరోగ్యం' అని చాలామంది నమ్ముతారు. అని ఎంతమంది చెబుతారో కానీ ఒక్కోసారి ఆ పచ్చటి పండ్లూ కూరగాయలూ పాము కాటు కంటే వేగంగా ప్రాణం తీసేస్తాయని తెలుసా? కానీ కొన్ని పండ్లు, కూరగాయల్లో సహజంగానే శరీరానికి హానికరమైన .. కూరగాయలు, పండ్లు 'పచ్చిగా తింటేనే ఆరోగ్యం' అని చాలామంది నమ్ముతారు. అని ఎంతమంది చెబుతారో%ౌ% కానీ ఒక్కోసారి ఆ పచ్చటి పండ్లూ కూరగాయలూ పాము కాటు కంటే వేగంగా ప్రాణం తీసేస్తాయని తెలుసా? కానీ కొన్ని పండ్లు, కూరగాయల్లో సహజంగానే శరీరానికి హానికరమైన టాక్సిన్స్ ఉంటాయి. వీటిని పచ్చిగా తింటే జీర్ణవ్యవస్థ దెబ్బతినడం, విషప్రయోగం, కిడ్నీ సమస్యలు, రక్తహీనత, గుండె సమస్యలు కూడా రావచ్చు. పాము విషం కంటే కూడా కొన్ని ఆహారపదార్థాల్లో ఎక్కువ విషపూరితమైన టాక్సిన్స్? ఉంటాయంటున్నారు నిపుణులు. ఇంట్లో రోజూ వాడే కొన్ని ఆహారాల్లో సహజంగానే సయానైడ్, సోలనైన్, లెక్టిన్ వంటి ఘోరమైన విషాలు దాగుంటాయి. ఏ పండ్లు, కూరగాయలను పచ్చిగా తినకూడదో తెలుసుకుందాం.. చిన్న అరటిపండ్లు పూర్తిగా పండనప్పుడు చాలా టానిన్స్ ఉంటాయి. ఇవి ఒక రకమైన టాక్సిన్. ఎక్కువ మొత్తంలో తింటే నోటి పుండ్లు, గొంతు మంట, తీవ్రమైన అజీర్తి, వాంతులు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. మార్కెట్‌లో దొరికే 'పచ్చి కాజు' అసలు పచ్చివి కావు %-% వాటిని ఆవిరితో లేదా కాల్చి టాక్సిన్ తొలగించి అమ్ముతారు. నిజంగా పచ్చి కాజు తింటే అందులో ఉండే యురుషియాల్ అనే రసాయనం పాయిజన్ ఐవీ కంటే పది రెట్లు ప్రమాదం. చర్మం మీద పడితే బొబ్బలు, లోపల తింటే గొంతు వాపు, శ్వాస తీసుకోలేనంత స్థితి కలుగుతుంది. పచ్చి బంగాళదుంపలో సోలనైన్? అనే గ్లైకోఆల్కలాయిడ్ టాక్సిన్ ఉంటుంది. ముఖ్యంగా మొలకెత్తిన బంగాళదుంపల్లో ఇది భారీ మోతాదులో ఉంటుంది. తలనొప్పి, వికారం, డయేరియా, నరాల దెబ్బతినడం, తీవ్రమైన కేసుల్లో మరణం కూడా సంభవించింది.

## అరటి పండ్లు ఎప్పుడు తింటే మంచిది.. అపోహలు కాదు అసలు నిజాలు తెలుసుకోండి..




అరటిపండు శక్తినిచ్చే, పోషక విలువలు గల పండు. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ అధికం. గుండె ఆరోగ్యానికి, జీర్ణక్రియకు సహాయపడుతుంది. అరటిపండు తినే సమయం మీ అవసరాలపై ఆధారపడి ఉంటుంది. శరీరానికి ఎక్కువ పోషకాలు అందాలంటే ఏ సమయంలో తినడం మంచిది..? నిపుణులు ఏమంటున్నారు..? అనేది తెలుసుకుందాం.. అరటిపండు అనేది చవకైనది, శక్తివంతమైనది, అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న పండు. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్‌తో సహా మానవ శరీరానికి అవసరమైన ప్రతిదీ ఉంటుంది. తక్షణ శక్తి కోసం, జిమ్‌కు వెళ్లేవారు లేదా రాత్రిపూట తేలికపాటి ఆహారం కోరుకునే వారికి ఇది మొదటి ఎంపికగా ఉంటుంది. అయితే అరటిపండును ఎప్పుడు తింటే అత్యంత ప్రభావవంతమైన ఫలితం ఉంటుందనేది చాలా మందిలో వచ్చే ప్రశ్న.

### తినడానికి సరైన సమయం

హాస్పిటల్ చీఫ్ డైటీషియన్ డాక్టర్ అమ్రీన్ షేక్ ప్రకారం.. అరటిపండు తినే సమయం మీ శారీరక అవసరాలపై ఆధారపడి ఉంటుంది. ముఖ్యంగా వ్యాయామం చేసే ముందు అరటిపండు తినడం వల్ల త్వరగా శక్తి పెరుగుతుంది. ఎందుకంటే ఇది కడుపుకు బరువుగా అనిపించదు. జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇది మీ ఆకలిని కూడా అదుపులో ఉంచుతుంది. మీ శక్తిని పెంచడానికి, ఏదైనా కఠినమైన వ్యాయామం ప్రారంభించడానికి 30%-%60 నిమిషాల ముందు అరటిపండు తినడం ఉత్తమ మార్గం.

### అరటిపండుతో అద్భుత ప్రయోజనాలు

అరటిపండు అనేక రకాలుగా శరీరానికి మేలు చేస్తుంది. ఇందులో పొటాషియం సమృద్ధిగా ఉండటం వల్ల, ఇది రక్తపోటును నియంత్రించడంలో, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ఇది జీర్ణ ప్రక్రియను సులభతరం చేయడానికి, మలబద్ధకం వంటి సమస్యలను నివారించడానికి సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల, ఇది ఆకలిని నియంత్రించడంలో, బరువు పెరగకుండా నిరోధించడంలో కూడా సహాయపడుతుంది.

### మానసిక ఇతర ప్రయోజనాలు

అరటిపండులో ఉండే ట్రిప్టోఫాన్ అనే సమ్మేళనం సెరోటోనిన్‌గా మారుతుంది. ఇది మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నిరాశ, ఆందోళనను తగ్గిస్తుంది. అలాగే ఇందులో ఉండే విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యానికి, మెరుపుకు చాలా మంచివి. విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నందున అరటిపండ్లు ఎముకల బలానికి కూడా తోడ్పడతాయి.

### అదనపు చిట్కాలు

అరటిపండు ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ మైగ్రేన్ ఉన్నవారు లేదా రాత్రి ఆలస్యంగా తినడం మానుకోవాలి. ఎందుకంటే ఇది కఫాన్ని పెంచే అవకాశం ఉంది. మీ శరీర లక్ష్యాలకు అనుగుణంగా సరైన సమయంలో అరటిపండును ఆహారంలో చేర్చుకోవడం ద్వారా దాని ప్రయోజనాలను మీరు రెట్టింపు చేసుకోవచ్చు. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించడం ఉత్తమం.

## రాత్రిపూట పెరుగు తింటున్నారా?.. ఈ రహస్య ప్రయోజనం గురించి మీకు తెలుసా?




రైతా రూపంలో అయినా, మజ్జిగ రూపంలో అయినా, లేదంటే సాధారణ పెరుగు రూపంలో అయినా మన భారతీయ వంటకాలలో పెరుగు ఒక ముఖ్యమైన ఆహార పదార్థం. దీని ఆరోగ్య ప్రయోజనాల గురించి అందరికీ తెలిసినప్పటికీ, రాత్రిపూట పెరుగు తినడం మంచిదా, కాదా? అనే ప్రశ్న చాలా మంది మనస్సుల్లో మెదులుతూనే ఉంటుంది. అయితే ఈ రహస్య ప్రయోజనం గురించి మీకెవరూ చెప్పి ఉండరు.. మన పెద్దలు తరచుగా రాత్రిపూట పెరుగు తినవద్దని హెచ్చరిస్తారు. దీనివల్ల జలుబు, శ్లేష్మం ఏర్పడటం లేదా అజీర్తి వంటి సమస్యలు వస్తాయని చెబుతారు. అయితే, ఆధునిక పోషకాహార నిపుణులు శాస్త్రీయ అధ్యయనాలు దీనికి భిన్నంగా చెబుతున్నాయి. పెరుగు సరైన విధంగా తింటే జీర్ణక్రియకు మద్దతు ఇస్తుంది, నిద్రను మెరుగుపరుస్తుంది బరువు నియంత్రణకు కూడా సహాయపడుతుంది. కాబట్టి, సూర్యాస్తమయం తర్వాత పెరుగు గిన్నెను తీసుకుంటే నిజంగా ఏమి జరుగుతుంది? రాత్రిపూట పెరుగు తినడం చుట్టూ ఉన్న వాస్తవాలను తెలుసుకుందాం.

### పెరుగులోని పోషకాలు

పెరుగులో ప్రోటీన్, కాల్షియం ప్రోబయోటిక్స్ (జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడే సజీవ బ్యాక్టీరియా) పుష్కలంగా ఉంటాయి. మీరు ఎప్పుడు తీసుకున్నా ఈ పోషకాలు అలాగే ఉంటాయి. ప్రోబయోటిక్స్ ఆరోగ్యకరమైన మైక్రోబయోమ్‌ను నిర్వహించడానికి సహాయపడతాయి. ఇది జీర్ణక్రియకు మరియు రోగనిరోధక శక్తికి చాలా ముఖ్యమైనది. 'న్యూట్రియంట్స్' లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, కెసిన్ వంటి పాల ఉత్పత్తులలోని ప్రోటీన్లు నిద్రవేళకు ముందు తీసుకున్నప్పుడు రాత్రిపూట కండరాల మరమ్మతుకు సహాయపడతాయి. అందువల్ల, ఫిట్‌నెస్ ఔత్సాహికులకు పెరుగు మంచి ఎంపిక.

### రాత్రిపూట పెరుగు తినడం వలన కలిగే ప్రయోజనాలు

**జీర్ణక్రియకు మద్దతు:**

పోషకాహార నిపుణుడు శిల్పా అరోరా ప్రకారం, రాత్రిపూట పెరుగు అజీర్తిని కలిగిస్తుందనే అపోహకు విరుద్ధంగా, పెరుగులోని ప్రోబయోటిక్స్ మీ జీవక్రియ రేటు నెమ్మదిగా ఉన్నప్పటికీ గట్ బ్యాక్టీరియాను సమతుల్యం చేసి, జీర్ణక్రియకు సహాయపడతాయి. ఇది భారీ విందు తర్వాత వచ్చే అసిడిటీ, ఉబ్బరం అసౌకర్యాన్ని తగ్గిస్తుంది.

**మెరుగైన నిద్రకు:**

పెరుగులో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది నిద్రను నియంత్రించే సెరోటోనిన్ మెలటోనిన్ అనే హార్మోన్లను ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. పులియబెట్టిన పాల ఉత్పత్తులు మెలటోనిన్ ఉత్పత్తిని పెంచడం ద్వారా నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

**ఎక్కువసేపు కడుపు నిండుగా:**

ప్రోటీన్లతో నిండి, తక్కువ కేలరీలతో ఉండే పెరుగు, అర్ధరాత్రి ఆకలిని నియంత్రించి, అనారోగ్యకరమైన చిరుతిండి తినకుండా నిరోధిస్తుంది. బరువు తగ్గాలని లక్ష్యంగా పెట్టుకున్న వారికి ఇది గొప్ప ఎంపిక.

**రోగనిరోధక శక్తి పెంపు:**

మీరు నిద్రిస్తున్నప్పుడు మీ రోగనిరోధక వ్యవస్థ తిరిగి శక్తిని పుంజుకుంటుంది. పెరుగులోని ప్రోబయోటిక్స్ గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ద్వారా ఈ ప్రక్రియకు మద్దతు ఇస్తాయి. బలమైన గట్ మైక్రోబయోమ్ మెరుగైన రోగనిరోధక శక్తితో ముడిపడి ఉంటుంది. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ లోని ఒక అధ్యయనం, పెరుగు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుందని పేర్కొంది.

### రాత్రిపూట పెరుగు తినడం వలన కలిగే నష్టాలు

పెరుగు సాధారణంగా సురక్షితమే అయినప్పటికీ, ఆయుర్వేదం ప్రకారం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పెరుగును చల్లని ఆహారంగా పరిగణిస్తారు, ఇది కొంతమంది వ్యక్తులలో శ్లేష్మం ఏర్పడటానికి శ్వాసకోశ అసౌకర్యానికి దారితీస్తుంది. ఉబ్బసం, సైనస్ సమస్యలు లేదా లాక్టోస్ అసహనం ఉన్నవారు రాత్రిపూట పెరుగును నివారించాలి. లేదా మజ్జిగ వంటి తేలికపాటి ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలి. మీరు యాసిడ్ రిఫ్లక్స్ తో బాధపడుతుంటే, పెరుగు దాని ఆమ్ల స్వభావం కారణంగా లక్షణాలను మరింత తీవ్రతరం చేయవచ్చు.


### రాత్రిపూట సురక్షితంగా పెరుగు తినడం ఎలా?

చిన్న మొత్తంలో తీసుకోండి: కొన్ని చెంచాలు లేదా ఒక చిన్న గిన్నె సరిపోతుంది. మసాలా లేదా తేనె కలపండి: పెరుగులోని చల్లదనాన్ని సమతుల్యం చేయడానికి నల్ల మిరియాలు లేదా వేయించిన జీలకర్ర పొడి లేదా కొద్దిగా తేనె కలపండి.

**సాదా పెరుగు ఎంచుకోండి:** చక్కెర కలిపిన లేదా రుచికరమైన రకాలను నివారించండి, ఎందుకంటే అవి రక్తంలో చక్కెరను పెంచుతాయి.

**సరైన దానితో జత చేయండి:** తేలికగా జీర్ణమయ్యే విధంగా కిచిడీ లేదా ఆవిరిలో ఉడికించిన కూరగాయలు వంటి తేలికపాటి భోజనంతో కలిపి తినండి. చాలా మందికి రాత్రిపూట పెరుగు తినడం హానికరం కాదు. నిజానికి, మితంగా తీసుకుంటే ఇది జీర్ణక్రియ, నిద్ర మొత్తం ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుంది. అయినప్పటికీ, వ్యక్తిగత సహనం ముఖ్యం. మీకు శ్వాసకోశ సమస్యలు, అలెర్జీలు లేదా జీర్ణ రుగ్మతలు ఉంటే, దానిని రాత్రిపూట అలవాటు చేసుకునే ముందు వైద్య నిపుణుడిని సంప్రదించండి.

## రెండేళ్లుగా నీళ్లు తాగని మహిళ.. ఆమె చెప్పిన కారణం తెలిస్తే అవాక్కవడం పక్కా..



యూకే ఇన్‌ఫ్లుయెన్సర్ విక్టోరియా ఎవరెస్ట్ తాను రెండేళ్లుగా నీళ్లు తాగకుండా, కేవలం పండ్ల రసాలతోనే జీవిస్తున్నానని ప్రకటించింది. నీటికి బదులు పండ్లు, కూరగాయల రసాలు మెరుగైన హైడ్రేషన్ ఇస్తాయని వాదిస్తూ దీన్ని వ్యాపారంగా మార్చింది. ఆమె చెప్పింది నిజమేనా..? 2 ఏళ్లు నీళ్లు తాగకపోతే ఆరోగ్యంగా బతకగలరా..? నిపుణులు ఏమంటున్నారు అనేది తెలుసుకుందాం.. మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే నీరు ఎంతో ముఖ్యం. నీళ్లు లేకపోతే మనిషి బతకడం కష్టం. డాక్టర్లు సైతం నీళ్లు ఎక్కువగా తాగమని చెబుతుంటారు. యూకే ఇన్‌ఫ్లుయెన్సర్ చెప్పిన ఓ విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. విక్టోరియా ఎవరెస్ట్ అనే మహిళ తాను గత రెండు సంవత్సరాలుగా నీరు తాగడం లేదని, అయినప్పటికీ సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నానని తెలిపింది. ఆమె ప్రకటన అనేక మందిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

### నీరు తాగకుండా ఎలా జీవిస్తోంది?

ఆరోగ్య సంబంధిత వీడియోల చేస్తూ బాడీ-కోచ్‌గా చెప్పుకునే విక్టోరియా.. నీటికి బదులుగా పండ్లు, కూరగాయల రసాలు మాత్రమే తీసుకుంటున్నట్లు వివరించింది. "మనం తాగే నీరు నిర్జీవమైన %ఎ2ూ%. కానీ పండ్లు, కూరగాయలలోని నీటికే జీవం ఉంటుంది. దీనిని నేను %ఎ3ూ2% అని పిలుస్తాను. నేను తాగేది ఈ జీవంతో కూడిన నీటినే" అని ఆమె తెలిపింది. ఆమె అభిప్రాయం ప్రకారం.. పండ్లు, కూరగాయల రసాలలో విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ రసాలు శరీరానికి బాటిల్ వాటర్ కంటే ఎక్కువ హైడ్రేషన్‌ను అందిస్తాయి. బాటిల్ వాటర్‌లో టాక్సిన్స్, మైక్రోప్లాస్టిక్‌లు ఉండే అవకాశం ఉందని, అయితే రసాలు తాగడం వల్ల తన చర్మం ప్రకాశవంతంగా ఉందని, జీర్ణక్రియ సాఫీగా ఉందని, శక్తి స్థాయి తగ్గలేదని విక్టోరియా తెలిపింది.

### వ్యాపారం మొదలుపెట్టి..

విక్టోరియా ఈ పద్ధతిని కేవలం వ్యక్తిగత జీవనశైలిగా ఉంచకుండా దీనిని ఒక వ్యాపారంగా మార్చింది. ఆమె తన అనుచరుల కోసం దీనికి సంబంధించిన సలహాలు, సూచనలు ఇవ్వడానికి ఫీజు వసూలు చేస్తోంది.

## గ్యాస్ పేరుతో ఎక్కువ డబ్బులు అడుగుతున్నారా..?
## ఈ నెంబర్‌కు ఫిర్యాదు చేయండి..



గ్యాస్ కొరత క్రమంలో కొన్ని హోటళ్లు, రెస్టారెంట్లు గ్యాస్ బిల్లు పేరుతో ప్రత్యేకంగా ఛార్జీలు వసూలు చేస్తున్నాయి. దీనిపై కేంద్ర ప్రభుత్వం సీరియస్ అయింది. ఇలా అదనపు ఛార్జీలు వసూలు చేయవద్దని సూచించింది. ఎవరైనా చేస్తే ఫిర్యాదు చేసేందుకు ఓ నెంబర్‌ను తీసుకొచ్చింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, హార్మూజ్ జలసంధి మూసివేత క్రమంలో భారత్ ఎల్పీజీ గ్యాస్ సమస్యల్లో చిక్కుకుంది. గ్యాస్ కోసం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్యాస్ బుక్ చేసినా ఇంటికి రాకపోవడం, ఆలస్యంగా డెలివరీ కావడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. దీనిని అదునుగా చేసుకుని దళారులు బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు గ్యాస్ సిలిండర్లను విక్రయిస్తున్నారు. ఇక హోటల్ యజమానులు ఎల్పీజీ గ్యాస్ సమస్యను తమనకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. మెనూను మార్చడంతో పాటు గ్యాస్ బిల్లు పేరుతో అదనపు రుసుంలు కస్టమర్ల నుంచి వసూలు చేస్తున్నారు. ఈ క్రమంలో వినియోగదారుల వ్యవహారాల శాఖ స్పందించింది. ఎక్కువ అడిగితే ఫిర్యాదు చేయొచ్చు గ్యాస్ బిల్లు పేరుతో మెనూలో ఉన్న ధరల కంటే ఎక్కువ ధరలు వసూలు చేస్తే కస్టమర్లు ఫిర్యాదు చేయాలని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. అదనంగా పన్నులు వాటిని మత్రమే చెల్లించండి. గ్యాస్ పేరుతో అదనంగా అడిగితే ఫిర్యాదు చేయాలని సూచించింది. ముందుగా గ్యాస్ లేదా ఇంధన ఛార్జీలు చెల్లించమని అడిగితే.. ముందుగా వాటిని తొలగించమని అడగాలి. హోటల్ సిబ్బంది నిరాకరిస్తే ఎన్‌సీహెచ్ 1915 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపింది. ఈ ఈ-జాగృతి పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చు. జిల్లా మెజిస్ట్రేట్ లేదా సీపీపీఏకు కూడా ఫిర్యాదు చేయొచ్చు. గ్యాస్ పేరుత అదనపు బిల్లులు వసూలు చేస్తే చెల్లించాల్సిన అవసరం లేదని వినియోగదారలు వ్యవహారాలశాఖ స్పష్టం చేసింది. కస్టమర్లు దీనిని గమనించి తమకు ఫిర్యాదు చేయాలని కోరింది.

## అమెజాన్ డేటా సెంటర్‌పై ఇరాన్ దాడి..!
## ఎంత నష్టం జరిగిందంటే..?




మధ్యప్రాచ్యంలో ఇరాన్ ూబెూ డేటా సెంటర్లపై డ్రోన్ దాడులు జరపడం ఆధునిక యుద్ధంలో కొత్త మలుపు. వాణిజ్య డేటా సెంటర్‌లు నేరుగా లక్ష్యంగా మారడం ఇదే మొదటిసారి. AI, క్లౌడ్ సేవల ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో ఈ దాడులు కీలక సాంకేతిక మౌలిక సదుపాయాలు యుద్ధ వ్యూహాల్లో భాగమవుతున్నాయని సూచిస్తున్నాయి. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత పెరిగిన నేపథ్యంలో ఇరాన్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని AW S (అమెజాన్ వెబ్ సర్వీస్) కు చెందిన రెండు డేటా సెంటర్లపై డ్రోన్ దాడులు జరిపినట్లు నివేదికలు వెల్లడించాయి. ఇదే సమయంలో బహ్రెయిన్‌లోని మరో వాణిజ్య డేటా సెంటర్ కూడా ప్రభావితమైంది. యుద్ధ సమయంలో వాణిజ్య డేటా సెంటర్లను నేరుగా లక్ష్యంగా చేసుకోవడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఈ దాడులు సాంకేతిక మౌలిక సదుపాయాలు కూడా యుద్ధ వ్యూహాల్లో భాగమవుతున్నాయనే సంకేతాలను ఇస్తున్నాయి. గతంలో డేటా సెంటర్లు ప్రధానంగా సైబర్ దాడులు లేదా గూఢచర్యానికి మాత్రమే గురయ్యేవి. అయితే ఇప్పుడు డ్రోన్ దాడుల ద్వారా భౌతికంగా ధ్వంసం చేయడం ఒక కొత్త మలుపు తీసుకువచ్చింది. 2024లో రష్యా అనుబంధ డేటా సెంటర్‌పై ఉక్రెయిన్ హ్యాకర్లు సైబర్ దాడి చేసిన ఘటనతో పోలిస్తే, ఈ దాడి పూర్తిగా భిన్నంగా ఉందని నిపుణులు చెబుతున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం పెరుగుతున్న కొద్దీ డేటా సెంటర్ల ప్రాముఖ్యత విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా యూఎస్ సైన్యం తమ కార్యకలాపాల్లో AI ఆధారిత నిర్ణయాలను ఉపయోగిస్తున్న నేపథ్యంలో ఈ సదుపాయాలు వ్యూహాత్మకంగా కీలకంగా మారాయి. ఈ నేపథ్యంలో శత్రు దేశాల సాంకేతిక సామర్థ్యాన్ని దెబ్బతీయడానికి ఇలాంటి దాడులు జరుగుతున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. డేటా సెంటర్లు క్లౌడ్ సేవల హృదయంగా పనిచేస్తాయి. వినోద రంగం నుంచి బ్యాంకింగ్, ప్రభుత్వ సేవల వరకు అనేక వ్యవస్థలు వీటిపై ఆధారపడి ఉంటాయి. ూబెూ వంటి సెంటర్లు దెబ్బతింటే, సేవల సరఫరాలో అంతరాయం ఏర్పడి ఆర్థిక కార్యకలాపాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. యూఏఈలో జరిగిన ఈ దాడి ఇప్పటికే బ్యాంకింగ్ సేవలపై కొంత ప్రభావం చూపినట్లు సమాచారం. ఇరాన్ సైన్యం ప్రకటనల ప్రకారం శత్రు సైనిక, గూఢచార కార్యకలాపాలకు మద్దతు ఇస్తున్న మౌలిక సదుపాయాలనే లక్ష్యంగా చేసుకున్నట్లు చెబుతోంది. అయితే, ఈ డేటా సెంటర్లను అమెరికా నేరుగా ఉపయోగించిందా అనే విషయం స్పష్టత లేకపోవడం గమనించాల్సిన అంశం. కొంతమంది నిపుణుల అభిప్రాయం ప్రకారం, యూఏఈ-అమెరికా సాంకేతిక భాగస్వామ్యంపై సందేశం ఇవ్వడమే ఈ దాడి లక్ష్యంగా ఉండవచ్చు. భవిష్యత్తులో ూ×, క్లౌడ్ వినియోగం మరింత పెరిగే కొద్దీ, డేటా సెంటర్లు యుద్ధాల్లో కీలక లక్ష్యాలుగా మారే అవకాశముంది. ఈ పరిణామం ప్రపంచ భద్రతా విధానాల్లో కొత్త సవాళ్లను తెస్తుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

## ఇది గమనించారా..?మాల్స్‌లోకి వెళ్లగానే గాలి ఎందుకు
## అంత బలంగా వస్తుంది! అసలు రహస్యం ఇదే



మనం ఏదైనా పెద్ద మాల్, సూపర్ మార్కెట్ లేదా విలాసవంతమైన హోటల్‌లోకి ప్రవేశించినప్పుడు, గేటు దగ్గరే జుట్టు చెదిరిపోయేలా గాలి బలంగా మన ముఖానికి తగులుతుంది. ఇది సహజంగా వచ్చే గాలి కాదు, దీనిని ఒక యంత్రం ద్వారా కావాలనే పంపిస్తారు. షాపింగ్ మాల్స్‌లోకి ప్రవేశించగానే మనకు ఒక్కసారిగా గాలి బలంగా తగిలినట్లు (Air Blast) అనిపించడానికి శాస్త్రీయ, సాంకేతిక కారణాలు ఇక్కడ ఉన్నాయి. అసలు ఈ గాలిని ఎందుకు వదులుతారు.. దీని వెనుక ఉన్న అసలు కారణం ఏంటో ఇక్కడ చూద్దాం.. చాలామంది షాపింగ్ మాల్స్ లేదా పెద్ద షోరూమ్‌లలోకి వెళ్లగానే ద్వారం వద్ద గాలి వేగంగా మనపైకి వచ్చినట్లు గమనిస్తారు. దీనిని ఏదో అనుకోకుండా వచ్చే గాలి అని అనుకుంటాం. కానీ, దీని వెనుక ఒక ప్రత్యేకమైన పరికరం ఉంటుందని తెలిస్తే ఆశ్చర్యపోతారు. దానిని ఎయిర్ కర్టెన్ (ూఱతీ జబతీఋఱఅ) అని పిలుస్తారు. మాల్స్ లోపల ఉండే ఏసీ చల్లదనం బయటకు పోకుండా, బయట ఉండే వేడి గాలి, దుమ్ము, ధూళి, కీటకాలు లోపలికి రాకుండా ఇది ఒక అదృశ్య గోడలా పనిచేస్తుంది.

**ఎయిర్ కర్టెన్ అంటే ఏమిటి?:**

మాల్స్ ద్వారాల పైన అమర్చబడే యంత్రాన్నే ఎయిర్ కర్టెన్ అంటారు. ఈ ఎయిర్ కర్టెన్ పై నుండి కిందికి గాలిని వేగంగా పంపిస్తూ ఒక ఒత్తిడిని సృష్టిస్తుంది. ఇది పై నుండి కిందికి అత్యంత వేగంతో గాలిని ప్రసరిస్తుంది. ఒక రకంగా చెప్పాలంటే, ఇది గాలితో నిర్మించిన ఒక అదృశ్య ద్వారం (Invisible Door) లాంటిది. అంతేకాదు.. దీని వల్ల ఉపయోగాలు కూడా ఉన్నాయి.

**దీనివల్ల కలిగే ఉపయోగాలు:**

చల్లదనాన్ని కాపాడటం: మాల్స్ లోపల సెంట్రలైజ్డ్ ఏసీ ఉంటుంది. తలుపులు తెరిచినప్పుడు లోపల ఉండే చల్లని గాలి బయటకు వెళ్ళిపోకుండా, బయట ఉండే వేడి గాలి లోపలికి రాకుండా ఈ ఎయిర్ కర్టెన్ అడ్డుకుంటుంది.

కాలుష్యం నుండి రక్షణ: రోడ్ల మీద ఉండే దుమ్ము, ధూళి, పొగ వంటివి లోపలికి ప్రవేశించకుండా ఇది రక్షణ కల్పిస్తుంది. ఫలితంగా మాల్ లోపల వాతావరణం ఎప్పుడూ స్వచ్ఛంగా ఉంటుంది.

కీటకాల నివారణ: ఈ గాలి వేగం చాలా ఎక్కువగా ఉండటం వల్ల ఈగలు, దోమలు వంటి కీటకాలు ఈ గాలి గోడను దాటి లోపలికి రాలేవు.

విద్యుత్ ఆదా: లోపల చల్లదనం స్థిరంగా ఉండటం వల్ల ఏసీ యంత్రాలపై ఒత్తిడి తగ్గుతుంది. ఇది విద్యుత్ ఆదాకు దోహదపడుతుంది.

# ఈపీఎఫ్ ఖాతాదారులకు పెద్ద ఊరట..
# పీఎఫ్ సమస్యలపై ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయొచ్చు.. ప్రత్యేక పోర్టల్ ఇదే..






మీరు పీఎఫ్ ఖాతాదారులా.. పీఎఫ్ సేవల్లో సమస్యలు వస్తే ఎక్కడ ఫిర్యాదు చేయాలనేది తెలియడం లేదా.. ఇందుకోసం ఈపీఎఫ్‌వో ఒక ప్రత్యేక పోర్టల్‌ను నడుపుతోంది. ఈ వెబ్ సైట్లోకి వెళ్లి ఉద్యోగులు ఈపీఎఫ్ సేవలపై ఫిర్యాదు చేయవచ్చు. ఆ పోర్టల్ ఏంటి.. ఎలా ఫిర్యాదు చేయాలి అనే విషయాలు చూద్దాం. పీఎఫ్ ఖాతాదారులకు ఏదైనా సమస్య ఎదురైతే ఎక్కడ ఫిర్యాదు చేయాలి..? పీఎఫ్ అకౌంట్, విత్ డ్రా, బదిలీలు లేదా ఇతర సేవల్లో ఇబ్బందులు వస్తే ఎవరిని సంప్రదించాలి లాంటి అనేక ప్రశ్నలు ఉంటాయి. అయితే పీఎఫ్ ఖాతాదారుల కోసం EPFiGమీా పోర్టల్ అందుబాటులోకి ఉంది. ఇందులోకి వెళ్లి సులభంగా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చు. ఈపీఎఫ్‌వో ఈ పోర్టల్‌ను నిర్వహిస్తోంది. మీరు ఉచితంగా ఈ పోర్టల్‌లో మీ సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చు.

**ఎలా ఫిర్యాదు చేయాలి..?**

EPFiGమీా పోర్టల్ ఓపెన్ చేయండి
హోమ్ పేజీలో ఫిర్యాదు నమోదు చేయండి అనే ఆప్షన్‌ను ఎంచుకోండి
ఆ తర్వాత పీఎఫ్ సభ్యుడు, యజమాని, పెన్షనర్ లాంటి వివరాలను ఎంటర్ చేయండి
మీ ఖూాచీ నెంబర్ నమోదు చేయండి
సెక్యూరిటీ కోడ్ ఎంటర్ చేసి గెట్ డీటైల్స్‌పై క్లిక్ చేయండి
మీ వ్యక్తిగత, పీఎఫ్ వివరాలను ఎంటర్ చేయండి
ఫిర్యాదు వివరాలు అందించండి
సరళమైన భాషలో మీ సమస్యను తెలపండి
ఆ తర్వాత సబ్మిట్ చేయండి
స్టేటస్ తెలుసుకోవడం ఎలా..?

మీరు ఫిర్యాదు చేశాక అక్‌నాలెడ్జ్‌మెంట్ నెంబర్ వస్తుంది. దాని ఆధారంగా స్టేటస్ చెక్ చేసుకోవచ్చు
EPFiGమీా పోర్టల్‌కు వెళ్లండి
స్టేటస్ చూడండి అనే ఆప్షన్ ఎంచుకోండి
రిజిస్ట్రేషన్ నెంబర్, మొబైల్ నెంబర్, సెక్యూరిటీ కోడ్ ఎంటర్ చేయండి
మీ స్టేటస్ చెక్ చేసుకోండి

ఆలస్యమైతే ఏం చేయాలి..?
EPFiGమీా పోర్టల్‌కి లాగిన్ అవ్వండి
రిమైండర్ విభాగానికి వెళ్లండి
ఫిర్యాదు నెంబర్, మొబైల్ నెంబర్ ఎంటర్ చేయండి
రిమైండర్ పంపండి
ఇక ఫిర్యాదుపై మీరు సంతృప్తి చెందకపోతే ఉన్నతాధికారికి తెలపవచ్చు.

# విమానాలకు ఇంధనంగా కిరోసిన్ ఎందుకు వాడతారు..?
# అసలు సీక్రెట్ తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే..



బైక్‌లకు పెట్రోల్, కార్లకు డీజిల్, పెట్రోల్ రెండూ వాడతారు. ఇక విమానాలకు ఇంధనంగా ఏ ఫ్యూయల్ వాడతారనే అనుమానం చాలా మందికి ఉంటుంది. అయితే విమానాల్లో కిరోసిన్ వాడతారు. ఇది విమానాల కోసం ప్రత్యేకంగా తయారుచేస్తారు. సాధారణ కిరోసిన్‌లా ఇది ఉండదు.

బైక్‌లు, కార్లకు పెట్రోల్, డీజిల్ లాంటి ఇంధనం వాడతాం. అయితే విమానాలకు ఎలాంటి ఇంధనం వాడతారనే ప్రశ్న చాలామందికి ఉంటుంది. విమానాలకు కూడా పెట్రోల్, డీజిల్ వాడతారా?అనే అనుమానం చాలామందికి ఉంటుంది. అయితే విమానాలకు పెట్రోల్, డీజిల్ ఉపయోగించరు. మరి ఏ ఇంధనం ఉపయోగిస్తారు? అనే కదా మీ డౌట్. ఏవియేషన్ ఫ్యూచర్ అనే ప్రత్యేక ఇంధనం వీటికి వాడతారు.

**1 / 5**

ఇది కిరోసిన్ తరహాలోనే ఉంటుంది. అయితే ఇది సాధారణ కిరోసిన్‌లా కాకుండా ప్రత్యేకంగా ఉంటుంది. పెట్రోలియంను శుద్ధి చేయడం ద్వారా వచ్చే ఒక హైడ్రోకార్బన్ సమ్మేళనాన్ని విమానాల్లో వాడతారు. ఇది లేత పసుపు రంగులో ఉంటుంది. వాసన చాలా ఘాటుగా ఉంటుంది.

**2 / 5**



విమానాలకు కిరోసిన్ ఎందుకు వాడతారంటే.. వాటి ఇంధనానికి కావాల్సిన నిర్దిష్ట గుణాలు కిరోసిన్‌లో ఉన్నాయి. ఎక్కువ ఎత్తులో గడ్డకట్టకపోవడంతో పాటు వ్యర్థాలను మిగల్చకుండా మండటం, చాలా త్వరగా ఆవిరి కాకపోవడం, ఇంజిన్‌కు హాని కలిగించకపోవడం, ఎక్కువకాలం సురక్షితంగా ఉండటం, ఇంజిన్‌లోకి సరిగ్గా స్ప్రే అవ్వడం, నీరు లేదా ఘన కణాలు ఉండకపోవడం వంటివి కిరోసిన్‌లో ఉంటాయి.

**3 / 5**

ఈ గుణాలు ఉండటం వల్ల విమానాలకు కిరోసిన్ సురక్షితమైన, నమ్మదగిన ఇంధనంగా మారింది. విమానాల్లో ఉపయోగించే కిరోసిన్‌ను జెట్ ఏ1, జెట్ ఏ, జెట్ బీతో పిలుస్తారు. జెట్ ఏ1 అంతర్జాతీయ విమానాల్లో ఉపయోగిస్తారు. ఇక జెట్ ఏ అమెరికాలో వినియోగిస్తారు. జెట్ బి ఉష్ణోగ్రత చాలా తక్కువగా ఉంటే అత్యంత చల్లని ప్రాంతాలో? వాడతారు.

**4 / 5**

అయితే శిక్షణ విమానాలు, ప్రైవేట్ విమానాలు కిరోసిన్‌తో నడవవు. వాటికి ఏవియేషన్ పెట్రోల్‌ను వినియోగిస్తారు. అధిక ఆక్టేన్ కలిగిన గ్యాసోలిన్ ఇది. పిస్టన్ విమానాల కోసం దీనిని రూపొందించారు. ఇలా విమానాలకు ఉపయోగించే కిరోసిన్ ఆధారిత







జెట్ ఇంధనం అత్యంత తక్కువ ఉష్ణోగ్రతల వద్ద కూడా గడ్డకట్టదు.

# రన్నింగ్ ట్రైన్‌లో మెడికల్ ఎమర్జెన్సీ వచ్చిందా? టెన్షనొద్దు..
# జస్ట్ రూ.100తో ఇలా వైద్యం పొందండి!





భారతదేశంలో ప్రతిరోజూ లక్షలాది మంది రైళ్లలో ప్రయాణిస్తారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజూ సుమారు 2.5 కోట్ల మంది రైలులో ప్రయాణిస్తున్నారు. ప్రయాణం చిన్నదైనా, పెద్దదైనా, ప్రజలు రైలు ప్రయాణాన్ని సౌకర్యవంతమైనదిగా, సురక్షితమైనదిగా, చవకైనదిగా భావిస్తారు. ఇంత మంది ప్రయాణిస్తున్నప్పుడు, ఎవరి ఆరోగ్యమైనా అకస్మాత్తుగా క్షీణించవచ్చు. ఎవరైనా తల తిరగడం, వాంతులు, జ్వరం లేదా ఛాతీ నొప్పి వంటి సమస్యలను ఎదుర్కోవచ్చు. కానీ, సజావుగా నడుస్తున్న రైలులో మీరు డాక్టర్‌ను ఎలా పిలవగలరు? ఇది చాలా మందికి ఉండే సందేహం. అటువంటి పరిస్థితిలో రైలులో మీ ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణిస్తే డాక్టర్‌ను ఎలా పిలవాలో ప్రతి ఒక్కరూ తప్పక తెలుసుకోని ఉండాలి. చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే, రైల్వేలో ప్రయాణికుల కోసం ప్రత్యేక అత్యవసర వైద్య వ్యవస్థ అందుబాటులో ఉంది. పూర్తి సమాచారం తెలుసుకుందాం.. భారతీయ రైల్వేలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణిస్తుంటారు. ప్రయాణ సమయంలో అకస్మాత్తుగా ఎవరికైనా గుండెపోటు రావడం, వాంతులు, జ్వరం లేదా ఇతర అత్యవసర వైద్య పరిస్థితి తలెత్తితే ఏం చేయాలో తెలియక చాలా మంది ఆందోళన చెందుతుంటారు. అలాంటి సమయంలో ప్రాణాలను కాపాడటానికి రైల్వే కొన్ని ప్రత్యేక సేవలను అందిస్తోంది. రైలు ప్రయాణంలో ఎవరికైనా ఆరోగ్యం క్షీణించినప్పుడు లేదా అత్యవసర చికిత్స అవసరమైనప్పుడు కంగారు పడాల్సిన అవసరం లేదు. భారతీయ రైల్వే ప్రయాణికుల కోసం హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులో ఉంచింది. ఈ నంబర్‌కు కాల్ చేసి మీ సీటు నంబర్, కోచ్ వివరాలు, అనారోగ్యం గురించి చెబితే, తదుపరి వచ్చే పెద్ద రైల్వే స్టేషన్‌లో డాక్టర్ ప్లాట్‌ఫారమ్ మీద సిద్ధంగా ఉంటారు.

**వైద్య సహాయం పొందే పద్ధతులు:**

హెల్ప్‌లైన్ నంబర్ 139:

భారతీయ రైల్వే ఏకీకృత హెల్ప్‌లైన్ నంబర్ 139 కి కాల్ చేయండి. ఐవిఆర్ (IVRS) సూచనలను అనుసరించి మెడికల్ ఎమర్జెన్సీ ఆప్షన్‌ను ఎంచుకోవాలి. మీరు మీ ూచీ= నంబర్ లేదా కోచ్, సీటు వివరాలను అందిస్తే, కంట్రోల్ రూమ్ వెంటనే స్పందించి తదుపరి స్టేషన్‌లో వైద్యుడిని ఏర్పాటు చేస్తుంది.

**TTE లేదా రైలు సిబ్బందిని సంప్రదించడం:**

మీకు ఫోన్ చేసే పరిస్థితి లేకపోతే, వెంటనే మీ కోచ్‌లోని ుజు ని లేదా అటెండెంట్‌ను సంప్రదించండి. వారి వద్ద ఉండే వైర్‌లెస్ సెట్ ద్వారా తదుపరి స్టేషన్ మాస్టర్‌కు సమాచారం అందిస్తారు. రైలులో ఫస్ట్ ఎయిడ్ కిట్ కూడా అందుబాటులో ఉంటుంది.

**సోషల్ మీడియా (X/Twitter):**

ప్రస్తుతం రైల్వే శాఖ సోషల్ మీడియాలో చాలా చురుగ్గా ఉంటోంది. మీ సమస్యను వివరించి ఏ=ఖఱశ్రీవీఱఅ×అఱఝ లేదా ఏ=ఖఱశ్రీఝఱూవఝ ను ట్యాగ్ చేస్తూ మీ ూచీ= నంబర్‌తో ట్వీట్ చేస్తే, నిమిషాల వ్యవధిలోనే సహాయం అందుతుంది.

**రుసుము, సౌకర్యాలు:**

రైల్వే డాక్టర్ సేవలకు కేవలం రూ.100 మాత్రమే ఛార్జ్ చేస్తారు. దీనికి రశీదు కూడా ఇస్తారు. ప్రాథమిక చికిత్సకు అవసరమైన ఒక మోతాదు మందులు ఉచితంగా ఇస్తారు.. అదనపు మందులు లేదా ఆసుపత్రిలో చేరాల్సి వస్తే దానికి అయ్యే ఖర్చులు ప్రయాణికులే భరించాలి. ప్రతి రైలులో డాక్టర్లు ప్రయాణిస్తున్నారో లేదో తెలుసుకోవడానికి ుజు వద్ద ఉండే చార్ట్ చూడవచ్చు. డాక్టర్లు టికెట్ బుక్ చేసుకునేటప్పుడు ఆప్షన్ ఇస్తార. కాబట్టి వారి సీటు వివరాలు రైల్వే వద్ద ఉంటాయి. రైలు ప్రయాణంలో ప్రాణాపాయం సంభవించినప్పుడు కంగారు పడకుండా ఈ మార్గాలను అనుసరించండి. మీ చుట్టుపక్కల ప్రయాణికులకు కూడా ఈ సమాచారాన్ని తెలియజేయండి.

## ఎప్పుడంటే అప్పుడు పడుకునే అలవాటు ఉందా
## అయితే ఈ ప్రమాదం పొంచి ఉందని గుర్తుంచుకోండి



ప్రతిరోజూ వేర్వేరు సమయాల్లో నిద్రపోవడం వల్ల శరీరంలోని అంతర్గత గడియారం దెబ్బతింటుంది. దీని ప్రభావం నేరుగా మన గుండె పనితీరుపై పడుతుందని శాస్త్రవేత్తలు గుర్తించారు. ముఖ్యంగా మధ్యవయసులో ఉన్నవారికి ఈ ముప్పు పొంచి ఉందని, భవిష్యత్తులో వారు తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ అధ్యయనం స్పష్టం చేస్తోంది.

ఆధునిక జీవనశైలిలో పని ఒత్తిడి, సామాజిక మాధ్యమాల ప్రభావం వల్ల చాలామంది నిద్రపోయే సమయాలను నిర్లక్ష్యం చేస్తుంటారు. ఒకరోజు త్వరగా పడుకుంటే, మరోరోజు అర్ధరాత్రి వరకు మేల్కొనడం అలవాటుగా మారింది. అయితే ఈ అలవాటు కేవలం అలసటకే కాదు, ప్రాణాంతకమైన గుండె జబ్బులకు కూడా దారితీస్తుందని తాజా పరిశోధనలు హెచ్చరిస్తున్నాయి.

పరిశోధనలో వెల్లడైన షాకింగ్ నిజాలు

ఫిన్లాండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ ఓలు పరిశోధకులు దాదాపు 3,000 మందిపై పదేళ్ల పాటు సుదీర్ఘ అధ్యయనం నిర్వహించారు. ఈ పరిశోధనలో తేలిన ముఖ్యమైన విషయం ఏంటంటే, ప్రతిరోజూ నిద్రపోయే సమయంలో పెద్ద ఎత్తున మార్పులు చేసేవారిలో గుండెపోటు లేదా స్ట్రోక్ వచ్చే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంది. ముఖ్యంగా ఎవరైతే రోజుకు ఎనిమిది గంటల కంటే తక్కువ నిద్రపోతారో, అటువంటి వారు నిద్రపోయే సమయాలను తరచుగా మార్చడం వల్ల వారి గుండెపై తీవ్రమైన ఒత్తిడి పెరుగుతుంది. క్రమం లేని నిద్ర అలవాట్లు గుండెకు సంబంధించిన తీవ్రమైన సమస్యల ముప్పును ఏకంగా రెట్టింపు చేస్తాయని ఈ అధ్యయనం పేర్కొంది.

గుండె ఆరోగ్యంపై నిద్ర ప్రభావం

మనం నిద్రపోయే సమయంలో గుండె వేగం, రక్తపోటు తగ్గుతాయి, ఇది గుండెకు ఒక రకమైన విశ్రాంతిని ఇస్తుంది. అయితే నిద్రపోయే సమయాలు రోజుకో రకంగా ఉంటే, శరీరం ఈ విశ్రాంతి ప్రక్రియకు అలవాటు పడలేదు. దీనివల్ల రక్తనాళాల్లో ఒత్తిడి పెరిగి గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. కేవలం ఎన్ని గంటలు నిద్రపోతున్నాం అన్నదే కాదు, ఏ సమయానికి నిద్రపోతున్నాం అనేది కూడా అత్యంత కీలకమని వైద్య నిపుణులు చెబుతున్నారు. రాత్రిపూట నిలకడగా ఒకే సమయానికి పడుకోవడం వల్ల శరీరంలోని హార్మోన్ల సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుంది, ఇది దీర్ఘకాలంలో ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.

నివారణ మార్గాలు

గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి నిద్ర విషయంలో కొన్ని క్రమశిక్షణతో కూడిన మార్పులు చేసుకోవడం అవసరం. రాత్రిపూట పడుకోవడానికి ఒక స్థిరమైన సమయాన్ని నిర్ణయించుకోవాలి, వారాంతాల్లో కూడా దీనిని సాధ్యమైనంత వరకు పాటించాలి. పడుకోవడానికి గంట ముందు మొబైల్ ఫోన్లు, లాప్‌టాప్‌లకు దూరంగా ఉండటం వల్ల మెదడు ప్రశాంతంగా మారి త్వరగా నిద్ర పట్టేలా చేస్తుంది. మధ్యవయసులో ఉన్నవారు తమ నిద్ర అలవాట్లపై ప్రత్యేక దృష్టి సారించడం వల్ల భవిష్యత్తులో వచ్చే హార్ట్ ఎటాక్, స్ట్రోక్ వంటి ముప్పులను నివారించవచ్చు. మంచి నిద్ర కేవలం మెదడుకే కాదు, మీ గుండెకు కూడా ప్రాణం పోస్తుంది. కాబట్టి మీ నిద్ర సమయాలను క్రమబద్ధీకరించుకోండి, ఆరోగ్యంగా ఉండండి. ఈ ముఖ్యమైన విషయాన్ని మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు కూడా తెలియజేయండి.

## ప్రతిరోజూ రెండు కివీ పండ్లు తింటే శరీరంలో
## ఏం జరుగుతుందో తెలుసా.. అస్సలు ఊహించలేరు..



మలబద్ధకం నుంచి విముక్తి పొందాలంటే కివీ పండే మేలని పరిశోధనలు చెబుతున్నాయి. ప్రతిరోజూ ఉదయం రెండు కివీ పండ్లు తీసుకుంటే కడుపు క్లీన్ అవ్వడమే కాదు.. మీ రోగనిరోధక శక్తి కూడా బుల్లెట్ వేగంతో పెరుగుతుంది. అసలు కివీ పండు గురించి వైద్య నిపుణులు చెబుతున్న ఆశ్చర్యకరమైన విషయాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

నేటి ఉరుకుల పరుగుల జీవితం, మారిన ఆహారపు అలవాట్ల వల్ల మలబద్ధకం, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలు ఇంటింటికీ సాధారణమైపోయాయి. ఈ సమస్యల నుండి ఉపశమనం పొందడానికి చాలామంది రకరకాల మందులు వాడుతుంటారు. అయితే వీటన్నింటికంటే ప్రతిరోజూ రెండు కివీ పండ్లు తినడం వల్ల అద్భుతమైన ఫలితాలు ఉంటాయని తాజా వైద్య పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. సుమారు 184 మందిపై నిర్వహించిన ఒక అధ్యయనంలో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. పరిశోధకులు వీరిని రెండు బృందాలుగా విభజించి, ఒక బృందానికి ప్రతిరోజూ రెండు కివీ పండ్లు, మరో బృందానికి ఇసబ్గోల్ లేదా సైలియం పొట్టు ఇచ్చారు. నాలుగు వారాల తర్వాత చూస్తే.. కివీ పండ్లు తిన్నవారిలో జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా, కడుపునొప్పి, ఒత్తిడి వంటి సమస్యలు గణనీయంగా తగ్గినట్లు గుర్తించారు.

జీర్ణ వ్యవస్థకు సంజీవని

కివీ పండులో ఉండే యాక్టినిడిన్ అనే ఎంజైమ్, అధిక ఫైబర్ కంటెంట్ ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇందులో ఉండే కరిగే ప్రీబయోటిక్ ఫైబర్ ప్రేగులలోని మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు దోహదపడి, కడుపును ఆరోగ్యంగా ఉంచుతుంది.

రోగనిరోధక శక్తికి కేరాఫ్ అడ్రస్

కేవలం జీర్ణక్రియకే కాదు, కివీ పండు రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా మేటి. కివీలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది జలుబు, దగ్గు వంటి అంటువ్యాధుల నుండి రక్షణ ఇస్తుంది. రోజూ రెండు గోల్డెన్ కివీ పండ్లు తినే వృద్ధులలో గొంతు నొప్పి, ముక్కు దిబ్బడ వంటి సమస్యలు తక్కువగా ఉంటాయని, ఒకవేళ అనారోగ్యం సోకినా వారు చాలా వేగంగా కోలుకుంటారని అధ్యయనం తేల్చింది. ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. బరువు నియంత్రణ: తక్కువ కేలరీలు, ఎక్కువ ఫైబర్ ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఎంపిక. కంటి చూపు: కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ల్యూటిన్, జీక్సాంథిన్ వంటి మూలకాలు కివీలో ఉన్నాయి. చర్మ సౌందర్యం: యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని కాంతివంతంగా మార్చుతాయి. జాగ్రత్తలు తప్పనిసరి కివీలో ఎన్ని ప్రయోజనాలు ఉన్నా, కొందరికి ఇది అలెర్జీని కలిగించవచ్చు. నోరు వాపు లేదా దురద వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. మొదట్లో తక్కువ పరిమాణంలో తింటూ మీ శరీరానికి ఇది పడుతుందో లేదో చూసుకోవడం మంచిది.

## బియ్యం, పప్పులు పాడవుతున్నాయని బాధపడుతున్నారా..
## ఈ చిన్న పని చేస్తే ఎన్నాళ్లైనా తాజాగా ఉంటాయని తెలుసా!

బియ్యం, పప్పులు, ధాన్యాలు ఎక్కువ కాలం నిల్వ ఉంచితే వాటిలో రకరకాల పురుగులు పడతాయి. అయితే, వంటింట్లో ఉండే చిన్న చిన్న వస్తువులతోనే ఈ పురుగుల బెడదకు శాశ్వత పరిష్కారం చూపవచ్చు. రసాయన పురుగుమందుల జోలికి వెళ్లకుండా, మన పూర్వీకులు అనుసరించిన సహజ సిద్ధమైన పద్ధతులతో ధాన్యాలను ఎలా కాపాడుకోవాలో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

వంటగదిలో మనం ఎంతో కష్టపడి దాచుకున్న బియ్యం, మినపప్పు వంటి ధాన్యాలకు పురుగులు లేదా ముక్కు పురుగులు పట్టడం అనేది గృహిణులకు పెద్ద సమస్య. ఈ పురుగులు కేవలం ఆహారాన్ని పాడు చేయడమే కాకుండా, మన ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతాయి. “ఆహారమే ఔషధం” అని నమ్మే మన సంస్కృతిలో, మనం తినే గింజలను సురక్షితంగా ఉంచుకోవడం మన బాధ్యత.

సరైన నిల్వ పద్ధతులు

ధాన్యాలను నిల్వ చేసేటప్పుడు పాత్ర ఎంపిక చాలా ముఖ్యం. ఎల్లప్పుడూ స్టెయిన్‌లెస్ స్టీల్ లేదా నాణ్యమైన ప్లాస్టిక్ గాలి చొరబడని డబ్బాలను మాత్రమే వాడాలి. డబ్బాలో తేమ ఉంటే పురుగులు త్వరగా చేరుతాయి, కాబట్టి వాడే ముందు పాత్రను ఎండలో బాగా ఆరబెట్టాలి. ఒక చిన్న తేమ చుక్క ఉన్నా అది పురుగులు గుడ్లు పెట్టడానికి అనుకూలంగా మారుతుంది.

సాంప్రదాయ నివారణ మార్గాలు

మన వంటగదిలో దొరికే ఎండు మిరపకాయలు పురుగులను తోలడంలో అద్భుతంగా పనిచేస్తాయి. బియ్యం లేదా పప్పుల డబ్బాలో 5 నుండి 10 ఎండు మిరపకాయలు వేస్తే,

## “ఎముకలు బలహీనమవుతున్నాయా” – తినే ఆహారం కూడా ప్రభావితం చేస్తుందని తెలుసా

### మీరు చేసే చిన్న తప్పులే ఎముకలను దెబ్బతీస్తాయట! – అవేంటో తెలుసా



మన శరీరానికి క్యాల్షియం చాలా కీలకమైన ఖనిజం. ఇది ఎముకలు, దంతాలను బలంగా ఉంచడమే కాకుండా, రక్తపోటును నియంత్రించడంలో, కండరాల పనితీరులో, నాడీ వ్యవస్థ సంకేతాలను పంపడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఈ క్రమంలో శరీరంలో క్యాల్షియం లోపిస్తే ఎముకలు బలహీనపడటంతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అయితే, కొన్ని రకాల ఆహార పదార్థాలు శరీరంలోని క్యాల్షియం స్థాయిలను తగ్గించి, ఎముకలను మరింత బలహీనపరుస్తాయని నిపుణులు చెబుతున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

సాఫ్ట్ డ్రింక్స్ :

ఈ రోజుల్లో పార్టీలు, పెళ్లి వేడుక ఏదైనా సాఫ్ట్ డ్రింక్స్ సర్వసాధారణం. అయితే, వీటిని అతిగా తీసుకోవడం వల్ల క్యాల్షియం లోపం ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ డ్రింక్స్‌లో ఉండే ఫాస్ఫోరిక్ యాసిడ్ శరీరం క్యాల్షియాన్ని గ్రహించకుండా అడ్డుకుంటుందట. దీనివల్ల క్రమంగా ఎముకలలో క్యాల్షియం స్థాయిలు తగ్గిపోతాయి. ఈ క్రమంలో ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సాఫ్ట్ డ్రింక్స్ వినియోగాన్ని పరిమితం చేయడం మంచిదట. శీతల పానీయాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల వాటిలో అదనపు చక్కెర అధికంగా ఉంటుంది, క్యాల్షియం అధికంగా ఉండే పానీయాల స్థానంలో వీటిని తీసుకోవడం వలన ఎముకలు విరిగే ప్రమాదం పెరుగుతుందని చీఫ్ఆశీఝశ్రీ రాఆఎత్ఝతీఎ శీట వీవసఆఎఆఅవ పేర్కొంది.

రెడ్ మీట్, ప్రాసెస్ చేసిన మాంసం :

వీటిని అతిగా తీసుకోవడం వల్ల శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరుగుతాయి. ఇది ఎముకల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందంటున్నారు నిపుణులు. ఈ ఆహార పదార్థాలు క్యాల్షియం గ్రహించుకునే శక్తిని అడ్డుకుని, ఎముకలను బలహీనపరుస్తాయని చెబుతున్నారు. అందువల్ల, ఎముకల ఆరోగ్యం మెరుగుపడాలంటే వీటి వినియోగాన్ని పరిమితం చేసుకోవడం మేలు.

స్వీట్స్, బేక్ చేసిన పదార్థాలు :

కేకులు, క్యాండీలు, కుక్కీలు వంటి పదార్థాలలో చక్కెర, రిఫైన్డ్ కార్బో హైడ్రేట్లు ఎక్కువ ఉంటాయి. ఇవి శరీరం క్యాల్షియం గ్రహించకుండా అడ్డుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా, ఇవి శరీరంలో వాపును కలిగించి ఎముకలను మరింత బలహీనపరుస్తాయని హెచ్చరిస్తున్నారు. ఇలాంటి చక్కెర పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవడం మానేసి, వాటికి బదులుగా ఆరోగ్యకరమైన స్నాక్స్ ని ఎంచుకోవడం ఉత్తమం.

టీ :

టీలో కెఫీన్ ఉంటుంది. ఇది శరీరం క్యాల్షియం గ్రహించే శక్తిని తగ్గిస్తుంది. అతిగా టీ తాగడం ఎముకల ఆరోగ్యానికి హానికరమంటున్నారు నిపుణులు. ముఖ్యంగా, కెఫీన్ ఎక్కువగా ఉండే టీ లేదా కాఫీలు ఎముకల నుంచి క్యాల్షియం బయటకు వచ్చేలా చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా, ఎముకలు బలహీనపడతాయంటున్నారు. అందువల్ల, టీ వినియోగాన్ని పరిమితం చేసి, దానికి బదులుగా నీరు లేదా క్యాల్షియం ఎక్కువగా ఉండే తాజా పండ్ల రసాలను ఎంచుకోవడం మంచిది.

మద్యం :

మద్యాన్ని అధికంగా సేవించడం ఎముకల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. మద్యం శరీరంలో క్యాల్షియం గ్రహణ శక్తిని తగ్గించడంతో పాటు ఎముకలను బలహీనపరుస్తుంది. దీనివల్ల ఎముకలు పెళుసుగా మారి విరిగే ప్రమాదం పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఎముకలు బలంగా ఉండాలంటే, మద్యంకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. దీర్ఘకాలికంగా అమితంగా మద్యం సేవించడం వల్ల ఎముకల సాంద్రత తగ్గిపోవచ్చని చీఫ్ఆశీఝశ్రీ రాఆఎత్ఝతీఎ శీట వీవసఆఎఆఅవ పేర్కొంది. ఇది ఎముకలు సులభంగా విరిగిపోయేలా చేయడమే కాకుండా, అనారోగ్య సమస్యలకు, జీవన ప్రమాణాలు దెబ్బతినడానికి దారితీస్తుందని తెలిపింది.

నూనె పదార్థాలు :

సమోసాలు, ఫ్రైడ్ చికెన్, పకోడీల వంటి నూనె ఎక్కువగా ఉండే ఆహారాలు ఎముకలకు హాని కలిగిస్తాయంటున్నారు నిపుణులు. వీటిలో అనారోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయని చెబుతున్నారు. ఇవి శరీరంలో వాపును కలిగిస్తాయట. అంతేకాదు, ఆయిల్ ఫుడ్స్ క్యాల్షియం గ్రహణ శక్తిని ప్రభావితం చేసి, ఎముకలు బలహీనపడటానికి దారితీస్తుంది. ఇలాంటి ఆహారాలను పరిమితంగా తీసుకోవడం, తేలికపాటి, ఆరోగ్యకరమైన భోజనాన్ని ఎంచుకోవడం ఉత్తమంఇలాంటి ఆహార పదార్థాలకు బదులుగా, ఆహారంలో పాలు, పెరుగు, ఆకుకూరలు, తాజా పండ్లు, డ్రై ఫ్రూట్స్, విత్తనాల వంటి క్యాల్షియం అధికంగా ఉండే ఆహారాలను చేర్చుకోమంటున్నారు నిపుణులు. అలాగే, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఎముకలను బలపరిచే అలవాట్లను పాటించడం కూడా మేలని సూచిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## ప్రతిరోజూ ఏబీసీ జ్యూస్ తాగితే ఏమవుతుందో తెలుసా.. ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..





ఆపిల్, బీట్‌రూట్, క్యారెట్‌ల కలయికతో కూడిన ఆరోగ్యకరమైన శక్తివంతమైన పానీయం.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా పిల్లలకు కంటి చూపు మెరుగుదల, రోగనిరోధక శక్తి పెంపొందించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ మూడు పదార్థాలు యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటాయి. వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించి, కూలింగ్ డ్రింక్‌గా అద్భుతంగా పనిచేస్తుంది. ఏబీసీ డ్రింక్ (ఆపిల్, బీట్‌రూట్, క్యారెట్) తయారీ విధానం, ప్రయోజనాలు తెలుసుకోండి. ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు మంచి ఆహారాన్ని తీసుకోవడం.. ఉత్తమమైన జీవనశైలిని అనుసరించడం చాలా మంచిది.. అయితే, ఎండాకాలంలో బాడీని కూల్ గా ఉంచుకునేందుకు మంచి పానీయాలను, ఆహారాలను తీసుకోవాలి.. దీనివల్ల శరీరానికి పోషకాలు, శక్తి లభించడంతోపాటు.. ఆరోగ్యంగా ఉండవచ్చు.. వేసవి తాపం నుంచి బయటపడొచ్చు.. అలా మేలు చేసే పానీయాల్లో ఏబీసీ (రాజూజూశ్రీవ, దీవవ్‌తీశీశ్, ఝతీతీశ్) జ్యూస్ ఒకటి.. యాపిల్, బీట్‌రూట్, క్యారెట్‌ల కలయికతో తయారైన అత్యంత పోషకమైన పానీయం.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు .. పలు సమస్యల నివారణకు సహాయపడుతుంది.. దీనిలోని పోషకాలు.. చర్మాన్ని కాంతివంతం చేయడంతోపాటు.. రోగనిరోధక శక్తిని పెంచుతాయి.. ఇంకా ఈ జ్యూస్ శరీరాన్ని డిటాక్స్ చేసి.. బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఈ జ్యూస్ ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు సూచిస్తున్నారు. నిపుణుల ప్రకారం.. ఏబీసీ డ్రింక్, కంటి చూపును మెరుగుపరిచే, శరీర ఉష్ణోగ్రతను తగ్గించే, రోగనిరోధక శక్తిని పెంచే ఒక అద్భుతమైన ఆరోగ్య పానీయం. యాపిల్, బీట్‌రూట్, క్యారెట్.. ఈ మూడు పదార్థాలు యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటాయి. పిల్లలకు బీట్‌రూట్ లేదా క్యారెట్ జ్యూస్‌లు విడిగా ఇవ్వడం కష్టమైనప్పుడు.. ఈ ఏబీసీ డ్రింక్ వారికి ఆకర్షణీయంగా ఉండి, మంచి ఆహారాన్ని అందించడంలో సహాయపడుతుంది.

ఏబీసీ డ్రింక్ తయారీకి కావలసిన పదార్థాలు:

యాపిల్ 1 బీట్‌రూట్ సగం క్యారెట్ 2 తేనె 1 టేబుల్ స్పూన్ పుదీనా కొద్దిగా తయారీ విధానం: 1. ముందుగా యాపిల్‌ను తొక్క తీసి చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. తొక్క తీయడం వల్ల జ్యూస్ మరింత రుచిగా, సులువుగా తయారవుతుంది. 2. బీట్‌రూట్‌ను కూడా తొక్క తీసి చిన్న ముక్కలుగా చేసుకోవాలి. బీట్‌రూట్ ఎక్కువ వేస్తే రుచి ఘాటుగా మారే అవకాశం ఉంటుంది కాబట్టి, సగం బీట్‌రూట్ మాత్రమే ఉపయోగించడం మంచిది. 3. క్యారెట్‌ను శుభ్రంగా కడిగి ముక్కలుగా కట్ చేసుకోవాలి. క్యారెట్‌కు తొక్క తీయాల్సిన అవసరం లేదు. 4. కట్ చేసుకున్న యాపిల్, బీట్‌రూట్, క్యారెట్ ముక్కలను ఒక మిక్సీ జార్‌లో వేయాలి. 5. అందులో కొద్దిగా పుదీనా ఆకులను వేసి, కొద్దిగా నీళ్లు (ఒక చుక్క) పోసి మెత్తగా నలిగే వరకు బ్లెండ్ చేయాలి. 6. బ్లెండ్ చేసిన మిశ్రమాన్ని వడకట్టి, స్వచ్ఛమైన జ్యూస్‌ను మాత్రమే తీసుకోవాలి. చాలామంది వడకట్టకుండా జ్యూస్‌ను తీసుకుంటారు.. కానీ అలా తీసుకోవడం వల్ల అధిక ఫైబర్ కారణంగా మూడు నుండి నాలుగు గంటల వరకు ఆకలి వేయకపోవచ్చు. జ్యూస్‌ను వడకట్టడం వల్ల పోషకాలు త్వరగా శరీరానికి అందుతాయి. జ్యూస్‌ను గ్లాస్‌లో పోసుకున్న తర్వాత, డయాబెటిస్ సమస్య ఉన్నవారు 1 నుండి 1.5 స్పూన్ల తేనెను కలుపుకోవచ్చు. సాధారణ వ్యక్తులు 3 నుండి 4 స్పూన్ల తేనెను ఉపయోగించుకోవచ్చు. రుచి కోసం అవసరమైతే కొద్దిగా నిమ్మరసం కలుపుకోవచ్చు, లేదా నిమ్మరసం లేకుండానే తీసుకోవచ్చు. ఈ జ్యూస్ రుచికరంగా ఉండటంతో పాటు ఎన్నో పోషకాలను అందిస్తుంది. బీట్‌రూట్, క్యారెట్‌లను సాధారణంగా కూరగాయల జ్యూస్‌లలో తీసుకుంటూ ఉంటారు.. వాటికి ఆపిల్‌ను జోడించడం ద్వారా వేసవిలో చక్కటి కూలింగ్ డ్రింక్‌గా మారుతుంది. ఇది ఏ వయసు వారికైనా సులువుగా తాగగలిగే పానీయం. ఈ ఏబీసీ డ్రింక్ వంటి ఆరోగ్యకరమైన పానీయాలను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. అయితే, ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు డాక్టర్ సలహా మేరకు తీసుకోవడం బెటర్..

## పిల్లలపై అరుస్తున్నారా.. మీ ప్రవర్తన ఎంత ప్రమాదం తెస్తుందో తెలిస్తే వణికిపోతారు



బయటి వ్యక్తుల ముందు మన పిల్లలతో మనం ఎలా ప్రవర్తిస్తాం అనేది కేవలం ఆ ఒక్క క్షణానికి పరిమితం కాదు. అది వారి వ్యక్తిత్వాన్ని చెక్కుతుంది, ప్రపంచం పట్ల వారి అవగాహనను మారుస్తుంది. ఇటీవల బీహార్‌లో ఒక తల్లి నడిరోడ్డుపై తన కూతురిని దారుణంగా కొట్టిన వీడియో సోషల్ మీడియాలో కలకలం రేపింది. ఇటువంటి సంఘటనలు తల్లిదండ్రుల బహిరంగ ప్రవర్తన పిల్లల మనసులపై ఎంతటి లోతైన గాయాలను చేస్తాయో గుర్తుచేస్తున్నాయి.

రోజంతా పిల్లాడిని చూసుకోవడం వల్ల కలిగే అలసట, ఆపై ఇంటి పనుల ఒత్తిడి.. ఇవన్నీ ఒక్కోసారి మన సహనాన్ని పరీక్షిస్తాయి. కిరాణా షాపులో వస్తువులన్నీ చిందరవందర చేస్తున్నాడనో లేదా మాట వినలేదనో అందరి ముందూ పిల్లాడిపై గట్టిగా అరవడం చాలామంది తల్లిదండ్రులకు అనుభవమే. ఆ క్షణంలో కోపం తగ్గాక, చిన్నారి ముఖంలో కనిపించే ఆ భయం, బాధ చూసి మనసు చివుక్కుమంటుంది. “అలా కాకుండా కాస్త శాంతంగా చెప్పి ఉంటే బాగుండేది” అని పశ్చాత్తాపం కలుగుతుంది.

పిల్లలు ప్రతిబింబాలు

పిల్లలు తమ తల్లిదండ్రులను చూసి, వారిని అనుకరిస్తూ పెరుగుతారు. మనం బయట ఇతరులతో గౌరవంగా, ప్రశాంతంగా మాట్లాడితే పిల్లలు కూడా అవే అలవాట్లను, సామాజిక నైపుణ్యాలను అలవర్చుకుంటారు. అదే మనం అందరి ముందూ అరిచినా, అసభ్యంగా ప్రవర్తించినా వారు కూడా అదే నేర్చుకుని స్నేహితులు లేదా తోటివారితో అలాగే ప్రవర్తిస్తారు. మనం ఎలా ప్రవర్తిస్తాం అనేదే వారికి మొదటి పాఠం అవుతుంది.

భావోద్వేగ నియంత్రణ

పిల్లలు మన మాటల ద్వారా కంటే మన చర్యల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు. ఉదాహరణకు, మనకు చిరాకు కలిగినప్పుడు వెంటనే స్పందించకుండా కాసేపు ఆగి ప్రశాంతంగా ఉండటం చూసి, పిల్లలు తమ భావోద్వేగాలను ఎలా అదుపు చేసుకోవాలో నేర్చుకుంటారు. అలాగే మనం ఏదైనా తప్పు చేసినప్పుడు బహిరంగంగా క్షమాపణ చెబితే, వారు కూడా భయం వల్ల కాకుండా నైతిక బాధ్యతతో తప్పును ఒప్పుకోవడం నేర్చుకుంటారు.

దీర్ఘకాలిక ప్రభావాలు

పిల్లల ఎదుట మనం చేసే చిన్న పొరపాట్లు కూడా వారిపై లోతైన ప్రభావం చూపుతాయి. అందరి ముందూ అవమానానికి గురైన పిల్లలు భవిష్యత్తులో సామాజిక ఆందోళన, అతిగా భయపడటం లేదా ఎదురు తిరగడం వంటి లక్షణాలు ప్రదర్శిస్తారు. వారు ప్రపంచాన్ని ఒక అభద్రతా భావంతో చూస్తారు. ముఖ్యంగా ఇతరుల ముందు పిల్లల గురించి “వీడు మొండివాడు”, “ఆమెకు లెక్కలు రావు” వంటి ముద్రలు వేయడం వల్ల అవి వారి గుర్తింపుగా మారిపోతాయి. ఇది వారి ఆత్మవిశ్వాసాన్ని పూర్తిగా దెబ్బతీస్తుంది.

తల్లిదండ్రులకు సూచన

పిల్లల పెంపకం అంటే ప్రతిసారీ సరిగ్గా ఉండటం కాదు, మనం చేసే చిన్న చిన్న పనుల పట్ల స్పృహతో ఉండటం. పొరపాటున కోప్పడినా, ఆ తర్వాత పిల్లాడికి నచ్చజెప్పడం లేదా క్షమాపణ కోరడం వల్ల బంధం బలపడుతుంది. పిల్లల గౌరవానికి భంగం కలగకుండా వారి తప్పులను సరిదిద్దడం వల్ల వారు క్రమశిక్షణతో పాటు ఆత్మగౌరవాన్ని కూడా అలవర్చుకుంటారు. మీరు ఇచ్చే గౌరవం, చూపే సహనం వారిని రేపు ఒక బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దుతాయి.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com